


RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :166 సోమవారం , అక్టోబర్ 06, 2025, పేజీలు -20 వెల :5/-




## సిటీ బస్సు చార్జీల పెంపు సరికాదు

●చార్జీల పెంపుపై మాజీ మంత్రి కేటీఆర్ ఫైర్



హైదరాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 05, తెలంగాణ పత్రిక:

హైదరాబాద్ నగరంలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే ఆర్టీసీ బస్సుల్లో చార్జీలను పెంచుతున్నట్లు శనివారం సాయంత్రం టీజీఎస్ఆర్టీసీ ప్రకటించింది. ఈ నిర్ణయంతో సామాన్య ప్రజలు ఒక్కసారిగా షాక్ తిన్నారు. ఇప్పటికే పెరిగిన చార్జీలతో తీవ్ర ఇబ్బందులు పడుతుండగా తాజాగా తీసుకున్న నిర్ణయం పేద, మధ్య తరగతి ప్రజలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. దీంతో ఆర్టీసీ తీసుకున్న నిర్ణయంపై రాజకీయ విమర్శలు ప్రారంభం అయ్యాయి. ఇందులో భాగంగా మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదిగా స్పందిస్తూ ఆర్టీసీ బస్సు చార్జీల పెంపుపై ఫైర్ అయ్యారు. ఆయన తన ట్వీట్‌లో సిటీ బస్సు చార్జీలను ఒకటి కాదు రెండు కాదు ఏకంగా ఒకేసారి 10 రూపాయలు పెంచి జంట నగరంలోని పేద మధ్యతరగతి ప్రయాణికుల జేబులను కొల్లగొట్టాలని చూస్తున్న రేవంత్ రెడ్డి నిర్ణయాలు – మిగతా2లో

## బీసీ రిజర్వేషన్లపై నేడు సుప్రీంకోర్టులో విచారణ




ఆదివారం రేవంత్ రెడ్డితో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్ భేటీ

### సీఎంతో మంత్రులు కీలక భేటీ



హైదరాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 05, తెలంగాణ పత్రిక:

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశం రాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగా మారింది. బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం ఇచ్చిన జీవోను సవాల్ చేస్తూ తాజాగా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు కావడంతో ఏం జరగబోతున్నదనే ఉత్కంఠ నెలకొంది. ఈ పిటిషన్ సోమవారం సుప్రీం కోర్టులో విచారణకు రాబోతున్న వేళ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మంత్రులు భేటీ కావడం ఆసక్తిగా మారింది. బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో పిటిషన్ పై చర్చించారు. తాజా పరిణామాల నేపథ్యంలో బీసీ రిజర్వేషన్లపై ఎలా ముందుకు వెళ్లాలనే విషయాన్ని చర్చించారు. – మిగతా2లో



## ఆర్టీసీ బస్సు ఎక్కడమే పాపమా

టికెట్ చార్జీల పెంపుపై కవిత ఫైర్

హైదరాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 05, తెలంగాణ పత్రిక: హైదరాబాద్ సిటీ ఆర్టీసీ బస్సుల్లో చార్జీలు పెంచడం పట్ల తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. బస్సు ఎక్కడమే పాపమా? సామాన్య ప్రజలంటే ఎందుకింత కోపం ముఖ్యమంత్రి గారు అంటూ ప్రశ్నించారు. ఈ మేరకు ఇవాళ ఎక్స్ వేదికగా పోస్టు చేసిన కవిత.– మిగతా2లో



## జూబ్లీహిల్స్, లోకల్ బాడీ ఎన్నికల్లో బీజేపీ సెంట్రల్ వ్యూహం..

●పదాధికారుల సమావేశంలో కీలక దిశానిర్దేశం

హైదరాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 05, తెలంగాణ పత్రిక:

రాష్ట్రంలో జూబ్లీహిల్స్ బై పోల్, స్థానిక సంస్థల ఎన్నికల వేళ తెలంగాణ బీజేపీ నేతలు ఆదివారం అత్యవసర సమావేశం అయ్యారు. నాంపల్లిలోని బీజేపీ స్టేట్ ఆఫీస్?లో రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో పాటు పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నేతలు హాజరయ్యారు. రాబోయే ఎన్నికల సన్నద్ధత, అభ్యర్థుల ఎంపికపై ప్రధానంగా చర్చించారు. ముఖ్యంగా తాజా రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఈ అవకాశాన్ని బీజేపీ ఎలా సద్వినియోగం చేసుకోవాలనే అంశంపై నేతలకు – మిగతా2లో

## ఢిల్లీ వెళ్లనున్న ముగ్గురు సీనియర్ నాయకులు

●ఢిల్లీకి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

హైదరాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 05, తెలంగాణ పత్రిక:



స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయంపై సీనియర్ న్యాయవాదులతో సంప్రదింపులు జరపడానికి తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆదివారం సాయంత్రం ఢిల్లీకి బయలుదేరనున్నారు. చాలా కాలంగా జాప్యం అవుతున్న స్థానిక సంస్థల ఎన్నికలను 42 శాతం బీసీ – మిగతా2లో




## 8న జడ్పీటీసీ అభ్యర్థుల ప్రకటన

♦ఒక్కో స్థానానికి ముగ్గురు పేర్లను పంపాలని జిల్లా కమిటీలకు టీపీసీసీ ఆదేశం

♦సాయంత్రం అందనున్న జాబితాలు

♦నేడు పరిశీలన.. 7న రేవంత్‌రెడ్డితో భేటీ..

హైదరాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 05, తెలంగాణ పత్రిక:

స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమవుతున్నది. తమ జడ్పీటీసీ అభ్యర్థుల జాబితాను ఈ నెల 8న ప్రకటించనుంది. ఈ అభ్యర్థులను రాష్ట్ర స్థాయిలో టీపీసీసీ ఖరారు చేయనుంది. ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీ చేసే అభ్యర్థుల పేర్లను డీసీసీల స్థాయిలోనే పరిశీలించి ప్రకటించనున్నారు. కాగా జడ్పీటీసీ సభ్యులుగా పోటీ చేసేందుకు అర్హులను గుర్తించి ఒక్కో స్థానం నుంచి ముగ్గురి పేర్లతో జాబితాను ఆదివారం సాయంత్రానికి పంపాలని ఆయా జిల్లా పార్టీ కమిటీలను టీపీసీసీ ఆదేశించింది – మిగతా2లో

## పీజీ వైద్య విద్య ప్రవేశాల్లో తెలంగాణ విద్యార్థులకు అన్యాయం

●సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్ రావు బహిరంగ లేఖ



(తెలంగాణ పత్రిక ప్రతినిధి)

పీజీ వైద్య విద్య ప్రవేశాల్లో మేనేజ్‌మెంట్ కోటా సీట్లలో స్థానిక రిజర్వేషన్ కల్పించక పోవడం వల్ల వందలాది తెలంగాణ విద్యార్థులు పీజీ సీట్లు కోల్పోతున్నారని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు – మిగతా2లో

## హైదరాబాద్ - విజయవాడ హైవేపై భారీగా ట్రాఫిక్‌జామ్..




## ఇండ్లల్లోనే ఓయో రూమ్స్..

నగరంలో నయా అక్రమ దందా..




హైదరాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 05, తెలంగాణ పత్రిక: డ్రగ్స్, వ్యభిచార గృహాలు, మసాజ్ సెంటర్లలో గలీజ్ దందాలు ఒక్కొక్కటిగా సీటిలో వెలుగులోకి వస్తుండగా, తాజాగా గుట్టు చప్పుడు కాకుండా ఎక్కడపడితే అక్కడ ఓయో రూమ్స్ దర్శనమిస్తున్నాయి. అమ్యామ్యాలకు అలవాటుపడిన కొందరు అవినీతి అధికారులు రాత్రికి రాత్రే నిబంధనలకు విరుద్ధంగా ఓయో హెూటళ్లకు ఫర్మిషన్లు ఇస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో నివాస గృహాల(ఇండ్లు)లో పుట్టగొడుగుల్లా ఓయో గదులను ఏర్పాటు చేసుకుని నిర్వాహకులు అక్రమ దందాకు తెరలేపుతున్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ సంస్కృతి టౌన్‌షిప్ పక్కనే ఉన్న గేటెడ్ కమ్యూనిటీ కాలనీలో ఓ ఇంట్లో అక్రమంగా వెలసిన ఓయో రూమ్స్‌ను సీజ్ చేయాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరికి కాలనీవాసులు ఫిర్యాదు చేశారు. ఓయో రూమ్స్‌లో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాల వల్ల కాలనీవాసులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. – మిగతా2లో

## డార్జిలింగ్‌లో కొండచరియల బీభత్సం..

-17 మందికి చేరిన మృతులు




(తెలంగాణ పత్రిక ప్రతినిధి) పశ్చిమబెంగాల్ లోని డార్జిలింగ్ హిల్స్‌లో భారీ వర్షాలు భయోత్పాతం సృష్టిస్తున్నాయి. ఆదివారం నాడు పలు ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడి 17 మంది వరకూ మృతిచెందగా.. పలువురి జాడ గల్లంతైంది. అనేక ఇళ్లు కొట్టుకుపోగా, రోడ్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. దీంతో మారుమూల ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఎడతెగని వర్షాలతో మిరిక్, కుర్సియోంగ్‌లోని పలు టూరిస్ట్ హాట్‌స్పాట్‌లు, పట్టణాలను కలిపే ఇనుప వంతెన కూలిపోయింది. సర్సాలి, జస్బీర్‌గావ్, మిరిక్ బస్తి, ధర్ గావ్, – మిగతా2లో

## యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి




(తెలంగాణ పత్రిక ప్రతినిధి) యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ ఆధ్వర్యంలో బంజారాహిల్స్‌లోని కేబీఆర్ పార్క్ వద్ద 'స్టాప్ సబ్స్ టెన్స్ అబ్యూస్' రన్ జరిగింది. ఈ రన్‌ని మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. – మిగతా2లో

## ముస్లింల గౌరవానికి కబ్రస్థాన్ కేటాయింపు

●సిఎం రేవంత్ ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శనం● మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

●జూబ్లీహిల్స్ ముస్లింలకు న్యాయం ●మళ్లీ కాంగ్రెస్‌కే గెలుపు బాట

హైదరాబాద్ప్రతినిధి,అక్టోబర్05,తెలంగాణపత్రిక:మతానికి గౌరవం, మానవత్వానికి ప్రాధాన్యం ఇదే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ధ్యేయం అని మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు. ముస్లింల కబ్రస్థాన్ స్థలాల కేటాయింపుతో ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం – మిగతా2లో




"సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్, గడ్డం వివేక్, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, మైనారిటీ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్, కార్పొరేషన్ చైర్మన్లు ఒబెదుల్లా కొత్వాల్, అజారుద్దీన్

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## ఢిల్లీ వెళ్లనున్న ముగ్గురు సీనియర్ నాయకులు

**-మొదటి పేజీ తరువాయి:** చాలా కాలంగా జాప్యం అవుతున్న స్థానిక సంస్థల ఎన్నికలను 42 శాతం బీసీ కోటాను అమలు చేయడం ద్వారా నిర్వహించాలనే తన ప్రభుత్వ నిబద్ధతను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. ప్రభుత్వ ఉత్తర్వు (జిఓ 9) ఇప్పటికే జారీ చేయడంతో ఎన్నికల కమిషన్ ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించింది. ఈ విషయంపై సుప్రీంకోర్టులో దాఖలు చేసిన అఫిడవిట్‌తో రాష్ట్ర ప్రభుత్వం తన నిర్ణయానికి అనుకూలంగా బలమైన చట్టపరమైన వాదనలు చేయడానికి సిద్ధమవుతోంది. సుప్రీంకోర్టు ముందు రాష్ట్రం వైఖరిని సమర్థించడానికి సలహా తీసుకోవడానికి ముగ్గురు సీనియర్ నాయకులు ఢిల్లీలో న్యాయవాదులను కలవనున్నారు.

## ఆర్టీసీ బస్సు ఎక్కడమే పాపమా

**-మొదటి పేజీ తరువాయి:** హైదరాబాద్ సిటీ ఆర్టీసీ బస్సుల్లో చార్జీలు పెంచడం పట్ల తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. బస్సు ఎక్కడమే పాపమా? సామాన్య ప్రజలంటే ఎందుకింత కోపం ముఖ్యమంత్రి గారు అంటూ ప్రశ్నించారు. ఈ మేరకు ఇవాళ ఎక్స్ వేదికగా పోస్టు చేసిన కవిత. మొన్నటికి మొన్న సిటీ బస్ పాస్?ల ధరలు భారీగా పెంచి చిరుద్యోగులు, నగర ప్రజలపై పెనుభారం మోపారు. ఇప్పుడు బస్ చార్జీలను అమాంతం పెంచేశారని ధ్వజమెత్తారు. బస్సు ఎక్కడమే పాపం అన్నట్టుగా ప్రజల జేబులను గుల్ల చేస్తున్నారని గ్రీన్ జర్నీ పేరుతో సామాన్యుల రక్తాన్ని జలగల్లా పీల్చేస్తున్నారని మండిపడ్డారు. కాగా గ్రేటర్ హైదరాబాద్?లో స్టేజీల వారీగా రూ.5 నుంచి రూ.10 మేర టికెట్ ధరలు పెంచారు. ఆర్డీనరీ, మెట్రో సహా అన్ని రకాల బస్సులకు ఈ పెంపు వర్తింప చేయనున్నారు. కొత్త ధరలు రేపటి నుంచి అమల్లోకి రాబోతున్నాయి. తాజా పెంపుతో సిటీ ఆర్డినరీలో ఇకపై కనీస టికెట్ ధర రూ. 15గా ఉండనుంది.

## జూబ్లీహిల్స్, లోకల్ బాడీ ఎన్నికల్లో బీజేపీ సెంట్రల్ వ్యూహం

**-మొదటి పేజీ తరువాయి:** రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు కీలక దిశానిర్దేశం చేస్తున్నట్లు సమాచారం. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధికి మోదీ పథకాలే కారణం అని కేంద్ర ప్రభుత్వ పథకాలను మరింత బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, రాబోయే ఎన్నికల్లో నాయకులంతా సమిష్టి కృషితో పని చేయాలని సూచించినట్లు సమాచారం. మరో వైపు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో అభ్యర్థి ఎంపిక కోసం పార్టీ ఇప్పటికే ఓ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో మాజీ ఎమ్మెల్యే ఎం ధర్మారావు, మాజీ ఎంపీ పోతుగంటి రాములు, పార్టీ సీనియర్ నేత, అడ్వకేట్ కోమల ఆంజనేయులు ఉన్నారు. అభ్యర్థి ఎంపిక విషయంలో పార్టీ నేతల అభిప్రాయాలను ఈ కమిటీ సేకరించనుంది.

## హైదరాబాద్ - విజయవాడ హైవేపై భారీగా ట్రాఫిక్‌జామ్

**-మొదటి పేజీ తరువాయి:** విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ నెలకొంది. దసరా సెలవులు ముగియడంతో పల్లెవాసులు నగరబాట పట్టారు. కార్లు, ఆర్టీసీ బస్సులు, ఇతర ప్రైవేటు వాహనాలు ఒకదాని వెంట మరొకటి బారులు తీరాయి. దీంతో చిట్యాల, చౌటుప్పల్, పంతంగి టోల్ ప్లాజా వద్ద రద్దీ నెలకొంది.

## డార్జిలింగ్‌లో కొండచరియల బీభత్సం..

**-మొదటి పేజీ తరువాయి:** సర్సాలి, జస్బీర్‌గావ్, మిరిక్ బస్తి, ధర్ గావ్, మిరిక్ లేక్ ప్రాంతాల్లో పలువురు మరణించినట్టు అధికారులు చెబుతున్నారు. మట్టి, రాళ్లు, బురదలో పలు ఇళ్లు కూరుకుపోగా, ధర్‌గావ్‌లో నలుగురిని సహాయక బృందాలు కాపాడాయి. కుండపోత వర్షాల ప్రభావం డార్జిలింగ్, కలింపాంగ్ ప్రాంతాలపై ఎక్కువగా ఉంది. ఇలామ్ జిల్లాలో ఐదుగురు, పటేగాన్, మున్సేబుంగ్, ద్యూమా, ధుసుని, రత్మాట్, ఘోసాంగ్ ప్రాంతాల్లో మరో తొమ్మిది మంది మరణించినట్టు అధికారులు తెలిపారు. మిరిక్ లేక్ ఏరియాలో ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయి. పలు ప్రాంతాలకు ఎమర్జెన్సీ వాహనాలు చేరేందుకు అంతరాయం కలుగుతుండటంతో హెలికాప్టర్లను రంగంలోకి దింపినట్టు అధికారులు చెప్పారు. కొన్ని ప్రాంతాల్లో చిక్కుకుపోయిన టూరిస్టులకు సాయపడేందుకు డార్జిలింగ్ పోలీసులు హెల్ప్‌లైన్ నెంబర్లు జారీ చేశారు. ౦91 91478 89078 హెల్ప్‌లైన్‌ను సంప్రదించాల్సిందిగా కోరారు. రాష్ట్రపతి, ప్రధాని సంతాపం..డార్జిలింగ్‌లో భారీ వర్షాలు, కొండచరియలు విరిగిపడి పలువురు మృతి చెందడంతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు సంతాపం తెలిపారు. రెస్క్యూ ఆపరేషన్ విజయవంతం కావాలని, క్షతగాత్రులు త్వరితగతిన కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్టు ద్రౌపది ముర్ము సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నామని, అవసరమైన అన్ని సహాయక చర్యలు తీసుకుంటున్నామని, బాధితులకు తాము అండగా నిలుస్తామని ప్రధాని తెలిపారు.

## యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**-మొదటి పేజీ తరువాయి:** ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.. యువతలో మాదకద్రవ్యాల వినియోగం పెరుగుతోందని చెప్పుకొచ్చారు మంత్రి పొన్నం ప్రభాకర్. ఇది అతిపెద్ద ముప్పు అని.. ఇది వారి ప్రతిభను నాశనం చేస్తోందని పేర్కొన్నారు. డ్రగ్స్ విద్యను దెబ్బతీస్తోందని వ్యాఖ్యానించారు. డ్రగ్స్‌తో యువత ఉజ్వల భవిష్యత్తుని నాశనం అవుతోందని వివరించారు. ప్రతి యువకుడు తానూ మాత్రమే కాకుండా, తన చుట్టూ ఉన్న వారిని కూడా ఈ మాదకద్రవ్యాలకు దూరంగా ఉంచేందుకు ప్రయత్నించాలని పిలుపునిచ్చారు మంత్రి పొన్నం ప్రభాకర్. ఈ రన్‌లో అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ డీన్, డాక్టర్ కే. మనోహర్, సీఈఓ అపర్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ రన్‌లో నాలుగు వందల మందికి పైగా వైద్య విద్యార్థులు పాల్గొన్నారు. అక్టోబర్ 5 నుంచి 11 వరకు అపోలో వార్షిక వేడుకలు: డీన్, డాక్టర్ మనోహర్ అక్టోబర్ 5వ తేదీ నుంచి 11వ తేదీ వరకు అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ వార్షిక వేడుకలు జరుగనున్నాయని డాక్టర్ కే. మనోహర్ తెలిపారు. తెలంగాణలోని వివిధ మెడికల్ కాలేజీల విద్యార్థులు ఈ వేడుకలో పోటీ పడతారని చెప్పుకొచ్చారు. ఈ వేడుకలో వివిధ రకాల పోటీలు జరుగుతాయని డాక్టర్ కే. మనోహర్ వివరించారు. పలు విభాగాల విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించనున్నారని వెల్లడించారు. ఈ ఉత్సవంలో ఇండోర్, అవుట్‌డోర్ క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు, సాహిత్య పోటీలు, అకడమిక్ ఈవెంట్లు జరుగుతాయని తెలిపారు. క్రీడా విభాగంలో క్రికెట్, ఫుట్‌బాల్, చెస్ వంటి పోటీలు నిర్వహిస్తామని చెప్పుకొచ్చారు. సాంస్కృతిక ప్రదర్శనల్లో నృత్యాలు, గానం, నాటకాలు, షార్ట్ ఫిల్మ్, మరెన్నో కళారూపాలు ఉంటాయని తెలిపారు. సాహిత్య విభాగంలో క్విజ్, కవితా రచన, సృజనాత్మక రచన వంటి పోటీలు ఉంటాయని వెల్లడించారు. అకడమిక్ విభాగంలో కేస్ స్టడీస్, పోస్టర్, పేపర్ ప్రెజెంటేషన్లు, మెడికల్ క్విజ్ నిర్వహిస్తామని తెలిపారు. ఇంటరాక్టివ్ వర్క్‌షాప్, వినోదభరిత కార్యక్రమాలు ఉంటాయని డాక్టర్ కే. మనోహర్ వెల్లడించారు.

# బీసీ రిజర్వేషన్లపై నేడు సుప్రీంకోర్టులో విచారణ

**-మొదటి పేజీ తరువాయి:** తాజా పరిణామాల నేపథ్యంలో బీసీ రిజర్వేషన్లపై ఎలా ముందుకు వెళ్లాలనే విషయాన్ని చర్చించారు. సీఎంతో భేటీ తర్వాత ఏఐసీసీ వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్?తో భట్టి విక్రమార్క, మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి భేటీ అయ్యారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, తాజా పరిస్థితులను మీనాక్షికి వివరించారు. ఎలా ముందుకు వెళ్దాం బీసీ రిజర్వేషన్లను చాలెంజ్ చేస్తూ ఇప్పటికే తెలంగాణ హైకోర్టులో ఓ పిటిషన్ విచారణలో ఉంది. తాజాగా సుప్రీంకోర్టులో మరో పిటిషన్ దాఖలు కావడం హాట్ టాపిక్ గా మారింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలును కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నేపథ్యంలో ఈ విషయంలో లీగల్?గా ఎలా ఫైట్ చేయాలి, కోర్టు నుంచి ఎలాంటి ఆదేశాలు వచ్చే అవకాశం ఉంది, వాటిని ఎలా అధిగమించాలి, ప్రభుత్వ నిర్ణయానికి అనుకూలంగా ఎలాంటి వాదనలు వినిపించాలి అనే విషయాలను అంశాలను ఆదివారం సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు చర్చించినట్లు తెలుస్తోంది. ఒక వేళ రిజర్వేషన్ల అమలుకు కోర్టు నుంచి అనుమతి లభించకపోతే పార్టీ తరఫున రిజర్వేషన్లు ఇచ్చేందుకు హస్తం పార్టీ రెడీగా ఉన్న నేపథ్యంలో నేడు సుప్రీంకోర్టు ఏం నిర్ణయం తీసుకోబోతున్నది అనేది సర్వత్రా ఉత్కంఠ రేపుతోంది.

# సిటీ బస్సు చార్జీల పెంపు సరికాదు

**-మొదటి పేజీ తరువాయి:** రేవంత్ రెడ్డి నిర్ణయాలు దుర్మార్గమైనవని పేర్కొన్నారు. పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలతో అల్లాడుతున్న తరుణంలో ప్రతి ప్రయాణికుడిపై నెలకు 500 రూపాయల అదనపు భారం మోపితే బడుగు జీవులు ఎలా బతకాలో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఇప్పటికే విద్యార్థుల బస్ చార్జీలు, టీ-24 టికెట్ చార్జీలను పెంచింది చాలదన్నట్టు ఇప్పుడు కనీస చార్జీపై కనికరం లేకుండా 50 శాతం టిక్కెట్టు ధరలను పెంచడం రేవంత్ అసమర్థ విధానాలకు నిదర్శనమని మండిపడ్డారు. రాజధాని వాసుల నడ్డివిరిచి ప్రతినిత్యం దాదాపు కోటి రూపాయల భారం మోపాలని చూస్తున్న ముఖ్యమంత్రి హైదరాబాద్ ప్రజలపై కక్ష పెంచుకుంటున్నట్టు అర్థమవుతోందని, తుస్సుమన్న ఫ్రీ బస్సు పథకంతో దివాళా తీసిన ఆర్టీసిని గట్టెక్కించాల్సిందిపోయి, సామాన్య ప్రయాణికుల నడ్డి విరచాలని చూడటం క్షమించరాని నేరం అని కేటీఆర్ తన ట్వీట్లో రాసుకొచ్చాడు.

# 8న జడ్పీటీసీ అభ్యర్థుల ప్రకటన

**-మొదటి పేజీ తరువాయి:** ఈ విషయంలో ఆయా జిల్లాల ఇన్‌చార్జ్ మంత్రులు, జిల్లా మంత్రులు, స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ తదితర సీనియర్ నేతల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. స్థానికంగా మంచిపేరు, అందరినీ సమన్వయం చేసుకునే నేర్పు కలిగి, పార్టీ సిద్ధాంతాల పట్ల అంకితభావంతో పనిచేసే నాయకుల పేర్లను సూచించాలని పేర్కొంది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా ఆయా ప్రాంతాల్లో బీసీల నాయకత్వాన్ని బలపరిచేలా ఈ జాబితాలు ఉండాలని తెలిపింది. కాగా, ఆయా జిల్లా ఇన్‌చార్జ్ మంత్రుల నేతృత్వంలో జరిగిన పార్టీ ముఖ్యుల సమావేశాల్లో ఏకాభిప్రాయంతో ఆమోదించిన పేర్లతో రూపొందించిన జాబితాలు ఇప్పటికే టీపీసీసీకి చేరినట్లు తెలిసింది. ఇక ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు సభ్యులకు సంబంధించి ఎమ్మెల్యేలు, మండల స్థాయి కమిటీల అభిప్రాయాల మేరకు మూడేసి పేర్లను డీసీసీలకు పంపేలా చర్యలు తీసుకోవాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ పార్టీ నేతలను ఆదేశించారు. ఆదివారం సాయంత్రం వరకు ఆయా జిల్లాల నుంచి అందిన జడ్పీటీసీ అభ్యర్థుల జాబితాలను సోమవారం రాష్ట్ర స్థాయిలో పరిశీలించి ప్రాధాన్యతా క్రమంలో సవరించనున్నట్లు తెలిసింది. అనంతరం ఈ నెల 7న పీసీసీ చీఫ్‌తోపాటు ఎన్నికల కమిటీ ప్రతినిధులు సీఎం రేవంత్‌రెడ్డితో సమావేశమై ఆయా జిల్లాల నుంచి వచ్చిన జాబితాలను పరిశీలించి జాబితాపై నిర్ణయం తీసుకుంటారని టీపీసీసీ వర్గాలు పేర్కొన్నాయి. పోటీ తీవ్రంగా ఉంటే సంప్రదింపులతో.. జడ్పీటీసీ అభ్యర్థిత్వాలకు పోటీ పడే అభ్యర్థుల మధ్య తీవ్రత ఉన్నట్టు గుర్తించిన స్థానాల నుంచి అవసరమైన పక్షంలో జాబితాలో పేర్లున్న వారిని సంప్రదించి ఖరారు చేయనున్నట్టు తెలిసింది. మొత్తంగా ఈ నెల 8వ తేదీ నాటికి జడ్పీటీసీ అభ్యర్థుల జాబితాను సిద్ధం చేసి ప్రకటించాలని నిర్ణయించినట్టు సమాచారం. ఒకవేళ ఏ స్థానాలకైనా ఏకాభిప్రాయం కుదరకపోతే వాటిని పెండింగ్‌లో పెట్టి నామినేషన్ల ఉపసంహరణ గడువు నాటికి సంప్రదింపులు కొనసాగించి అభ్యర్థులను ఖరారు చేయాలని టీపీసీసీ యోచిస్తున్నట్టు తెలిసింది. ఇక ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు సభ్యులకు అభ్యర్థులను సంబంధిత మండల స్థాయి కమిటీల సమన్వయంతో డీసీసీ స్థాయిలోనే ఖరారు చేసి ప్రకటించాలని టీపీసీసీ సూచించింది. ఇదిలా ఉండగా శనివారం గాంధీభవన్‌లో టీపీసీసీ ఉపాధ్యక్షులు కోట నీలిమ, ఆత్రం సుగుణ, ప్రధాన కార్యదర్శి అంబటి రాజేశ్వర్‌ల ఆధ్వర్యంలో తెలంగాణ శక్తి అభియాన్ కమిటీ సమావేశమై స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి అవలంబించాల్సిన వ్యూహంపై చర్చించింది. రిజర్వేషన్ల వివరాలు ఇవ్వండి.. స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ల కేటాయింపుల సమగ్ర వివరాల జాబితాను అందించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ను టీపీసీసీ ఎన్నికల విభాగం కన్వీనర్ పి రాజేశ్‌కుమార్ కోరారు. ఈ మేరకు ఎన్నికల కమిషనర్ రాణి కుముదినికి శనివారం లేఖ రాశారు. ఎన్నికల షెడ్యూల్‌కు ముందుగానే ఆయా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికల ఏర్పాట్లపై అభిప్రాయాలు తీసుకోవడం సంప్రదాయమని ఆయన గుర్తు చేశారు. ప్రధానంగా దశల వారీగా నిర్వహించనున్న స్థానిక ఎన్నికల తేదీల వివరాలు, ఏయే తేదీల్లో ఏయే స్థానాలకు ఎన్నికలు జరుగుతాయో, నామినేషన్లు, ఉపసంహరణ, పోలింగ్, ఓట్ల లెక్కింపు తేదీల వివరాలను తమకు అందించాలని విజ్ఞప్తి చేశారు. సానిక ఎన్నికలపై రాజకీయ పార్టీలకు పలు సందేహాలున్నాయని, నివృత్తి చేయడానికి తక్షణం గుర్తింపు పొందిన పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలని కోరారు.

## పీజీ వైద్య విద్య ప్రవేశాల్లో తెలంగాణ విద్యార్థులకు అన్యాయం

**-మొదటి పేజీ తరువాయి:** పీజీ వైద్య విద్య ప్రవేశాల్లో మేనేజ్?మెంట్ కోటా సీట్లలో స్థానిక రిజర్వేషన్ కల్పించకపోవడం వల్ల వందలాది తెలంగాణ విద్యార్థులు పీజీ సీట్లు కోల్పోతున్నారని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. రిజర్వేషన్లు లేకపోవడం వల్ల తెలంగాణ విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఈ విషయంలో తెలంగాణ విద్యార్థులకు అన్యాయం జరగకుండా తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హరీశ్ రావు బహిరంగ లేఖ రాశారు. రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న ఉదాసీనత, నిర్లక్ష్యం కారణంగా ఈ ఏడాది పీజీ వైద్య విద్యా ప్రవేశాల్లో తెలంగాణ విద్యార్థులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారన్నారని విమర్శించారు. రాష్ట్రంలోని మెడికల్ కళాశాలల్లో మొత్తం 1,801 పీజీ సీట్లు ఉంటే వీటిలో 50 శాతం సీట్లు ఆల్ ఇండియా కోటా కింద వెళ్తున్నాయని మిగిలిన 50 శాతం రాష్ట్ర కోటాలో ఉండే సీట్లలో 25 శాతం (సుమారు 450 సీట్లు) మేనేజ్?మెంట్ కోటాగా కింద ఉన్నాయన్నారు. ఈ సీట్లలో స్థానిక రిజర్వేషన్ అమలు చేయకపోవడంతో మొత్తం సీట్లు ఆల్ ఇండియా విద్యార్థులకు వెళ్ళిపోతున్నాయని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ విద్యార్థుల భవిష్యత్తుకు ఇచ్చిన ప్రాధాన్యత కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వక పోవడం శోచనీయం అని కాంగ్రెస్ ప్రభుత్వ తీరు తెలంగాణ విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెడుతోందని ధ్వజమెత్తారు. ఏపీలో 85 శాతం లోకల్ రిజర్వేషన్.. తెలంగాణలో శూన్యం..పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే మేనేజ్మెంట్ కోటా సీట్లలో 85 శాతం స్థానిక విద్యార్థులకే రిజర్వేషన్లు కల్పిస్తూ, కేవలం 15 శాతం సీట్లు మాత్రమే నాన్-లోకల్ విద్యార్థులకు కేటాయించిందని గుర్తు చేశారు. ఈ విధానంతో ఆ రాష్ట్ర విద్యార్థులకు పీజీ సీట్లలో పెద్ద ఎత్తున లాభం జరుగుతోందని లేఖలో పేర్కొన్నారు. కానీ తెలంగాణ ప్రభుత్వం ఇప్పటివరకు ఇలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో మన రాష్ట్ర విద్యార్థుల అవకాశాలను ఇతర రాష్ట్రాల విద్యార్థులు కొల్లగొడుతున్నారు. దీని వల్ల 450 పీజీ సీట్లు మొత్తం ఆల్ ఇండియా కోటాకు వెళ్ళిపోతున్నాయన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల తెలంగాణ విద్యార్థులు 382 సీట్లు కోల్పోతున్నారని రాసుకొచ్చారు. ఏపీ తరహాలో రిజర్వేషన్ కల్పిస్తే, ఈ 450 సీట్లలో 68 సీట్లు మాత్రమే ఆల్ ఇండియా కోటాకు వెళ్తాయి. మిగిలిన 382 సీట్లు తెలంగాణ విద్యార్థులకు లభిస్తాయి. కానీ ఈ రిజర్వేషన్ లేకుండా ప్రవేశాల ప్రక్రియ కొనసాగిస్తే 382 పీజీ సీట్లు తెలంగాణ విద్యార్థులు శాశ్వతంగా కోల్పోవాల్సి ఉంటుందన్నారు. మొద్దు నిద్ర వీడండి.. బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ విద్యార్థులకు వైద్య విద్యలో అవకాశాలు పెంచడానికి జిల్లాల వారీగా మెడికల్ కాలేజీలను ప్రారంభించారని హరీశ్ రావు గుర్తు చేశారు. స్థానిక విద్యార్థుల ప్రయోజనాలను కాపాడేందుకు అడ్మిషన్ రూల్స్‌లో సవరణలు చేసి, 2014 జూన్ 2 తర్వాత ఏర్పాటైన కాలేజీల్లోని 100 శాతం సీట్లను తెలంగాణ విద్యార్థులకే రిజర్వ్ చేశామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నాడు తీసుకున్న నిర్ణయాల వల్ల తెలంగాణ విద్యార్థులకు అదనంగా 520 ఎంబీబీఎస్ సీట్లు దక్కాయని పేర్కొన్నారు. బి కేటగిరీ సీట్లలో 85 శాతం స్థానిక రిజర్వేషన్ వల్ల 1300 సీట్లు ప్రతి సంవత్సరం అదనంగా లభించాయన్నారు. మొత్తంగా 1,820 అదనపు ఎంబీబీఎస్ సీట్లు ప్రతి ఏటా తెలంగాణ విద్యార్థులకు లభించాయని గుర్తు చేశారు. తెలంగాణ వైద్య విద్యార్థులకు జరుగుతున్న నష్టం దృష్ట్యా ప్రభుత్వం వెంటనే మొద్దు నిద్ర విడి మేనేజ్?మెంట్ కోటా సీట్లలో 85 శాతం స్థానిక రిజర్వేషన్లు తక్షణం అమలు చేయాలని, ప్రస్తుతం విడుదల చేసిన పీజీ ప్రవేశాల నోటిఫికేషన్‌ను తక్షణం రద్దు చేయాలని, కొత్త జీవో జారీ చేసి, తెలంగాణ విద్యార్థుల ప్రయోజనాలను రక్షించేలా స్పష్టమైన విధానం రూపొందించాలని డిమాండ్ చేశారు.

## ఇండ్లల్లోనే ఓయో రూమ్స్

**-మొదటి పేజీ తరువాయి:** హాస్టల్ కోసం అగ్రిమెంట్.. ఓయో బిజినెస్..కూకట్‌పల్లిలో నివాసం ఉంటున్న ప్రైవేట్ బ్యాంకు ఉద్యోగి ఆరుణ, ఏపీలో జెన్‌కోలో పనిచేస్తున్న మోహన్ రావులు దంపతులు. వీరు అన్నోజిగూడ సంస్కృతి టౌన్‌షిప్ సమీపంలో రెండు భవనాలను నిర్మించారు. ఇందులో ఓ భవనాన్ని (ఇంటి నెంబర్ 13-10/75) కాలేజీ విద్యార్థుల కోసం హాస్టల్ నిర్వహణకు గాను వెంకటేశం అనే వ్యక్తికి అద్దెకు ఇస్తూ.. మూడేళ్ల కాలపరిమితికి అగ్రిమెంట్ చేసుకున్నారు. అయితే వెంకటేశం ముందుగా హాస్టల్ నిర్వహణ కోసం ఏర్పాట్లు చేయగా, ఆ తర్వాత ఎలాంటి అనుమతులు లేకుండా, నిబంధనలు పాటించకుండానే కాకతీయ గ్రాండ్ హెూటల్ పేరుతో ఓయో రూమ్స్‌ను ఏర్పాటు చేశాడు. నిత్యం పెళ్లి కానీ జంటలు, కాలేజీ స్టూడెంట్స్, ఉత్తర భారత్‌కు చెందిన మహిళలు ఓయో రూమ్స్‌కు రప్పించి అసాంఘిక కార్యకలాపాలను నిర్వహిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. అదే విధంగా అర్ధరాత్రిపూట బర్త్ డే వేడుకలు పేరిట మద్యం, మత్తు పదార్థాలు వినియోగిస్తూ కాలనీలో నివాసితులను అసౌకర్యానికి గురి చేస్తున్నారని, దీంతో నిద్రలేని రాత్రులు గడుపుతున్నామని కాలనీవాసులు మేడ్చల్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ మను చౌదరి ఆదేశాల మేరకు ఘట్‌కేసర్ మండల విద్యాధికారి శ్రీధర్ రెడ్డి గత సోమవారం కాలనీవాసులతో విచారణ జరిపి మున్సిపల్ అధికారులకు నివేదిక అందజేశారు. ఓయో భవనాన్ని సీజ్ వేసేందుకు మున్సిపల్ ఆర్ఐ కోటా వెంకటేశ్వర్లు, బిల్ కలెక్టర్ మధులు సిబ్బందితో మరుసటి రోజు అంటే గత మంగళవారం ప్రయత్నించగా, రెండు రోజులు గడువు ఇవ్వాలని నిర్వహకులు కోరడంతో వెనుదిరిగారు. అయితే ఇంటి యజమాని ఆరుణ మాత్రం ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా ఓయో హెూటల్ కొనసాగుతుందని కాలనీవాసులకే సవాల్ విసిరినట్లు తెలిసింది. విచ్చలవిడిగా పర్మిషన్లు.. హైదరాబాద్‌లో ఓయో రూమ్స్‌కు భలే డిమాండ్ ఉంది. ఇదే అదనుగా భావించిన కొందరు నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా ఓయో రూమ్స్‌ను ఏర్పాటు చేస్తున్నారు. నిర్వాహకులు ఇచ్చే మామూళ్ల కోసం అధికారులు పరిశీలించకుండానే పర్మిషన్లు ఇచ్చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. నివాస గృహాల్లో ఓయో రూమ్స్ ఏర్పాటు చేయడంతో కమర్షియల్, ప్రాపర్టీ ట్యాక్స్ వసూల్ కావడం లేదని తెలుస్తోంది. దీంతో బల్దియా ఆదాయానికి రూ.కోట్లలో గండి పడుతోంది. అధికారులకు మాత్రం ట్యాక్స్ కంటే తమ జేబులు నిండటమే ముఖ్యమన్నట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కాగా కొందరు ఇండ్లలోనే ఓయో రూమ్స్ ఏర్పాటు చేసుకోగా, వాటిని కమర్షియల్‌గా మార్చేందుకు అధికార యంత్రాంగం భారీ మొత్తంలో ముడుపులు డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. విజిలెన్స్ తనిఖీలు నిర్వహిస్తే అక్రమంగా గృహ నివాస ప్రాంతాల్లో ఏర్పాటైన ఓయో రూమ్స్ బాగోతం బట్టబయలు అయ్యే అవకాశం ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## ముస్లింల కబ్రస్థాన్ స్థలాల కేటాయింపు

**-మొదటి పేజీ తరువాయి:** ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధికి, మైనారిటీల పట్ల ఉన్న కట్టుబాటుకు నిదర్శనం అని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రహమత్‌నగర్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్, గడ్డం వివేక్, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, మైనారిటీ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్, కార్పొరేషన్ చైర్మన్లు ఒబెదుల్లా కొత్వాల్, అజారుద్దీన్, మత పెద్దల సమక్షంలో కబ్రస్థాన్ స్థలం కేటాయింపుకు సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వులను విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు మాట్లాడుతూ "ముస్లింలకు జీవన గౌరవం ఉన్నట్లే మరణానంతర గౌరవం కూడా ఉండాలి. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న సమాధి భూముల సమస్యను ఈ ప్రభుత్వం పరిష్కరించిందంటే అది ప్రజల విశ్వాసానికి ఇచ్చిన గౌరవం," అన్నారు. "సోనియా గాంధీ, రాహుల్ గాంధీ మార్గదర్శకత్వంలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయం, మైనారిటీల అభ్యున్నతి దిశగా స్పష్టమైన మార్గాన్ని అనుసరిస్తోంది. దేశంలో బలహీన వర్గాలకు అండగా నిలిచే ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమే," అని మంత్రి వ్యాఖ్యానించారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, షేక్‌పేట్, గోల్కొండ పరిసర ప్రాంతాల్లో స్థలాభావం ఉన్నప్పటికీ న్యాయం జరిగేలా నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. హెచ్ఎండిఏ, కలెక్టర్ల సమన్వయంతో లీగల్, భౌగోళిక అడ్డంకులను తొలగిస్తున్నామని వివరించారు. "పాత కబ్రస్థాన్‌ల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తాం. లైటింగ్, డ్రైనేజీ, రోడ్లు, నీటి సదుపాయాల పనులు చేపడతాం. ఆక్రమణలు జరగకుండా బౌండరీ వాల్ నిర్మాణం చేస్తాం. ప్రతి నియోజకవర్గంలో కనీసం ఒక సమాధి భూమిని గుర్తించడమే లక్ష్యం," అని తెలిపారు. "ధార్మిక హక్కులను కాపాడడమే నిజమైన సెక్యులరిజం. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తోంది," అని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో మైనారిటీల సమస్యలను నిర్లక్ష్యం చేశారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని తిరిగి గెలుచుకుందని మంత్రి అన్నారు. "మాట ఇస్తే పని చేస్తుంది, అదే కాంగ్రెస్ పార్టీ విశ్వసనీయత," అని స్పష్టం చేశారు. వక్ఫ్ స్థలాలు, కబ్రస్థాన్ భూముల రక్షణకు కలెక్టర్లతో సమన్వయం కొనసాగుతోందని వివరించారు. 'రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మత, సాంస్కృతిక గుర్తింపును గౌరవిస్తోంది. ముస్లింల అభ్యున్నతికి ప్రత్యేక నిధులు కేటాయించి, సమాధి స్థలాల సర్వేలు, అభివృద్ధి పనులను వేగవంతం చేసింది," అని మంత్రి అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధికి పెద్దఎత్తున నిధులు కేటాయించామని, రాబోయే రోజుల్లో దానిని రోల్ మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. "జూబ్లీహిల్స్ లో ముస్లిం మైనారిటీలు రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుందని, ఇక ముస్లిం మైనార్టీలు కూడా కాంగ్రెస్‌పై నమ్మకంతో ముందుకు కొనసాగలి," అని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ పిలుపునిచ్చారు.

# మహనీయుల స్ఫూర్తిని మనమంతా ఆదర్శంగా తీసుకోవాలి

-జి.వెంకట స్వామి (కాక) జయంతి వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 5 ( తెలంగాణ పత్రిక )

మహనీయుల స్ఫూర్తిని మనమంతా ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఅన్నారు. ఆదివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షసమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన జి.వెంకట స్వామి (కాక) జయంతి వేడుకలలో అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మారు మూల ప్రాంతంలో జన్మించినప్పటికీ జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగిన మహనీయులు జి.వెంకట స్వామి (కాక) కేంద్ర మంత్రిగా, వివిధ పదవులు చేపట్టి, ప్రజలకు సేవ చేశారని, అటువంటి మహనీయులు మన ప్రాంతంలో జన్మించడం మనందరికీ గర్వ కారణమన్నారు. జి.వెంకట స్వామి అందించిన స్ఫూర్తితో మనందరం





పని చేయాలని, విధులు నిర్వహించే సమయంలో అట్టడుగు వర్గాల వారికి మన వంతు సహకారం అందేలా చూడాలని కలెక్టర్ సూచించారు. మన ప్రాంతంలోని పేదలకు వెంకటస్వామి అనేక సేవలు అందించారని, ప్రభుత్వ భూములను పేదలకు పంపిణీ చేయడంలో కీలకపాత్ర పోషించారని కేంద్ర, రాష్ట్ర స్థాయి ప్రభుత్వాలలో కీలక పాత్ర పోషించి, పేదల అభ్యున్నతి కోసం, తెలంగాణ రాష్ట్రం కోసం నిరంతరం తపించి పని చేశారని, తెలంగాణ సమాజం పడే బాధలను అర్థం చేసుకున్నారని, ప్రజల కష్టాల నివారణకు కృషి చేశారని అన్నారు. కోల్ బెల్ట్ ఏరియాలో కార్మికుల గుండెల్లో చిరస్థాయి స్థానం పొందారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు ఎస్.సి. డెవలప్మెంట్ రవీందర్,జిల్లా క్రీడల అధికారి సురేష్ ,ఆర్డీవోలు గంగయ్య, సురేష్, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్,కలెక్టరేట్ సూపర్డెంట్ లు ప్రకాష్, కేవై ప్రసాద్, కలెక్టరేట్ సిబ్బంది,జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కోవా లక్ష్మీ సమక్షంలో భారాస పార్టీలో చేరికలు

వాంకిడి, అక్టోబర్ 5 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండలంలోని జబుల్ ధరి మాజీ ఉప సర్పంచ్ బెండారే దివాకర్, చౌపన్ గూడ మాజీ ఉప సర్పంచ్ దుర్వ లక్ష్మణ్, దొడ్డిగూడ కారోబారి ఉమేష్, గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు శనివారం భారాస పార్టీలో చేరారు. వారిని ఎమ్మెల్యే కోవా లక్ష్మీ కండువా కప్పి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ..భారాసతోనే అభివృద్ధి సాధ్యమని,



పార్టీలో గౌరవం ఉంటుందని ఆమె అన్నారు. కార్యక్రమంలో ముర్సకోల సరస్వతి, మండల సింగల్ విండో చైర్మన్ జబోరె పెంటయ్య, మాజీ జెడ్పిటిసి అజయ్ కుమార్, నేతలు మహుల్కర్, అశోక్, కార్యకర్తలు సండే వాసు, బాబులాల్ హాజరయ్యారు. ఈ చేరిక లతో పార్టీ మరింత బల పడిందని మండల నాయకులు తెలిపారు.

# కాకా జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే విజయరమణా రావు

పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 5 ( తెలంగాణ పత్రిక )

తెలంగాణ ముద్దు బిడ్డ మాజీ కేంద్ర మంత్రి వర్యులు స్వర్గీయ గడ్డం వెంకటస్వామి(కాకా) 96 వ జయంతిని పురస్కరించుకొని ఆదివారం రోజున స్థానిక ఎమ్మెల్యే విజయ రమణా రావు సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలోని కాకా విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ మినిపల ప్రకాష్ రావు





మరియు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పరిశుభ్రతపై నిర్లక్ష్యం వహిస్తున్న గ్రామ కార్యదర్శి

వాంకిడి ,అక్టోబర్ 5 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండలంలోని బెండార గ్రామంలో ప్రధాన రహదారిపై చెత్త, మురుగు నీరు నిలిచిపోయి స్థానికులకు తీవ్ర అసౌకర్యంగా ఉన్నదని ,రోడ్డు ప్రాంతం మొత్తం దుర్వాసనతో గ్రామస్తులు తీవ్ర అవస్థలు పడుతు న్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీల్లో విపరీతంగా దోమలు పెరిగాయని, వర్ష కాల ప్రారంభం నుంచి గ్రామ కార్యదర్శి గ్రామంలో



ఇప్పటివరకు దోమల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకో లేదని, గత నాలుగు నెలల నుంచి చెత్త తొలగించ కుండా రోడ్డు మీదనే ఉన్నదని ఈ విషయంపై పలు మార్లు ఫిర్యాదు చేసినా కార్యదర్శి స్పందించక పోవడం పై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇకనైనా గ్రామపంచాయతీ కార్యదర్శి తక్షణమే గ్రామంలో శుభ్రత చర్యలు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## గుండాల జడ్పిటిసి బరిలో ఏలూరి కోటేశ్వరరావు

గుండాల అక్టోబర్ 5 తెలంగాణ పత్రిక.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం చింతం చలక గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఏలూరి కోటేశ్వరరావు గుండాల జడ్పిటిసి టికెట్ను ఆశిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. గత 40 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో మండల పార్టీ అధ్యక్షునిగా వివిధ హొదాలో పనిచేసి ప్రస్తుతం కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షునిగా కొనసాగుతున్నారు. గుండాల జడ్పిటిసి జనరల్ కావడంతో గుండాల జడ్పిటిసి అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేయటం కోసం వ్యూహాత్మకంగా అడుగులేస్తున్నట్టు తెలిసింది ఇందులో భాగంగా గత రెండు మూడు రోజులుగా గుండాల మండలంలో పర్యటించి కాంగ్రెస్ పార్టీ .నాయకులను సంప్రదింపులు జరిపినట్టు విశ్వసనీయంగా తెలిసింది. అదేవిధంగా జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రుల సహకారంతో తాను కచ్చితంగా గుండాల జడ్పిటిసిగా పోటీచేసి తీరుతానని తెలిపారు. ప్రజల ఆశీర్వదించాలని కోరారు.

## నేడు ప్రజావాణి కార్యక్రమం రద్దు

-జిల్లా కలెక్టర్ ఎం.హరిత

రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 05(తెలంగాణ పత్రిక ప్రతినిధి)



రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎం.హరిత ఒక ప్రకటనలో తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి వినతులను స్వీకరించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు.ప్రజావాణి కార్యక్రమం రద్దయిన విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని సూచించారు.స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ ముగిసేంతవరకు ప్రజావాణి కార్యక్రమము ఉండదని కలెక్టర్ స్పష్టం చేశారు.ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా కొనసాగిస్తామని వెల్లడించారు.

## లక్షెట్టిపేట లో ఘనంగా కాక జయంతి



లక్షెట్టిపేట,అక్టోబర్05, తెలంగాణ పత్రిక:

లక్షెట్టిపేట పట్టణంలోని ఉత్కూర్ చౌరస్తా వద్ద ఆదివారం 96వ కాకా వెంకటస్వామి జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా కాకా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కాకా చేసిన సేవలను కొనియాడా రు. ఈ కార్యక్రమంలో మాలెం సుభాష్, గరిసె రవి, పెరుగు తిరుపతి, మాలెం చిన్నయ్య, తొగరు రాజు,తదితరులు పాల్గొన్నారు.

## కండ్లపల్లి చెరువు కట్ట పరిశీలించిన ఎమ్మెల్యే సంజయ్

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 5

జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని క్యాంపు కార్యాలయంలో కలిసిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం, జగిత్యాల పట్టణ వాణి నగర్ బీట్ బజార్ పురానిపేటకు గంగపుత్ర సభ్యులు.జగిత్యాల కండ్లపల్లి పెద్ద చెరువు ఉప్పరీ పెట్ శివారు లో చెరువు కట్ట వర్షాల కారణంగా వరద ప్రవాహం పెరిగి కట్ట పగుళ్లు ఏర్పడి తెగిపోయే ప్రమాదం ఉంది అని అట్టి కట్టను



మరమ్మతులు చేసి బాగు చేయాలని వినతి పత్రాన్ని అందజేయగా,స్పందించిన ఎమ్మెల్యే స్వయంగా వెళ్ళి పెద్ద చెరువు కట్టను పరిశీలించి, క్వాలిటీ కంట్రోల్,కన్ స్ట్రక్షన్ ఎస్ఈ లు బుచ్చిరెడ్డి, జగదీశ్వర్ లతో ఫోన్ లో మాట్లాడి కట్ట పరిశీలించాలని, సమస్యను పరిష్కరించాలని త్వరిత గతిన మరమ్మత్తు పనులు చేపట్టాలని ఫోన్ లో మాట్లాడారు. చెరువు కట్ట శివారు రైతులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.వెంట మాజీ కౌన్సిలర్ లు,గంగ పుత్ర సంఘం సభ్యులు రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## పెంటకుర్ద్ గ్రామంలో అంగరంగ వైభవంగా దుర్గామాత దేవి ఊరేగింపు

తెలంగాణ పత్రిక బోధన్. సెప్టెంబర్ 4.



నిజాంబాద్ జిల్లా బోధన్ మండలం పెంటఖుర్దు గ్రామంలో 9రోజులు పూజలు అందుకోని 11వ,ఈరోజు శోభ యాత్రకు సిద్ధమైన దుర్గ మాత శోభా యాత్ర కోసం ముస్తాబైన దుర్గా మాతను ప్రత్యేకంగా అలంకరిస్తారు. నవరాత్రి పండుగ ముగిసిన తర్వాత దేవి శోభాయాత్ర ఘనంగా నిర్వహిస్తారు. వేళ్ళదినానికి ముందు అమ్మవారిని రంగు రంగుల చీరలతో, బంగారు మరియు వెండి ఆభరణాలతో, పుష్పాలతో అత్యంత వైభవంగా శృంగరిస్తారు. అమ్మవారి విగ్రహాన్ని మేళ తాళాలు, కళాకారుల ప్రదర్శనలు, భక్తుల భజనలు మధ్య ఊరేగింపుగా ఊరేగిస్తారు. మహిళలు మంగళహారతులు ఇవ్వడం, యువత కోలాటాలు, భజన లాంటివి శోభాయాత్ర ప్రత్యేక ఆకర్షణలు అవుతాయి. ఈ ఊరేగింపు అనంతరం అమ్మవారి విగ్రహాన్ని చెరువు లేదా నదిలో నిమజ్జనం చేస్తారు ఇలా ముస్తాబైన దుర్గా మాత భక్తజనులకు కన్నుల పండుగగా నిలిచేలా చేయడం, ఉత్సాహంగా ఆమెకు ఘనంగా వీడ్కోలు పలికేలా చేయడం శోభాయాత్ర ముఖ్య ఉద్దేశం

## డీజీపీని మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే

గంగాధర అక్టోబర్ 05 (తెలంగాణ పత్రిక):



తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ)గా బాధ్యతలు చేపట్టిన శివధర్ రెడ్డిని చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాదులోని డీజీపీ కార్యాలయంలో శివధర్ రెడ్డితో భేటీ అయిన ఎమ్మెల్యే, పుష్పగుచ్చం అందజేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కొత్త బాధ్యతల్లో ఆయనకు పూర్తి స్థాయి విజయాలు సాధించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

## ప్రజావాణి కార్యక్రమం రద్దు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ప్రతినిధి అక్టోబర్ 05 ( తెలంగాణ పత్రిక )



కలెక్టరేట్లో సోమవారం నాడు (06.10.2025) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్ కు రావద్దని విజ్ఞప్తి చేశారు.పంచాయతీ ఎన్నికలు మాడల్ కోడ్ అమలులో ఉన్నందున అధికారులంతా క్షేత్రస్థాయిలో ఎన్నికల విధులలో ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎన్నికల కోడ్ దృష్ట్యా జగిత్యాల జిల్లాలో ప్రజావాణి కార్యక్రమం రద్దు



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 5

జగిత్యాల కలెక్టరేట్ లో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి వినతులను స్వీకరించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు.ప్రజావాణి కార్యక్రమం రద్దయిన విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ ముగిసేంతవరకు ప్రజావాణి కార్యక్రమము ఉండదని పేర్కొన్నారు.ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా కొనసాగిస్తామని కలెక్టర్ సత్య ప్రసాద్ ప్రకటనలో వెల్లడించారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

మల్లాపూర్ అక్టోబర్ 5 (తెలంగాణ పత్రిక)



మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించక, బయట మార్కెట్లో మక్కలకు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని భారతీయ కిసాన్ సంఘ్ మండల అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాక బయట మార్కెట్లో రేటు లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారనీ ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని భారతీయ కిసాన్ సంఘ్ తరుపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

# సారంపల్లిలో గౌడ సంఘం నూతన పాలకవర్గం నియామకం



తంగళ్ళపల్లి అక్టోబర్ 05(తెలంగాణ పత్రిక)

తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామంలో గీత కార్మికుల సంక్షేమ సంఘం ( గౌడ సంఘం)నూతన పాలవకవర్గానికి నియామకాలు జరిగాయి.గౌడ సంఘం అధ్యక్షుడిగా గుగ్గిళ్ల అంజనేయులు గౌడ్,ఉపాధ్యక్షులు గా బాలుసాని దేవరాజు నియమితులయ్యారు.డైరెక్టర్ లుగా గుగ్గిళ్ళ భూమయ్య,పాలకుర్తి రాములు,కోల చిన్న ఎల్లయ్య,గుగ్గిళ్ళ శ్రీనివాస్,గుగ్గిళ్ళ శేఖర్,కోల భాస్కర్,గడ్డమీది చంద్రయ్యను ఎన్నుకున్నారు.గౌడ సంఘం నాయకులు,గ్రామస్తులు నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.గౌడ సంఘం సంక్షేమ అభివృద్ధికి కృషి చేస్తామని నూతన కార్యకవర్గ సభ్యులు ఈ సందర్బంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో కోలా గంగారాం,కోల నాగరాజు,గుగ్గిళ్ళ రాములు,గుగ్గిళ్ళ శ్రీనివాస్,కోలా రాజయ్య,బుర్ర శ్రీనివాస్,గుగ్గిళ్ళ సాయిరాం,గుగ్గిళ్ళ భరత్,అభిషేక్ , రోహిత్,గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఏడుపాయల వన దుర్గ మాతను దర్శించుకున్న శివశక్తి ఉమ్మడి మెదక్ జిల్లా సమన్వయకర్త ఎంపీ శ్యామ్

సంగారెడ్డి అక్టోబర్ 5 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....



శ్రీ ఏడుపాయల వన దుర్గ మాతను దర్శించుకున్న శివశక్తి ఉమ్మడి మెదక్ జిల్లా సమన్వయకర్త ఎంపీ శ్యామ్ రావు గత సుమారు 47 రోజులుగా మాహ రాష్ట్రంలో కురిసిన వర్షానికి సింగూర్ ప్రాజెక్ట్ నిండి నీళ్లు వదలడం వలన రాజగోపురం వద్దనే ఏర్పాటు చేసిన వనదుర్గమాతను దర్శించుకున్నాను ఆలయ పరిసరాలలో జలకళ సంతరించుకొని పర్యాటకులు పిక్కిరిసిన విధంగా రావడం జరుగుతున్నదని ఆయన తెలియజేశారు.

## ఉప్పలమ్మ తల్లి ఫంక్షన్ లో పాల్గొన్న చైర్మెన్ మువ్వా

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 6 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



కల్లూరు: మువ్వా, పొంగులేటి ముఖ్య అనుచరులు మాట్టూరి జనార్ధన్ ఇంటివద్ద జరుగుతున్న ఉప్పలమ్మ తల్లి ఫంక్షన్ లో పాల్గొన్న TGIDC చైర్మన్ మువ్వా విజయబాబు , డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి మరియు మువ్వా అభిమానులు పాల్గొనడం జరిగింది.

## దొంతి మాధవరెడ్డి తల్లికి ఎమ్మెల్యే నాయిని నివాళులు

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 5



హనుమకొండ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మాతృమూర్తి కాంతమ్మ మరణం పట్ల వరంగల్ నాయిని రాజేందర్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా హనుమకొండలోని దొంతి మాధవరెడ్డి నివాసానికి వెళ్లి కాంతమ్మ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ముఖ్యమంత్రి సలహాదారు నరేందర్ రెడ్డి.ఎంపీ కడియం కావ్య ఎమ్మెల్యేలు కే ఆర్ నాగరాజు గండ్ర సత్యనారాయణ రావు రేవూరి ప్రకాష్ రెడ్డి శాసనమండలి సభ్యులు బస్వారాజు సారయ్య,వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఇతర ప్రజా ప్రతినిధులు మరియు కాంగ్రెస్ నాయకులు కూడా పాల్గొన్నారు.

## మోటమర్రి వేణు ని పరామర్శించిన TGIDC చైర్మెన్ మువ్వా



(తెలంగాణ పత్రిక అక్టోబర్ 6 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

కల్లూరు: కాటేపల్లి కిరణ్ ఆధ్వర్యంలో ప్రముఖ వ్యాపారవేత్త, ఆర్యసంఘం నాయకులు అయిన మోటమర్రి వేణు ఇటీవల రోడ్డు ప్రమాదం కు గురి కాగా వారిని పరామర్శించి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన TGIDC చైర్మన్ మువ్వా విజయబాబు , డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి మరియు మువ్వా అభిమానులు పాల్గొనడం జరిగింది.

# గ్రూప్ వన్ విజేత డిఎస్పీగా ఎన్నికైన రాహుల్‌కి లయన్స్ క్లబ్ ఘన సన్మానం

నేరేడుచర్ల : అక్టోబరు 05 తెలంగాణ పత్రిక

లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో, క్లబ్ ప్రధాన కార్యదర్శి షేక్.యూసుఫ్ అధ్యక్షతన, ఇటీవల నిర్వహించిన గ్రూప్-1 పరీక్షల్లో డి.ఎస్.పి.గా ఎంపికైన దాసరి శ్రీనివాస్, సరితల కుమారుడు దాసరి రాహుల్ కి ఘన సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ లయన్ బట్టు మధు, లయన్ చల్ల ప్రభాకర్ రెడ్డి పాల్గొని వారు మాట్లాడుతూ చిన్న వయసులోనే గ్రూప్%-%1 లో ఉత్తీర్ణత సాధించడం ఎంతో గొప్ప విషయం.రాహుల్ పట్టుదల, క్రమశిక్షణ, లక్ష్యసాధనకు ప్రతీక. యువత ఆయనను ఆదర్శంగా తీసుకోని లక్ష్యాలను చేరుకోవాలని" అని అన్నారు. కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి సరికొప్పుల నాగేశ్వరరావు,చార్టర్ ప్రెసిడెంట్ కొణతం సీతారాం రెడ్డి, కొప్పుల రంగారెడ్డి, రావులపల్లి ప్రసాద్, పూర్వ అధ్యక్షులుసుంకర క్రాంతి కుమార్,కందిబండ శ్రీనివాసరావు, క్లబ్ సభ్యులు



బాల వెంకటేశ్వర్లు, శంకరాచారి, మాజీ కౌన్సిలర్ నాగయ్య, చింతమల్ల సైదులు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ నియోజకవర్గంలో బతుకమ్మ సంబరాలు







**-బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్**

తెలంగాణ పత్రిక, మంచిర్యాల ఆర్సి,

జన్నారం: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ వేడుకలు ఖానాపూర్ నియోజకవర్గంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జన్నారం మండలం కామన్ పల్లి గ్రామంలో మహిళలు నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రజలతో కలిసి వేడుకల్లో సందడి ఈ సందర్భంగా భూక్యా జాన్సన్ నాయక్ మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే బతుకమ్మ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. తెలంగాణ ప్రజలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మహిళలు బతుకమ్మ పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ సందడి చేశారు. వారిని ప్రోత్సహించేందుకు జాన్సన్ నాయక్ వారితో కలిసి ఆడిపాడారు. అభివృద్ధికి బీఆర్ఎస్ కట్టుబడి ఉంది బతుకమ్మ వేడుకల అనంతరం జాన్సన్ నాయక్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ కీలక పాత్ర పోషించారని, తెలంగాణ సంస్కృతిని, సంప్రదాయాలను ప్రోత్సహించడానికి బీఆర్ఎస్ పార్టీ కట్టుబడి ఉందని అన్నారు. ఖానాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రతి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరినీ కలుపుకొని పోతూ, వారి సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కామన్ పల్లి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జాన్సన్ నాయక్ రాకతో బతుకమ్మ వేడుకలు మరింత ఉత్సాహంగా మారాయి.

# రెబ్బనపల్లి గ్రామంలో భజన కళాకారుల కమిటీ ఏర్పాటు

తెలంగాణ పత్రిక అక్టోబర్ 5 దండేపల్లి

దండేపల్లి మండలంలో రెబ్బనపల్లి గ్రామంలో వివిధ గ్రామాల నుండి భజన కళాకారులు భారీ సంఖ్యలో తరలిరావడం జరిగింది స్టేట్ అధ్యక్షులు దేశముఖ పాండే ఆదేశాల మేరకు జిల్లా నుండి అధ్యక్షులు దొరిశెట్టి వెంకటాచారి సెక్రటరీ రమేష్ చారి వివిధ గ్రామాల నుండి వచ్చిన భజన కళాకారులు రెబ్బెనపల్లిలో కమిటీ వేయడం జరిగింది. ఈ యొక్క సమావేశానికి ముఖ్య అతిథులు ముత్యం మల్లేష్ పింగిలి రమేష్ ముత్యం శంకరయ్య మండల అధ్యక్షులుగా హాజరైనారు సెక్రటరీ రమేష్ చారి మాట్లాడుతూ పూర్వ ఉన్న యక్షగానం వీధి బాగోతం చిరుతల రామాయణం వంటి కలలు ఇప్పుడున్న టీవీ యంత్రాంగం ఇంటర్నెట్ ఫేస్బుక్ ట్విట్టర్ కారణంగా



పూర్తిగా కలలు వెనుకబడిపోయినాయి అన్నారు ప్రభుత్వం ఈ నిరుపేద భజన కళాకారులను గుర్తించి వారికి పది నుంచి పదిహేను వేలు జీవన భృతి ఇవ్వాలని అన్నారు ఎన్నో ప్రభుత్వాలు మారినా ఈ భజన కళాకారులను ఎవరు గుర్తించలేదు అన్నారు ఇప్పటికైనా ఇప్పుడున్న ప్రభుత్వం ఈ కళాకారులను గుర్తించి వారికి ప్రభుత్వం గుర్తింపు కార్డు 60 సంవత్సరాల కళాకారులకు 6000రూపాయలు పెన్షన్ ప్రముఖ పుణ్యక్షేత్రాలలో ఈ భజన కళాకారులకు నిత్యం భజన చేసుకోవడానికి అవకాశం కల్పించాలి ఇండ్లు లేని నిరుపేద కళాకారులకు ఇంటి స్థలం కల్పించాలి కళాకారులందరూ ఐకమత్యంగా ముందుకు వెళితే మనకు రావాల్సిన హక్కులు సాధించుకోవచ్చని తెలిపారు. పాల్గొన్న గ్రామాలు రెబ్బనపల్లి, ముత్యంపేట్ ,కొర్మి చల్మా, చింతపల్లి, ఎల్లారం, రంగంపల్లి, కన్నెపల్లి ,నంబాల, గూడెం, ఈ గ్రామాల నుండి కళాకారులు హాజరవడం జరిగింది.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన కౌట మాజీ MPTC మాజీ ఉపసర్పంచ్

**-కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్.....**

తెలంగాణ పత్రిక- బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-అక్టోబర్ 05:-

ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం లోని నేరడిగొండ మండలంలోని క్యాంప్ కార్యాలయంలో బోథ్ మండలంలోని కౌట గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ జనగే శ్రీధర్ మరియు మాజీ ఉపసర్పంచ్ మంగలి రవి బిఆర్ఎస్ నాయకులు జనిగే పోచన్న. బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి



కండువా కప్పి పార్టీలో సాధారణంగా ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆడే వసంతరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



ఏలేటిరాజశేఖర్ రెడ్డి, ఇట్టెడి రాజురెడ్డి, రవీందర్ రెడ్డి,పురుషోత్తం రెడ్డి, రామచందర్ రెడ్డి,నాగభూషణ్ రెడ్డి,సున్నపు శ్రీనివాస్,పాలెపు పోశెట్టి,మెరుగుజగదీశ్వర్ రెడ్డి, లెనిన్ రెడ్డి ,శేఖర్ రెడ్డి,మౌలానా, రాహేల్,ఆసిఫ్,పులిలక్ష్మణ్, యువ నాయకులు ఎండి సద్దాం తదితరులుఉన్నారు.

# ఇసుక క్వారీలలో అక్రమ రవాణాను అరికట్టాలి

**-టీజీ ఎండీసీ ఎండీ భావేష్ మిశ్రా..**

వీణవంక ప్రతినిధి,అక్టోబర్ 4( తెలంగాణ పత్రిక).

ఇసుక లోడింగ్‌లలో ఎలాంటి అక్రమాలకు తావులేకుండా, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగానే ఇసుకను ప్రజా అవసరాలకు రవాణా చేయాలని తెలంగాణ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీజీ ఎండీసీ) మేనేజింగ్ డైరెక్టర్ భావేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన పీవో వినయ్‌తో కలిసి కరీంనగర్ జిల్లాలోని కొండపాక, బ్లాక్ 1, బ్లాక్ 2 ఇసుక క్వారీలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన క్వారీల్లో జరుగుతున్న ఇసుక లోడింగ్ ప్రక్రియను, నిల్వలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఇసుక రవాణాకు సంబంధించిన పత్రాలను, డిజిటల్ ట్రాకింగ్ విధానాన్ని తనిఖీ



చేశారు. సిబ్బంది ప్రతి నిత్యం ఇసుక రవాణా, లోడింగ్‌లపై ప్రత్యేక దృష్టి సారించాలని, అనధికారిక రవాణాను ఎట్టి పరిస్థితుల్లోనూ అడ్డుకోవాలని సూచించారు. ఇసుక రవాణాలో పారదర్శకతను పెంచేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలను కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. అక్రమ ఇసుక రవాణా, నిల్వలపై ఉక్కుపాదం మోపాలని, ఎక్కడైనా నిబంధనలు ఉల్లంఘిస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎండి. భావేష్ హెచ్చరించారు. ప్రభుత్వ ఖజానాకు నష్టం కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు. ఈ సందర్భంగా లోడింగ్ సమయంలో పాటించాల్సిన భద్రతా ప్రమాణాల గురించి కూడా ఆయన సిబ్బందికి పలు సూచనలు చేశారు.క్వారీల చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు ఇసుక రవాణా వల్ల ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఇసుక క్వారీ నిర్వహణ పర్యావరణ నిబంధనలకు లోబడి ఉండాలని ఆయన ఆదేశించారు.ఈ తనిఖీలో టీఎండీసీ ఎండీ భావేష్ మిశ్రా,కరీంనగర్ పీవో వినయ్ కుమార్ , పెద్దపల్లి పిఓ రాజు ,అసిస్టెంట్ జియాలజిస్ట్ వెంకటేశ్వర్ రావు, టి జి యం డి సి సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
సోమవారం,
అక్టోబర్ 06 2025
కరీంనగర్


## సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్ నేతృత్వంలో అందోల్ మండలం సంగుపేట లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్ లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అలైబలై కార్యక్రమం

**-కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు.**

సంగారెడ్డి అక్టోబర్ 05 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....

సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలంలో భారీగా పాల్గొన్న బిజెపి నేతలు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ నుండి బిజెపిలోకి చేరికలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు రైకోడ్ నుండి తాజా మాజీ ఎంపీపీ సిర్గాపురం మొగులప్ప, పోతుల బోడ చంటి ప్రభు తో పాటు



చంటి దేవికను పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానం పలికిన రామచంద్రరావు, బి బి పాటిల్. ఎమ్మెల్సీ అంజిరెడ్డి నియోజకవర్గం నాయకులు మరియు జగదీశ్వర్ పటేల్, రాయికోడ్ మండల మాజీ అధ్యక్షులు జిల్లా నాయకులు సతీష్ కుమార్ పటేల్ మాజీ సర్పంచ్ విట్టల్ రెడ్డి మండల అధ్యక్షులు నాగరాజు మండల నాయకులు జగదీష్ గణేష్లు అశేష జనం హాజరయ్యారు.

---

# జర్నలిస్టులకు అండగా ఉంటా..

**-పెద్దపల్లి ప్రెస్ క్లబ్ ప్రారభించిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 05 ( తెలంగాణ పత్రిక )

పాత్రికేయుల సంక్షేమం, ప్రెస్ క్లబ్ అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకరిస్తానని,వారికి అండగా ఉంటానని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కలిసి ఏర్పాటు చేసుకున్న నూతన ప్రెస్ క్లబ్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతపురం కొత్తగా ఏర్పాటైన కార్యవర్గంను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విలేకరుల సంక్షేమం కోసం పాటు పడుతుందని అన్నారు. ప్రభుత్వం నుంచి జర్నలిస్ట్ లకు అందాలిసిన అన్ని పథకాలను వారికి అందజేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ




కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప, సీనియర్ న్యాయవాది ఉప్పు రాజు, కాంగ్రెస్ నాయకులు భూత గడ్డ సంపత్, బొడ్డుపల్లి శ్రీనివాస్, అమెరిశెట్టి సతీష్, మాజీ కౌన్సిలర్ లైశెట్టి బిక్షపతి, సీనియర్ జర్నలిస్ట్ లు కొట్టె సదానందం, రాజేందర్, అంకరి ప్రకాష్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొల్లూరి గోపి, కోశాధికారి ఆరెల్లి మల్లేష్, ఉపాధ్యక్షులు తిర్రి తిరుపతి గౌడ్, బెజ్జంకి నరేష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ జంగిలి రాజు యాదవ్,



సహాయ కార్యదర్శులు ఆర్మూట మల్లేష్ యాదవ్, కత్తెర్ల తిరుపతి యాదవ్, అనకట్ల ప్రసాద్, కార్యవర్గ సభ్యులు తిర్రి సుధాకర్ గౌడ్, మర్రి సతీష్ రెడ్డి, కొయ్యడ తిరుపతి, మాచర్ల వంశీ క్రిష్ణ, తూర్పాటి శ్రీనివాస్, నగునూరి శ్రీనివాస్, సాబీర్ పాషా, సంకె రాజు, నాగిశెట్టి శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

---

# ఘనంగా శంభీపూర్ కృష్ణ జన్మదిన వేడుకలు

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 5:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శంభీపూర్ కృష్ణ జన్మదినం సందర్భంగా పార్టీ శ్రేణులు, అభిమానులు, స్థానిక ప్రజలు ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బి ఆర్ ఎస్ పార్టీ సంయుక్త కార్యదర్శి, వడ్డెర సంఘం అధ్యక్షులు దండుగుల స్వామి ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు. అనంతరం దండుగుల స్వామి మాట్లాడుతూ శంభీపూర్ కృష్ణ పార్టీ పట్ల



విశ్వాసం, ప్రజా సేవ పట్ల అంకితభావంతో పని చేస్తూ, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని ప్రశంసించారు. ఆయన నాయకత్వం వల్ల స్థానికంగా బలమైన ప్రజా మద్దతు ఏర్పడిందని తెలిపారు. జన్మదిన వేడుకల్లో పూలమాలలతో సత్కరించిన పార్టీ కార్యకర్తలు, శంభీపూర్ కృష్ణ కి ఆరోగ్యం, ఆయుష్షు కలగాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో అరికపూడి ముత్యాలు, జస్వంత్, తిరుపతి, స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

---

# "అయ్యప్ప దీక్షతో సకల శుభాలు కలుగుతాయి"

**-బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 5:

జీడిమెట్ల డివిజన్ పరిధి వెంకటేశ్వర స్వామి దేవాలయం సమీపంలో తత్వ మసి సేవా సమాజం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డిసెంబర్ 6వ తేదీన సుచిత్ర లోని టీఎన్ఆర్ నార్త్ సిటీ ఓపెన్ గ్రౌండ్ లో తత్వమసి సేవా సమాజం ఆధ్వర్యంలో నిర్వహించనున్న 18 పదుల మహా పడిపూజ కార్యక్రమ వాల్ పోస్టర్ ను, తత్వమసి సేవా సమాజం జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... అయ్యప్ప దీక్షతో మనలో క్రమశిక్షణను, వ్యక్తిగతంగాను, సమాజ పరంగాను మార్పును తీసుకువస్తుందని అన్నారు. ప్రతి సంవత్సరం అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమాన్ని



అంగరంగ వైభవంగా భక్తులకు కళ్ళకు కట్టినట్టు నిర్వహిస్తున్న తత్వమసి సేవా సంఘానికి అభినందనలు తెలియజేశారు. శబరిమలై లో 60 రోజులపాటు అన్నదానం నిర్వహించాలనుకోవడం ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు. తత్వమసి సేవా సమాజం ఆధ్వర్యంలో నిర్వహించే ఏ కార్యక్రమానికైన తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో తత్వమసి సేవా సంఘం సభ్యులు చంద్రం స్వామి, మురళీకృష్ణ



స్వామి, జైహింద్ గౌడ్, నాగరాజు స్వామి, కృష్ణారెడ్డి స్వామి, శ్రీధర్ స్వామి, శివకుమార్ స్వామి, కుంట సిద్ధిరాములు స్వామి, కృపాకర్ రాజు స్వామి, స్థానిక బిఆర్ఎస్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, గుమ్మడి మధుసూదన్ రాజు, కాలే గణేష్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మాధవ రెడ్డి, సమ్మయ్య నేత, ఎల్.కె.నర్సింహా, బాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

---

## కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి చేరిక

**-రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ దే విజయం.**

**-ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

పరకాల నియోజకవర్గం అక్టోబర్ 5 తెలంగాణ పత్రిక

హనుమకొండ భవాని నగర్ తన నివాసం యందు సంగెం మండలం గాంధీనగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సూధం శ్రీనివాస్,బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు వాసం అనిల్,బెజ్జలా కోటేశ్వర్ పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.అనంతరం వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలు,సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై స్వచ్ఛంగా కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారని అన్నారు.కొత్తగా చేరిన కార్యకర్తలకు స్వాగతం పలుకుతూ పాత, కొత్త లేకుండా అందరూ కలిసి కట్టుగా సమన్వయంతో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని,రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్లకుంట్ల రవీందర్, కాంగ్రెస్ మండల నాయకులు కోడూరి శ్రీనివాస్ రావు, పి నాగేష్, ఆళ్ల మధు, మల్లయ్య, రాయపాటి నవీన్, కోటేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.





---

## ఘనంగా గడ్డం వెంకటస్వామి 96 జయంతి వేడుకలు



తెలంగాణ పత్రిక అక్టోబర్ 5 దండేపల్లి

దండేపల్లి స్వర్గీయ మాజీ కేంద్ర మంత్రి వర్యులు గడ్డం. వెంకట స్వామి (కాకా )96వ జయంతి సందర్భంగా దండేపల్లి మండలకేంద్రలో పూలమాల తో నివాళులు అర్పించి మెదరిపేట బస్ స్టాండ్ ఆవరణలో అన్న దానం చేసిన కాకా అభిమానులు ఈకార్యక్రమంలో మ్యాడా. దయాకర్, రాపల్లి. వసంత్,ధమ్మా. సునీల్, కొండా. నరేష్ సంతపురి. రాజన్న, బొమ్మేనా. మహేష్,లు, అక్కల. సురేష్ పర్శ. మోహన్ దాస్,కొల్లూరి. రవికుమార్, నీరటి. సస్విక్, దార. శ్రీనివాస్, సంతపురి. కిషోర్ యువకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలింగ్ తో వృద్ధుల కేసులు పరిష్కారం

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 5



తల్లితండ్రులను నిరాదరిస్తున్న కొడుకులకు,కోడళ్లకు తెలంగాణ అల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఆదివారం జిల్లా కేంద్రం లోని సీనియర్ సిటిజెన్స్ కార్యాలయం కౌన్సిలింగ్ కేంద్రానికి జిల్లాలోని జగిత్యాల, సారంగపూర్, ధర్మపురి,గొల్లపల్లి మండలాలకు చెందిన కొడుకులు, కోడళ్ళను వృద్ధ తల్లి దండ్రుల అభ్యర్ధనపై పిలిపించి తల్లిదండ్రులను పోషించకుండా నిరాదరిస్తే రెవిన్యూ డివిజనల్ అధికారి వయో వృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ ఆరు నెలలకు పైగా జైలుశిక్ష వేస్తారని, తల్లిదండ్రుల ఆస్తులను రిజిస్ట్రేషన్ చేయించుకుంటే వాటిని తిరిగి ఆ తల్లిదండ్రుల పేరిట మార్చే అధికారం కలెక్టర్ కు ఉందని హరి అశోక్ కుమార్ హెచ్చరించడంతో ఒప్పంద పత్రాలు వ్రాసి ఇచ్చి వెంట తీసుకెళ్లారు.

## గుర్రం వారి హాఫ్ శారీ ఫంక్షన్ లో పాల్గొన్న TGIDC చైర్మన్ మువ్వా

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 6 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



గంపలగూడెం: మండలం లో గుర్రం వారి హాఫ్ సారీ ఫంక్షన్ లో పాల్గొని, చిన్నారి లౌక్య ను ఆశీర్వదించిన TGIDC చైర్మన్ మువ్వా విజయబాబు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి మరియు మువ్వా అభిమానులు పాల్గొనడం జరిగింది.

## శంబిపూర్ కృష్ణకి జన్మదిన శుభాకాంక్షల వెల్లువ



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 5:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు శంబిపూర్ కృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకొని నాయకులు, కార్యకర్తలు, ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివారెడ్డి శంబిపూర్ కృష్ణ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముత్యాలు, స్వామి, కురుమూర్తి, రవీందర్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## మిత్ర ఫౌండేషన్ నూతన అధ్యక్షుడిగా కుకుడాల శ్రీకాంత్ నేత

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)



కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని మిత్ర ఫౌండేషన్ మూడవ వార్షికోత్సవం సందర్భంగా హైదరాబాద్ చౌరస్తాలో జెండా ఆవిష్కరించారు. గత మూడు సంవత్సరాలుగా మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు, విద్యా వైద్య పరంగా ఆర్థిక సహాయం చేస్తూ మున్సిపాలిటీ పరిధిలోని ఇటువంటి సహాయమైన చేస్తూ గుర్తింపు పొందిన ఫౌండేషన్ గా సేవలు చేస్తున్నారు. మూడవ వార్షికోత్సవం సందర్భంగా నూతనంగా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, నూతన అధ్యక్షుడిగా కుకుడాల శ్రీకాంత్ నేత ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులు రవుఫ్,కార్యదర్శిగా రమేష్ ,కోశాధికారిగా రాఘవేందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా కార్తీక్, దేవర్ల మహేష్ ,ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా తరుణ్, శ్రీకాంత్ గౌడ్, సలీంలు ఎన్నికయ్యారు,ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు శ్రీకాంత్ మాట్లాడుతూ సమాజంలో మా వంతు సహాయంగా విద్య, ఆరోగ్యం, ఆర్థిక సాయం , పర్యావరణ పరిరక్షణ లాంటి కార్యక్రమాలు చేపడతామని నూతన అధ్యక్షుడు శ్రీకాంత్ తెలిపారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



## వి.ఎం.ఆర్ కాపు ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్‌కు శుభారంభం

-ఆహ్వాన పత్రికను బీజేపీ నాయకుడు రావుల శేషగిరికి అందజేసిన నిర్వాహకులు



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 5:

వి.ఎం.ఆర్ కాపు ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌కు హాజరు కావాలని ఆహ్వాన పత్రికను బీజేపీ నాయకులు, గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరికి నిర్వాహకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే తమ లక్ష్యమని నిర్వాహకులు పేర్కొన్నారు. అనంతరం రావులశేషగిరి మాట్లాడుతూ టోర్నమెంట్ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జబర్దస్త్ అశోక్, గంధం నాని, లక్ష్మణ్ నాయుడు, ప్రసాద్, సురేష్, సాయన్న మహేష్, పాలవలస రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడికి ఆర్థిక చేయూత

మఠంపల్లి, అక్టోబర్5(తెలంగాణ పత్రిక)



సూర్యాపేట జిల్లా మఠంపల్లి వివి హైస్కూల్ లో 30 సంవత్సరాల క్రితం చదువుకున్న పదవ తరగతి స్నేహితుడు అక్కెనపల్లి నర్సింహా చారి అనారోగ్యానికి గురైనందున వారి స్నేహితుడు మఠంపల్లి గ్రామం కవి, గాయకుడు,స్పందన సాహిత్య కళా వేదిక అధ్యక్షుడు కర్ల శ్రీనివాస్ 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు వారి నివాసం లో కలిసి ఆరోగ్య పరిస్తితి తెలుసుకుని కొంతమేరకు ఆదుకోవాలని సంకల్పం తో ఈ సహాయం చేసినట్లు శ్రీనివాస్ తెలిపారు. హుజూర్ నగర్ వారి నివాసం లో కలిసినట్లు తెలిపారు నర్సింహా చారి తండ్రి కీర్తిశేషులు అక్కినేపల్లి బ్రహ్మాచారి మఠంపల్లి గ్రామం విద్యుత్ లైన్ ఇన్స్పెక్టర్ గా సేవలు అందించారని కాబట్టి స్నేహితులు,బంధువులు,గ్రామస్తులు నర్సింహా చారికి ఆర్థిక చేయూత అందించి ఆరోగ్యం బాగాయేలా ఆదుకోవాలని శ్రీనివాస్ కోరారు.

## ఇల్లంతకుంట మండల గౌడ సంఘం అధ్యక్షుడిగా గజ్జెల రాజశేఖర్ గౌడ్ నియామకం

ఇల్లంతకుంట అక్టోబర్ 5 తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామానికి చెందిన గజ్జెల రాజశేఖర్ గౌడ్ ను ఇల్లంతకుంట మండల అధ్యక్షునిగా జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు చిదుగు గోవర్ధన్ గౌడ్ నియమించి. ఆదివారం నియామక పత్రాన్ని గజ్జెల రాజశేఖర్ గౌడ్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా గజ్జెల రాజశేఖర్ గౌడ్ సామాజిక వర్గ ఐక్యత కోసం, గౌడ సంక్షేమ సంఘం బలోపేతానికి కృషి చేస్తూ వచ్చినందున ఆయన సేవలను గుర్తించి ఈ నియామకం చేపట్టినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో గౌడ వర్గ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, భవన నిర్మాణం తదితర అంశాల్లో సంఘం బలోపేతానికి మరింత కృషి చేయాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## తెల్లాపూర్ లో అమ్మవారి నిమజ్జన శోభాయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్



పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 5 తెలంగాణ పత్రిక

విజయ దశమి పురస్కరించుకొని తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీలు, వార్డుల పరిధిలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహాల నిమజ్జన శోభాయాత్రలలో పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా కమిటీల నిర్వాహకులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఘనంగా సన్మానించారు. పండుగలు సమాజంలో సంబంధబాంధవ్యాలు పెంపొందించడంతోపాటు ఐక్యతను నెలకొల్పుతాయని అన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, మండపాల నిర్వహకులు, తదితరులు పాల్గొన్నారు.

## బి జె పి ఎం పి ఈటెలను కలిసిన ఆదినారాయణ

మఠంపల్లి, అక్టోబర్ 5(తెలంగాణ పత్రిక)



బి జె పి సీనియర్ నాయకుడు, మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ ను మల్కాజిగిరి క్యాంపు కార్యాలయం లో సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల ఒ బి సి మోర్చా అధ్యక్షులు సంపతి ఆదినారాయణ యాదవ్ మర్యాదపూర్వకంగా కలసి బొకేను అందించారు. ఈసందర్భంగా మండలంలో పార్టీ బలోపేతానికి కృషిచేయాలని సూచించినట్లు తెలిపారు.

# ఘనంగా కాక వెంకటస్వామి జయంతి వేడుకలు

-వెంకటస్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన శైలందర్ రెడ్డి

వెల్గటూర్ అక్టోబర్ 05(తెలంగాణ పత్రిక)



వెల్గటూర్ మండల కేంద్రంలో ఘనంగా కాకా జయంతి వేడుకలు జరిపారు.అనంతరం శైలందర్ రెడ్డి మాట్లాడుతూ కాక వెంకటస్వామి ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానాయకుడు. పేదలు, అట్టడుగు వర్గాల ప్రజల అభ్యున్నతికే తన రాజకీయ జీవితం అంకితం చేశారు. సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం ఆయన చూపిన కృషి అమోఘం. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారార్థం ఆ సమయంలో ప్రధానిగా ఉన్న పీవీ నరసింహారావు కలసి నిధులు సమకూర్చి వేలాది కుటుంబాలకు అండగా నిలిచారాని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపు లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలి

-కార్యకర్తలకు బిఆర్ఎస్ అండగా

-ఒక్క స్థానానికి ఐదుగురు పైగా పోటీ....

-మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్...

తెలంగాణ పత్రిక- బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-అక్టోబర్ 05:-





ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం లోని సోనాల మండల కేంద్రంలోని బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం విజయవంతంగా ఊనిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా ఊహాజరై నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఊఅధికారంలో లేకున్నా ప్రతి గ్రామంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సహకారంతో రోడ్లు, ఐమాక్స్ లైట్లు , నూతన గ్రామపంచాయతీ భవనాలను ప్రారంభించు కున్నామన్నారు. గ్రామ గ్రామాన బిఆర్ఎస్ జెండా ఎగరాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆదేశానుసారం ఈ సమావేశం నిర్వహించుకున్నా మని, బిఆర్ఎస్ కెసిఆర్ ప్రభుత్వంలో చేసినటువంటి సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరవేసే విధంగా నాయకులు పనిచేయాలని, ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆదేశాలు ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో మెలగాలని పార్టీకి వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తే వారిని పార్టీ నుండి తొలగిస్తామన్నారు. ఎంపీటీసీ మరియు జెడ్పిటిసి స్థానాల్లో నిలువబోయే నాయకులు సమన్వయతో పని చేసుకుని ఎవరికీ పార్టీ బీఫామ్ ఇచ్చిన కలిసికట్టుగా పని చేసి బిఆర్ఎస్ పార్టీ గెలిచే విధంగా కష్టపడాలి అన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలను ప్రజల్లో వివరించి ఓటును అడగాలన్నారు. బిఆర్ఎస్ హయంలో ప్రజా సంక్షేమమే దేహంగా పనిచేశామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ భీంరావు పాటిల్, మాజీ ఎంపీటీసీలు రాథోడ్ రాయల్, లంక లలిత, నాయకులు రామ్ కిషన్, సకారం , అభిలాష్, సుధీర్ రెడ్డి, హరీష్, సుదర్శన్, బాబులాల్, ప్రదీప్, కృష్ణ, వినోద్, ఈశ్వర్, రామ్ చందర్, ప్రశాంత్, నానాజీ, సవైరామ్, బిబి సింగ్, సంగ్రామ్, ప్రదీప్, సంతోష్, మండలంలోని అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో సమర్థమైన నాయకత్వంపై విశ్వాసంతో బీజేపీ పార్టీలో చేరికలు

-బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట అక్టోబర్ 5 తెలంగాణ పత్రిక





నర్సంపేట నియోజకవర్గం,నర్సంపేట పట్టణం,ముత్తోజిపేటకి చెందిన యువకులు సామల శ్రవణ్,ముత్తినేని అనిల్,ముత్తినేని అఖిల్,రేఖ రాజేష్,చెన్నబోయిన సాత్విక్,సామల శివమణి,పున్నం రాజు,ముత్తినేని సిద్ధు,బొంత రాకేష్ ,జిల్లా కౌన్సిల్ మెంబర్ గంగిడి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ,పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ అధ్యక్షతన బీజేపీ వరంగల్ జిల్లా ప్రధానకార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ..నర్సంపేట నియోజకవర్గంలో సమర్థమైన నాయకత్వంపై విశ్వాసంతో కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో నియోజకవర్గంలో ప్రత్యామ్నయం అని ప్రజలు గ్రహించి బీజేపీ పార్టీలో చేరుతున్నారన్నారు. గతంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ, ప్రస్తుతం ప్రభుత్వంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలు ప్రజలకు అమలు కానీ హామీలు ఇచ్చి మోసం చేస్తున్నా రెండు పార్టీలకు రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు కందికొండ శ్రీనివాస్,సూత్రపు సరిత,ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్,కాసుల నాగేంద్ర బాబు ,బూత్ అధ్యక్షులు తాళ్లపెల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ని పరామర్శించిన

-పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి

వరంగల్ జిల్లా అక్టోబర్ 5 తెలంగాణ పత్రిక





నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి మాతృమూర్తి దొంతి కాంతమ్మ మృతి చెందిగా ఆదివారం హనుమకొండ లోని ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి నివాసానికి సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ రావు, కె ఆర్ నాగరాజు తో కలిసి దొంతి కాంతమ్మ భౌతికదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి .ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ – వరద రాజేశ్వర్ రావు, టిపిసిసి జనరల్ సెక్రటరీ బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలి

-బీఆర్ఎస్ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్

దేవరుప్పుల, అక్టోబర్ 5 (తెలంగాణ పత్రిక):



స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు, కొడకండ్ల మండల ఇన్చార్జి బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ పిలుపునిచ్చారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మండలంలోని పెద్దమడుర్ గ్రామంలో ఎంపీటీసీ అభ్యర్థిని ఎన్నుకోవడం కోసం ఎంపీటీసీ పరిధి గ్రామాల ముఖ్య కార్యకర్తలతో జరిగిన సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ నాయకులకు ఎన్నికల వ్యూహాలపై దిశ నిర్దేశం చేశారు. ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తరుపున బరిలో ఉండే అభ్యర్థుల జాబితాను కార్యకర్తల సమక్షంలో సిద్ధం చేశారు. ఇట్టి జాబితాను ఆదిష్టానం ఫైనల్ చేస్తుందని ఆయన వెల్లడించారు. అనంతరం శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్వేలన్నీ 90% బీఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మీద ప్రజల్లో ఉన్న వ్యతిరేకత బిఆర్ఎస్ పార్టీ గెలుపుకు నాంది అవుతుందన్నారు. అంతేకాకుండా పార్టీ విదివిదానాలతో ప్రజల్లోకి వెళ్తూ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. గత ఎమ్మెల్యే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ఇచ్చిన మెజారిటీని మించి ఈ స్థానిక ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా అందరూ కలిసి పని చేయాలని కార్యకర్తలకు ఉద్బోధించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బండారు రాములు, మాజీ ఎంపిటిసి పానుగంటి గిరి, నల్లకుంట తండా మాజీ సర్పంచ్ బానోతు రాజన్న, మండల బిఆర్ఎస్ ఉపాధ్యక్షుడు నల్ల ఉమేష్, గ్రామ మాజీ ఉప సర్పంచ్ వెంకటేష్, పార్టీ ప్రధాన కార్యదర్శి పోచంపల్లి కొండయ్య, మాజీ వార్డు మెంబర్లు, పెద్దమడుర్ గ్రామ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు , నల్లకుంట తండా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతులను నిండా ముంచుతున్న దళారులు

-మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటు

-ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్

-నర్సంపేట వ్యవసాయ మార్కెట్ను సందర్శించిన ఎంసిపిఐ(యు) ప్రతినిధి బృందం

నర్సంపేట అక్టోబర్ 5 తెలంగాణ పత్రిక



రైతులు ఆరుగాలం కష్టించి పండించిన మొక్కజొన్నలను మధ్య దళారులు వ్యాపారులు మద్దతు ధర కన్న క్వింటాకు 500 రూపాయల తక్కువ ధర కొనుగోలు చేస్తూ దోచుకుంటున్నారని ప్రభుత్వం తక్షణమే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. ఎంసిపిఐ(యు), ఏఐకేఎఫ్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం నర్సంపేట వ్యవసాయ మార్కెట్ ను సందర్శించి మొక్కజొన్నలను అమ్మకానికి తీసుకువచ్చిన రైతుల ఇబ్బందులను ధరల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రైతాంగం ఆరుగాలం కష్టించి అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి ప్రకృతి వైపరిత్యాలను ఎదుర్కొని మొక్కజొన్నలను పండిస్తే ప్రభుత్వాలు సరైన మార్కెరు సౌకర్యం కల్పించకుండా దళారులకు వ్యాపారులకు వత్తాసు పలుకుతున్నదని ఈ క్రమంలో కనీస మద్దతు ధర క్వింటా 2400 రూపాయలకు అమ్మాల్సిన మొక్కజొన్నలు 1600 నుంచి 2100 దాటడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రాష్ట్రంలోనే మొదట దిగుబడి వచ్చే వరంగల్ జిల్లాలో ఇంతవరకు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం రైతులపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. అధిక వర్షాలతో దిగుబడి తగ్గి దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతాంగానికి పండిన మొక్కజొన్నలకైనా కనీస మద్దతు ధర కల్పించాల్సిన బాధ్యత పాలకులపై లేదా అని ప్రశ్నించారు. అలాగే మార్కెట్లో మొక్కజొన్నలు ఆరబోసుకొని వారాలు గడుస్తున్న కుంటి సాకులతో ధర తగ్గించడానికి కొనుగోలు జరగకపోవడం అన్యాయం అన్నారు. కనీసం మొక్కజొన్నలు డ్రై ని తగ్గించడానికి ఉపయోగించే డ్రైనర్స్ తెప్పించకపోవడం ఎంతవరకు సమంజసం అన్నాడు. ఇప్పటికైనా తక్షణమే రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని తక్షణమే కనీస మద్దతు ధర అమలు అయ్యే విధంగా మార్క్ఫెడ్ నాఫెడ్ లను రంగంలోకి దించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, మద్దతు ధర కంటే తక్కువ కొనుగోలు చేసే వ్యాపారులపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మార్కెట్లో రైతుల మొక్కజొన్నలకు రైతులకు తగిన విధమైన రక్షణ కల్పించే విధంగా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని కోరారు. లేకపోతే రైతుల్ని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజాసాహెబ్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి ఏఐకేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కేశెట్టి సదానందం కలకోట్ల యాదగిరి రాజేందర్ వీరన్న సురేష్ తదితరులతో పాటు రైతులు పాల్గొన్నారు.

# సీతారాంపురం, అనిశెట్టిపల్లి ఎంపీటీసీ అభ్యర్థిగా, వెలిశాల రమేష్

-క్రియాశీల రాజకీయాలలో అపారమైన అనుభవం కలిగిన వ్యక్తి, వెలిశాల

-సభ్యత్వ నమోదు కార్యక్రమములో కీలకపాత్ర పోషించిన, వెలిశాల, రమేష్

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 5 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం ఈ రోజు డిసిసి అధ్యక్షులు పొడేం వీరయ్య అధ్యక్షతన జరిగిన ముఖ్యకర్తల సమావేశంలో కొత్తగూడెం నియోజకవర్గం లో గల మండలాల వారిగా,జడ్పీటీసీ ,ఎంపీటీసీ,సర్పంచ్,వేడునంబర్స్ గా పోటీ చేసేవారి అప్లికేషన్స్ సేకరణలో భాగంగా ఈ రోజు సీనియర్ కాంగ్రెస్ నాయకులు,కొత్తగూడెం నియోజకవర్గ సీతారాంపురం అని శెట్టిపల్లి ఎంపీటీసీ అభ్యర్థిగా నిలబడటానికి కాను అప్లికేషన్ రాష్ట్ర అటవీ శాఖ కార్పొరేషన్ చైర్మెన్ మరియు డిసిసి అధ్యక్షులు పొడేం వీరయ్య కు అందజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమములో వెరిశాల మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎడవల్లి కృష్ణ నాయకత్వంలో 1999 లో కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది అనాడు నుండి కూడా ఇప్పటి వరకు పార్టీ కోసం అహర్నిశలు కృషి చేశానని,ఇప్పటి వరకు కూడా ఒక సామాన్య కార్యకర్తగా నే పార్టీలో కొనసాగుతున్న కానీ ఏనాడు కూడా ప్రజా ప్రతినిధిగా పోటీ లో పాల్గొన లేదు2000 ఉమ్మడి ఖమ్మం జిల్లా బీసీ సెల్ కన్వీనర్ గా ,2018 నుండి 2024 వరకు ఓబీసీ మండల అధ్యక్షులుగా ,సేవలందించాను,పిసిసి పిలుపు మేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమములో 45వేల సభ్యత్వాలు కొత్తగూడెం నియోజకవర్గం లో చేయడానికి రేయిబగళ్ళ కష్టపడి పనిచేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే అత్యధికంగా సభ్యత్వాలు చేయడంలో భాగస్వాముడినైనాను 2014 నుండి 2023 ఎన్నికల వరకు కూడా వీరోచితంగా పోరాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కీలకపాత్ర పోషించాను అనాడు బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను చేస్తున్న మోసాలు మాయమాటలు అరాచకాలను ఎండగడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి ఒక్క కార్యక్రమం లో పాల్గొంటూ కార్యకర్తలందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చాను అనేకమైన ధర్నాలు రస్ట రోకో లు చేయడం జరిగింది అనాడు బి ఆర్ ఎస్ ప్రభుత్వం పెట్టిన కేసులు ఇప్పటికీ నా మీద పది కేసులు ఉన్నాయి ఇప్పటికీ కూడా కోర్టుల చుట్టూ తిరుగుతూనే ఉన్న ఇన్ని జరిగిన కానీ కాంగ్రెస్ పార్టీకి విధేయులు గా ఉంటూ పార్టీ కి కట్టుబడి ఉన్నామని అధిష్టానం నన్ను గుర్తించి , లక్ష్మీదేవిపల్లి మండల, సీతారాంపురం, అనేశెట్టిపల్లి ఎంపిటిసి అభ్యర్థిగా టికెట్ నాకు అవకాశం కల్పించి ఇస్తే నా యొక్క గెలుపు అత్యధిక మెజార్టీ తో గెలుపొందుతానని వెలిశాల రమేష్, తెలిపారు ఈ కార్యక్రమములో , పిసిసి జనరల్ సెక్రెటరీ, నాగ సీతారాములు, మరో పిసిసి జనరల్ సెక్రెటరీ, మోతూ్కరి ధర్మరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కోనేరు చిన్ని( సత్యనారాయణ) తదితరులు పాల్గొన్నారు.

## రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డిని పరామర్శించిన

# బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు మానల మోహన్ రెడ్డి, ఎన్డీసీసీ బ్యాంకు అధ్యక్షులు రమేష్ రెడ్డి

ఉమ్మడి నిజామాబాద్ బ్యూరో, అక్టోబర్ 5, (తెలంగాణ పత్రిక)





నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్: రేకులపల్లి భూపతి రెడ్డి తల్లి లక్ష్మీ నర్సమ్మ మృతిపట్ల సానుభూతి తెలియజేస్తూ, బోధన్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు మానల మోహన్ రెడ్డి, ఎన్డీసీసీ బ్యాంకు అధ్యక్షులు కుంట రమేష్ రెడ్డి ఆదివారం నిజామాబాద్ రూరల్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భూపతి రెడ్డి ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు లక్ష్మీ నర్సమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎ ఏం సి చైర్మన్ ముప్పా గంగారెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

# సౌకర్యాల కోసం సిపిఎం డిమాండ్ చర్యలు తీసుకోకపోతే ఆందోళన

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 5 తెలంగాణ పత్రిక



డబుల్ బెడ్రూమ్ ఇండ్లలో నివసిస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పొంగిపొర్లుతున్న డ్రైనేజీలు, దుర్వాసన, దోమలతో ప్రజలు విషజ్వరాలకు గురవుతున్నారని సిపిఎం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని డబుల్ బెడ్రూమ్ కాలనీలను ఈరోజు పార్టీ నాయకులు పరిశీలించారు. ప్రతి బ్లాక్ను తిరిగి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. సిపిఎం నాయకులు నాయిని నరసింహారెడ్డి మాట్లాడుతూ దాదాపు 1,500 కుటుంబాలు రెండేళ్లుగా నివాసం ఉంటున్నప్పటికీ కనీస సౌకర్యాలు అందించడం లేదని విమర్శించారు. ప్రతి ఇంటికి సంవత్సరానికి రూ.2,500 పన్ను వసూలు చేస్తూ కూడా మున్సిపల్ అధికారులు ప్రజల అవసరాలను పట్టించుకోవడం లేదన్నారు. విద్యుత్ బకాయాలు ఉన్నాయనే పేరుతో ఎస్టిపి ప్లాంటుకు విద్యుత్ నిలిపివేయడంతో కాలనీల్లో డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయని, నీటి ఊటలతో సెల్లార్లు చెరువుల్లా మారిపోయాయని తెలిపారు. వీధిలైట్లు లేక చీకట్లో ప్రజలు భయంతో జీవిస్తున్నారని, తాగునీటి సమస్య కూడా తీవ్రమైందని చెప్పారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని, చెత్తను రోజూ తొలగించాలని, డ్రైనేజీ వ్యవస్థను సరిచేయాలని, దోమల నివారణ కార్యక్రమాలు చేపట్టాలని, వీధిలైట్లు ఏర్పాటు చేయాలని, బస్తీ దవాఖాన ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పాండురంగారెడ్డి, జిల్లా కమిటీ సభ్యురాలు నాయిని లలిత, సునీత, జార్జ్, రమణయ్యతో పాటు కాలనీ వాసులు రాజేష్, అస్లాం, జాకీర్, శంకర్, గౌస్, అబ్దుల్, అనీష్, ఎం.డి. జాంగీర్, ఫయాజ్, మమత, నూర్జహాన్, సుమలత తదితరులు పాల్గొన్నారు.

# గ్యార్వి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్



పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 5 తెలంగాణ పత్రిక

తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ముత్తంగి గ్రామ పరిధిలోగల మహమ్మద్ సుభాని దర్గాలలో ఏర్పాటు చేసిన గ్యార్వి ఉత్సవాలలో పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి.. చదర్ సమర్పించారు. అన్ని మతాల సారాంశం ఒక్కటేనని.. ప్రతి ఒక్కరూ పరమత సహనాన్ని పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఉపేందర్, సీనియర్ నాయకులు శ్రీనివాస్, మేరాజ్ ఖాన్, రామకృష్ణ, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# ఉమ్మడి రామచంద్రపురం తండా కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థిగా మాలోతు భీముడు నాయక్

మఠంపల్లి, అక్టోబర్ 5(తెలంగాణ పత్రిక)



సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం ఉమ్మడి రామచంద్రపురం ఎం పి టి సి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా సీనియర్ నాయకుడు రెండు పర్యాయాలు సర్పంచ్ గా పనిచేసిన మాలోతు భీముడు నాయక్ బరిలో దిగానున్నారు. ఈ విషయం షోషల్ మీడియా లో జోరుగా చక్కర్లు కొడుతోంది. అనునిత్యం ప్రజల్లో ఉంటూ, ప్రజా సమస్యలను తెలుసుకుంటూ, వాళ్ల సమస్యలు తన సమస్యగా భావిస్తూ, వాళ్ళ కుటుంబంలో సభ్యుడిగా, అధికారంలో ఉన్న, ప్రతిపక్షంలో ఉన్న ఎటువంటి కష్టకాలంలోనైనా ప్రజలకు అండగా ఉంటూ, వాళ్లకు అనేక సంవత్సరాలుగా ధైర్యం చెబుతూ ఉన్నాను. తన వంతు సహాయ సహకారాలు అందిస్తూన్నానని. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉమ్మడి రామచంద్రపురం గ్రామానికి ఎంపీటీసీగా అభ్యర్థిగా కృష్ణ తండా, భీమ్లా తండా, రామచంద్రపురం తండా, మట్టపల్లి గ్రామాలకు సేవలందించే అవకాశం తనకు ఇవ్వాలని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చాలావరకు ఒడిదుడుకులు ఎదుర్కొన్నాని.ప్రస్తుత ఎన్నికల్లో గెలిపిస్తే మీకు మరింత సేవలు చేసుకునే అవకాశం తనకు కలుగుతుందని ఆయన తెలిపారు.

# చాలమలశెట్టి నాగభూషణం రావు ను అభినందించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

-130 వ బాస్తాన్ మారతాన్ రేస్ కు అర్హత

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 5 ( తెలంగాణ పత్రిక )



74 ఏళ్ల వయసులో అమెరికాలోని బోస్టన్ లో జరగనున్న 130వ అంతర్జాతీయ బోస్టన్ మారథాన్ రేసుకు అర్హత సాధించిన మల్లాపూర్ వాస్తవ్యుడు చాలమలశెట్టి నాగభూషణం రావు ను అభినందించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ఈ సందర్భంగా నాగభూషణం ను శాలువతో సత్కరించారు, ఎమ్మెల్యే మాట్లాడుతూ 74 ఏళ్ల వయసులో కూడా అర్హత సాధించడం ధ్వారా యువతకు స్ఫూర్తినిచ్చారని, వారిని యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. అంతర్జాతీయ వేదికల పైన భారత దేశం తరపున మరిన్ని మారథాన్ రేసు పోటీల్లో పాల్గొని దేశానికి కీర్తి ప్రతిష్టలు తేవాలని అన్నారు ఈ కార్యక్రమంలో మహేందర్ రెడ్డి, చిగుళ్ల శ్రీనివాస్, తండా వాసుగౌడ్, కుంటి కృష్ణ, ధర్మారెడ్డి, అల్లాడి కృష్ణ యాదవ్, యాకుబ్ రెడ్డి, ఉస్మాన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



అక్టోబర్ 5 ( తెలంగాణ పత్రిక )

మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని ఎదూలాబాద్ లో జరిగిన కాలేరు సాయి బాబా మనవరాలి తొట్టెల కార్యక్రమంలో అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ గారితో కలిసి పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు.

# భారతీయ జనతా పార్టీ నుంచి ఆర్థిక సహాయం

తెలంగాణ పత్రిక



చారకొండ మండలం శిరుసనగండ్ల గ్రామంలో గ్యార లింగం గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇరోజు మరణించడం జరిగింది. వారికి వారి కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతి తెలుపుతూ వారి కుటుంబానికి అండగా శిరుసనగండ్ల భారతీయ జనతా పార్టీ తరుపున వారి కుటుంబసభ్యులకు 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అంద జేయడం జరిగింది. ఈకార్యక్రమంలో బీజేపీ చారకొండ మండల అధ్యక్షులు చెలమోని కృష్ణ . మండల ఉపాధ్యక్షులు కామోజీ శ్రీకాంత్. గ్రామ అధ్యక్షులు బండ్ల మల్లేష్. ఈర్లపల్లి పెద్దిరాజు. గ్యార లక్ష్మణ్. బతోజు శరత్. శ్రీను. మోహన్ . అంజి. గ్రామ నాయకులు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ నాయకులు షేక్ కరీం



(తెలంగాణ పత్రిక అక్టోబర్ 6 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

మండల పరిధిలోని జింకలగూడెం గ్రామానికి చెందిన గ్రేటర్ ఇన్నా చైర్మన్ సయ్యద్ ఇమామ్ సోదరుడు అయిన సయ్యద్ సిలార్ సాహెబ్ కుమారుడు అయిన సయ్యద్ జావిద్ రిసెప్షన్ కు వెళ్లి నూతన వధువరులకు శుభాకాంక్షలు తెలియజేసిన గ్రేటర్ ఇన్నా చైర్మన్ సయ్యద్ ఇమామ్ మండల కాంగ్రెస్ షేక్ కరీం సయ్యద్ మదార్ షేక్ అల్లా బక్షి సయ్యద్ మదర్ షేక్ నాగుల్ మీరా షేక్ నిషార్ సయ్యద్ అసిఫ్ షేక్ నజీర్ మాజీ సర్పంచ్ లింగన్న బానోత్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను పరామర్శించిన మాజీ ఎంపీపీ తక్కళ్లపెల్లి రవీందర్ రావు



నర్సంపేట అక్టోబర్ 5 తెలంగాణ పత్రిక

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాతృమూర్తి దొంతి కాంతమ్మ శనివారం అనారోగ్యంతో మరణించారు. హనుమకొండలోని ఆయన స్వగృహంలో భౌతికకాయాన్ని అభిమానుల సందర్శనార్థం ఉంచారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ తక్కళ్లపెల్లి రవీందర్ రావు ఎమ్మెల్యే మాధవరెడ్డి ఇంటికి చేరుకొని కాంతమ్మ భౌతికాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అతను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి మాతృ వియోగం బాధాకరమన్నారు.

## సోమవారం ప్రజావాణి కార్యక్రమం రద్దు

-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ జిల్లా అక్టోబర్ 5 తెలంగాణ పత్రిక



వరంగల్ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రకటన విడుదల చేశారు.జెడ్పిటిసి, ఎంపీటీసీ, స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరగదని కలెక్టర్ ప్రకటించారు.ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలు గమనించి సహకరించాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద కోరారు.

## ఎల్లారెడ్డిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు



ఉమ్మడి నిజామాబాద్ బ్యూరో, అక్టోబర్ 05, (తెలంగాణ పత్రిక)

ఎల్లారెడ్డి పట్టణంలో శనివారం సాయంత్రం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఎల్లారెడ్డి రెండవ ఎస్సై సుబ్రహ్మణ్య చారి ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు చేపట్టి ముగ్గురిని పట్టుకున్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన ఆ ముగ్గురిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై సుబ్రహ్మణ్య చారి మాట్లాడుతూ ప్రాణాలతో ఆడుకునే డ్రంక్ అండ్ డ్రైవ్ వంటి నిబంధనల ఉల్లంఘనను అస్సలు ఉపేక్షించం. ఎవరైనా నియమాలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఆయనతో పాటు పోలీస్ సిబ్బంది రమేష్, సంతోష్, అర్చన, స్వామి గౌడ్ పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని యువకుడు మృతి



లక్షెట్టిపేట, అక్టోబర్ 05, తెలంగాణ పత్రిక:

పట్టణంలోని క్లబ్ రోడ్డులోని లంబాడి తాండాకు చెందిన రాతోడ్ మణికంఠ అనే(20) యువకుడు ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేయనుకుని మరణించాడని ఎస్సై సురేష్ ఒక ప్రకటనలో ఆదివారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మృతుడు మంచిర్యాలలో ఐటిఐ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. గత పది రోజుల నుండి ఇంట్లో తల్లితండ్రులను బైక్ కోనివ్వమని వెంటపడుతున్నడు నిన్న సాయంత్రం కూడా బైక్ కొనియ్యాలని కోరగా తల్లితండ్రులు తర్వాత కొనిస్తామని చెప్పడంతో ఇంట్లోకి వెళ్లి ఆత్మహత్యకు పాల్పడ్డాడని మృతుని తండ్రి దారాసింగ్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## భారతీయ జనతా పార్టీలో చేరికలు,యువత చేరికలు పార్టీకి పట్టుకొమ్మలాంటిది

-ఓబీసీ మోర్చా,యువ మోర్చా నాయకులకు నియామక పత్రాలు అందజేసిన శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, అక్టోబర్ 05,(తెలంగాణ పత్రిక)





మసీదు బండ, కొండాపూర్ పార్టీ కార్యాలయంలో కూకట్ పల్లి, పాపిరెడ్డి నగర్ డివిజన్ నుండి డివిజన్ ట్రెజరర్ విజయ్ కుమార్ , బీజేవైఎం, నాయకులు వీరేష్ యాదవ్, ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్ ,అధ్యక్షులు బాలు యాదవ్,సమక్షంలో పలువురు యువకులు భారతీయ జనతా పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు నరేంద్ర మోడీ గారి నాయకత్వానికి ఆకర్షితులై, దేశ ,రాష్ట్ర అభివృద్ధికి భారతీయ జనతా పార్టీయే సరైనదని గమనించి యువకులు పెద్ద ఎత్తున పార్టీలో చేరినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞత తెలుపుతూ, దేశం కోసం, ధర్మం కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తున్న నరేంద్ర మోడీ గారి నాయకత్వాన్ని మనందరం బలపరిచి రేపు రానున్న రోజుల్లో నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగిరే విధంగా కష్టపడి పని చేయాలని సూచిస్తూ. నూతనంగా ఓబీసీ మోర్చా అధ్యక్షులుగా మురళి, యువమోర్చా అధ్యక్షులుగా రవి కుమార్, నియమితులైనందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని రవి కుమార్ యాదవ్, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ అధ్యక్షులు భూపాల్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్ , కవితా ,పవన్ పార్టీలో చేరిన వారు ప్రేమ్, కార్తీక్, హరీష్ శేఖర్, ప్రేమ్, శివ ,భాను, వంశీ ,యశ్వంత్, వినయ్ ,రాము చందు ,విక్కీ, సాయి ప్రణవ్, నవీన్. మొదలగు వారు పాల్గొన్నారు..

## లిటిల్ స్టార్ బేబీ స్టూడియో ను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే

-బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 5 ( తెలంగాణ పత్రిక )





సప్తగిరి హిల్స్ బోడుప్పల్ లో నూతనంగా ఏర్పాటు చేసిన లిటిల్ స్టార్ బేబి స్టూడియో నీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. వ్యాపార రంగంలో రాణించాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ చిలుక నగర్ మాజీ అధ్యక్షుడు పల్లె నర్సింగ్ రావు, ఈరెల్లి రవీందర్ రెడ్డి, జెల్లీ మోహన్ పిట్టల నరేష్ తిరుమలేశ్ రాజు నిర్వహకులు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్జాల్ లో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

-వేడుకల్లో పాల్గొన్న డోకూరి ప్రభాకర్ రెడ్డి దంపతులు...

తెలంగాణ పత్రిక, అక్టోబర్ 05 (కల్వకుర్తి)





తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో దసరా పర్వ దిన సందర్భంగా శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజులపాటు ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైన వేడుకలు సద్దుల బతుకమ్మతో బతుకమ్మ సంబరాలు ముగిశాయి గ్రామంలో మాత్రం ఎన్నో సంవత్సరాల నుండి సద్దుల బతుకమ్మ వేడుకలను దసరా ముగిసిన మరుసటి రోజు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతూ వస్తుంది. తీరా శుక్రవారం నిర్వహించవలసిన సద్దుల బతుకమ్మ వేడుకలు మరుసటి రోజుకు వాయిదా వేసి శనివారం బతుకమ్మ సంబరాలు నిర్వహించారు.సంబరాలకు ముఖ్య అతిథిగా తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి దంపతులు పాల్గొనడం జరిగిందిఈ సందర్భంగా బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించి దుర్గామాత సన్నిధికి బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి సునీత దంపతులు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపీటీసీలు జి శ్రీనివాస్ మూర్తి, అంబాజీ , మాజీ ఉపసర్పంచ్ లు బి నర్సింలు, ఎం ఎ.అజీజ్ మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, పి.అశోక్ బాబు వెంకటరెడ్డి , తిరుపతిరెడ్డి, చెన్నారెడ్డి, కృష్ణయ్య గౌడ్, అంజయ్య గౌడ్, నరేందర్ గౌడ్,ఎస్ విజయ్ కుమార్, ప్రకాష్ గౌడ్, రాజు, గోపాలకృష్ణ, రాజేందర్ రెడ్డి, చింతకాయల లక్ష్మణ్, లింగం యాదవ్,రాజు, పులిజాల విష్ణు,మల్లేష్, హరి ప్రసాద్ గౌడ్, ప్రసాద్ గౌడ్, రాఘవేందర్ గౌడ్, శేఖర్, పరంధాములు, తదితరులు ఉన్నారు .

## దేశ వ్యాప్తంగా ఓటు చోరీ పై రాహుల్ గాంధీ నాయకత్వంలో ఉద్యమం చేపట్టాం

- సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

కరీంనగర్ టౌన్,అక్టోబర్5(తెలంగాణ పత్రిక)



దేశ వ్యాప్తంగా నమోదు చేసుకున్న దొంగ ఓట్లతో బీజేపీ అధికారంలోకి వస్తుందని ఇప్పటికైనా కేంద్ర ఎన్నికల సంఘం కళ్లు తెరవాలని సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.ఇందిరా చౌక్ వద్ద కొత్త 64 వ డివిజన్ నుండి సంతకాల సేకరణ ప్రారంభించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా స్వామ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఓటు చోరీని అరికట్టడంలో అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ఈ నెల 17 తారీఖు లోపల అన్ని డివిజన్లలో డివిజన్ల అధ్యక్షులు ఇంచార్జులు సంతకాల సేకరణ చేయాలని ఈ సంతకాల సేకరణ కార్యక్రమంలో ముఖ్యనాయకులు పాల్గొంటారని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అయ్యేంతవరకు ఇలాంటి కుట్రలను తిప్పి కొడుతామని ఓటు చాలా విలువైనదని బీజేపీ ఓట్ల దొంగతనానికి పాల్పడుతోందని నరేందర్ రెడ్డి అన్నారు.డివిజన్ బాద్యుడు పెద్దిగారి తిరుపతి ఆధ్వర్యంలో 64 డివిజన్ కు సంబంధించిన పి.పద్మ,కోమలత, మనీషా,ఆరిఫ్,వెన్నెల,సోహెల్ శివాని తదితరులు పత్రాల పై సంతకాలు చేశారు.ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి రహ్మత్ హుస్సేన్,కొరివి అరుణ్ కుమార్,బోనాల శ్రీనివాస్,అబ్దుల్ రహేమాన్,అహ్మద్ అలీ,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,ఎండి చాంద్,దండి రవీందర్,కుర్ర పోచయ్య,నెల్లి నరేష్,యనమల మంజుల,షబానా మహమ్మద్,ముల్కల కవిత,ఊరడి లత,హసీన,జ్యోతి రెడ్డి,వంగల విద్యా సాగర్,సలీం,సుదర్శన్,నాగుల సతీష్,మాదాసు శ్రీనివాస్,బత్తిని చంద్రయ్య,మహమ్మద్ భారీ,షెహెన్న తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యత, స్నేహానికి ప్రతీకగా ఓనం వేడుకలు

-ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 5:




గాజులరామారం డివిజన్‌లోని పారడైజ్ ఫంక్షన్ హాల్‌లో మలయాలీస్ వెల్ఫేర్ సొసైటీ, జీడిమెట్ల ఆధ్వర్యంలో నిర్వహించిన 22వ ఓనమ్ సెలబ్రేషన్స్ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ "మనమందరం ఎక్కడ నివసించినా, మన పుట్టిన ప్రాంతాన్ని మరువకుండా అక్కడి సంస్కృతిని ఇక్కడ ప్రతిబింబించే ప్రయత్నం చేయడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. స్నేహం, ప్రేమ, ఐక్యత పరిమళం వెదజల్లే పండుగే ఓనం," అని అన్నారు. ఓనం పండుగ సామరస్యానికి, సాంస్కృతిక ఐక్యతకు నిదర్శనమని, ఇలాంటి వేడుకలు సమాజంలో ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మలయాలీస్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు కె.కె. పొన్నప్పన్, వైస్ ప్రెసిడెంట్ లాలూ కుట్టన్, జనరల్ సెక్రటరీ పి.కె. రమేష్, జాయింట్ సెక్రటరీ సునీల్ సూరారం, ట్రెజరర్ ఈ.ఎం. బైజు, అడ్వైజర్ విశ్వనాథన్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు సునీల్ షాపూర్ నగర్, బిజు, సి.ఎన్. రాజు, శిజు, ప్రదీప్, డానియల్, అలాగే ప్యాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సంజయ్, అడ్వకేట్ కమలాకర్, ప్రభాకర్, చిన్నా చౌదరి, తారా సింగ్, మహేష్, నవీన్, శివా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని పట్టించుకోని పార్టీలను ప్రజలు నమ్మరు - బీజేపీ







తెలంగాణ పత్రిక, మంచిర్యాల ఆర్సి అక్టోబర్ 05:

ఖానాపూర్ నియోజకవర్గంలోని జన్నారం మండల కేంద్రంలో శనివారం బీజేపీ మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అభివృద్ధిని విస్మరించిన పార్టీలకు ప్రజలు ఓటు వేయరని స్పష్టం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పై తీవ్ర విమర్శలు గత పదేళ్లుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ గ్రామాల అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, సర్పంచులకు రావలసిన నిధులను నిలిపివేయడం ద్వారా వారిని ఆత్మహత్యలకు పురికొల్పిందని రితేష్ రాథోడ్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా దొంగ హామీలతో అధికారం దక్కించుకొని, అభివృద్ధిని మరిచిపోయిందని ఆయన మండిపడ్డారు. ఈ రెండు పార్టీల నాయకులను ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఆయన పేర్కొన్నారు. బీజేపీతోనే గ్రామాలకు మంచి రోజులు కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పక్కా ప్రణాళికతో నిధులు మంజూరు చేస్తుందని, తద్వారా గ్రామాలకు మంచి రోజులు వస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జీఎస్టీ సంస్కరణలు సైతం పేద, మధ్యతరగతి ప్రజల అభ్యున్నతి కోసం ఉద్దేశించినవేనని గుర్తు చేశారు. ఈ సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షులు మధుసూదన్ రావు, ఇతర మండల నాయకులు, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్చార్జీలు, జిల్లా నాయకులు, మాజీ మండల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయం కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# జన్నారం స్థానిక ఎన్నికల్లో సీపీఎం పోటీ

-ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటం

జనం పవర్, మంచిర్యాల ఆర్సి , అక్టోబర్ 05:





స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఎం పోటీ చేయనుంది. ఈ ఎన్నికల్లో జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ పదవులకు అభ్యర్థులను నిలబెట్టనున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి సంకె రవి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కనికరపు అశోక్ తెలిపారు. జన్నారంలో ఎస్కే అబ్దుల్లా అధ్యక్షతన జరిగిన పార్టీ జనరల్ బాడీ సమావేశంలో వారు ఈ విషయాన్ని వెల్లడించారు. పోరాటాలే పునాది: గతంలో డబుల్ బెడ్రూమ్ ఇళ్లు, ఉపాధి హామీ పనులు, పోడు భూములకు హక్కు పత్రాలు, రోడ్లు, బ్రిడ్జిలు, రవాణా సౌకర్యం వంటి అనేక సమస్యల పరిష్కారం కోసం సీపీఎం పోరాటాలు చేసిందని నాయకులు గుర్తుచేశారు. యువతకు ఉపాధి కల్పించాలని, నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని కూడా తమ పార్టీ అనేక ఉద్యమాలు చేసిందన్నారు. ప్రజల పక్షాన సీపీఎం: అంతేకాకుండా, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ప్రజల కోసం హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించి మెడికల్ క్యాంపులు నిర్వహించడం, మెరుగైన వైద్యం కోసం ధర్నాలు చేయడం వంటి ప్రజాహిత కార్యక్రమాలను చేపట్టామని వారు పేర్కొన్నారు. నిత్యం ప్రజల సమస్యల కోసం పోరాడుతున్న తమ అభ్యర్థులను గెలిపించాలని మండల కమిటీ, జిల్లా కమిటీ ప్రజలకు విజ్ఞప్తి చేసింది. ఈ సమావేశంలో కొండ గొర్ల లింగన్న, కే.బుచ్చన్న, పోతు విజయ, ఒడిపెల్లి ప్రమీల, పర్ల కనకయ్య, ఆత్రం రాజు, అత్రం రవికుమార్, గుడ్ల రాజన్న, యశోద, అంబటి లక్ష్మన్, దాసండ్ల రాజన్న తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దౌర్జన్యానికి పాల్పడుతూ, అటవీ అధికారుల పై దాడి చేసిన కేసులలో ప్రధాన నిందితుడు అల్తాఫ్ పై పిడి యాక్ట్ నమోదు..

-ఇచ్చోడా పోలీస్ స్టేషన్ నందు 11 కేసులలో ప్రధాన పాత్ర.

-పదేపదే నేరాలకు పాల్పడుతున్న వారిపై నిఘా ఏర్పాటు, పీడీ యాక్ట్ నమోదు

-అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, మాదకద్రవ్యాలపై ప్రత్యేక నిఘా.

-ఇచ్చోడా సీఐ బండారి రాజు

తెలంగాణ పత్రిక- బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-అక్టోబర్ 05:-



బెదిరింపులకు పాల్పడుతూ, రైతుల స్థలాలను కబ్జా చేస్తూ, ప్రభుత్వ అధికారుల విధులను నిర్వర్తించకుండా వారిపై దాడులకు పాల్పడుతూ అక్రమాలకు పాల్పడుతున్న ఇచ్చోడ మండలం కేశవపట్నం గ్రామానికి చెందిన షేక్ అల్తాఫ్ అనే వ్యక్తి ఇచ్చోడ మండలంలోని పలు గ్రామాలలో రైతులను దౌర్జన్యానికి గురి చేస్తూ, అక్రమంగా భూములను రాయించుకుంటూ, అమాయకులను మోసం చేస్తూ, అటవీ అధికారులపై పోలీసు అధికారులపై దాడులకు పాల్పడుతూ ఇప్పటివరకు ఇచ్చోడ పోలీస్ స్టేషన్ నందు పదకొండు కేసులు నమోదు చేసినట్లు ఇచ్చోడ సీఐ బండారి రాజు తెలియజేశారు. నిందితుడు షేక్ అల్తాఫ్ ను ఆదివారం రోజు పిడి యాక్ట్ కేసులోచర్లపల్లి జైలుకు తరలించడం జరిగిందని తెలిపారు. ఇతనిపై దౌర్జన్యం కేసులు భూములను అక్రమంగా రాయించుకున్న కేసులు ఫారెస్ట్ అధికారులపై దాడి కేసులు ఇచ్చోడ పోలీస్ స్టేషన్ నందు ఇప్పటివరకు 11 నమోదు అయినట్లు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ చట్టాన్ని చేతిలోకి తీసుకొని ప్రభుత్వ అధికారులపై దాడులు చేసే ఇలా ఉసిగొలిపిన వ్యక్తులు దాడులకి పాల్పడిన వ్యక్తులపై కఠినంగా వ్యవహరిస్తూ చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. చట్టం దృష్టిలో ప్రతి ఒక్కరు సమయనమైన అని ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని తప్పు చేసిన వారికి జిల్లా పోలీసు యంత్రాంగం ఇలా పీడీ యాక్ట్ సైతం నమోదు చేయడానికి వెనకాడబోదని తెలిపారు. వ్యవస్థీకృత నేరాలకు పాల్పడే వారిపై రౌడీయిజం చేసే వారిపై, గంజాయి రవాణా, గంజాయితో వ్యాపారం, మాదకద్రవ్యాల వ్యాపారం మరియు ఆర్థిక నేరస్తులు వైట్ కలర్ నేరస్తులపై జిల్లా పోలీసు యంత్రాంగం నిఘా ఏర్పాటు చేసి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటూ అణిచివేయడం జరుగుతుందని తెలిపారు.

# పోలీస్ కళాబృందం వినూత్న ప్రచార పద్ధతులు

-పోలీస్ కమిషనర్ సాయి చైతన్య

ఉమ్మడి నిజామాబాద్ బ్యూరో, అక్టోబర్ 05, (తెలంగాణ పత్రిక)



జిల్లా ప్రజలను నిజామాబాద్ పోలీస్ కళాబృందం, మాదకద్రవ్యాల వైపు యువత మొగ్గుచూపకుండా చర్యలు, రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ నేరాల పట్ల అప్రమత్తం, మహిళల రక్షణకోసం కొత్త చట్టాలపై అవగాహణ, మార్చ్ నుండి సెప్టెంబర్ వరకు 117 అవగాహణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఒక నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య వెల్లడించారు. పోలీస్ సిబ్బంది కళాబృందముగా ఏర్పడి ప్రతీ పల్లెలో తీవ్రతరమైన సైబర్ నేరాలు, డ్రగ్స్ వినియోగం, మహిళల రక్షణ, ముఢనమ్మకాల పై అవగాహన కల్పిస్తూ, ప్రజలను కొంత మంది స్వార్థ పరులు వారి యొక్క బలహీనతను సొమ్ము చేసు కుంటునారన్న సమాచారం మేరకు ప్రజల మనస్సులో ఇంకా పటిష్టంగా ఉండటాన్ని దృష్టిలో పెట్టుకుని నిజామాబాద్ జిల్లా పోలీస్ శాఖ కళాబృందం వినూత్న ప్రచార పద్ధతులను చేపట్టిందన్నారు. నిజామాబాద్ పోలీస్ వ్యవస్థ ఒక పేరు" పోలీను కళా బృందం ఇందులో భాగంగా ప్రజల జీవితాలలో వెలుగు నింపుటకు స్వచ్ఛంద కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈ పోలీస్ కళాబృందం యొక్క ముఖ్య ఉద్దేశ్యం సమాజంలో " తప్పులు,నేరాలు జరుగకుండా ముందస్తుగా ప్రజలలో పాటలు మరియు నాటకాల రూపంలో చైతన్యం కలిగించడం అన్నారు. ఈ కళాబృందానికి అన్ని గ్రామాలలో ప్రదర్శన సమయంలో మంచి స్పందన వస్తుందని, ప్రజల లో చైతన్యం తీసుకొనిరావడం మాత్రమే మా ప్రధాన కర్తవ్యం అని ప్రధానంగా సామాజిక అంశాలు, చట్టాలు, హక్కులపై చాలా మందికి అవగాహాన కల్పించడం జరిగిందని వెల్లడించారు. ఈ కళా బృందానికి ఇంచార్జీగా రిజర్వు ఇన్స్పెక్టర్ (అడ్మిన్) శ్రీనివాస్, ఎ.ఆర్.ఎస్.శ్రీనివాస్, కానిస్టేబుళ్లు శేఖర్, విక్రమ్, మహిళా హోమ్ గార్డు సీత, అవుట్ సోర్స్ బాల రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ముఖ్య నాయకుల సమావేశం

కథలాపూర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 5

భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం తాండ్రియాల గ్రామంలో ముఖ్య నాయకులతో స్థానిక సంస్థల ఎన్నికల కొరకై సమావేశం ఏర్పాటు చేసి పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లి బీజేపీ అభ్యర్థిని గెలిపించుకోవాలని కోరడమైనది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మల్యాల మారుతి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి,సీనియర్ నాయకులు జెలందర్ రెడ్డి,మహేష్,ప్రతాప్ రెడ్డి,శంకర్,అంజయ్య,లక్ష్మణ్ పాల్గొన్నారు.



# హైద్రాబాద్ లో నిర్వహించిన పరుగు పందెంలో సత్తా చాటిన భిక్కనూర్ క్రీడాకారులు




భిక్నూర్, అక్టోబర్ 05 ( తెలంగాణ పత్రిక )

హైదరాబాద్ లో రోటరీ క్లబ్ వారు నిర్వహించిన పింక్ విక్టరీ రన్ 10 కి.మీ పరుగు పందెంలో భిక్కనూర్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ పరుగు పందెంలో నిరీక్షణ మొదటి బహుమతి, నందిని, భరత్ రాజ్ ద్వితీయ బహుమతి సాధించారు. జిల్లా వ్యాప్తంగానే కాకుండా రాజధాని స్థాయిలో కూడా మంచి ఫలితాలు సాధిస్తున్న కోచ్ భరత్ రాజ్ ని ప్రజలు అభినందనలు తెలిపారు. మా లాంటి క్రీడాకారులకి ప్రోత్సాహం అందిస్తే ఇంకా ఎంతో మంది క్రీడాకారులు ముందుకు వస్తారు అని రాజధాని లో ఇలాంటి విజయాలు సాధించడం చాలా సంతోషంగా ఉంది అని తెలిపారు.

# బీజేపీ మండలశాఖ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల సన్నాహక సమావేశం



భిక్నూర్, అక్టోబర్ 05 ( తెలంగాణ పత్రిక )

భిక్కనూర్ బీజేపీ మండల అధ్యక్షుడు ఉప్పరి రమేష్ ఆధ్వర్యంలో మండల నాయకులకు మరియు జిల్లా నాయకులు గ్రామ అధ్యక్షులకు బూత్ అధ్యక్షులకు కార్యకర్తలతో స్థానిక సంస్థల ఎన్నికలలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది రాబోయే (జడ్పీటీసీ , ఎంపీటీసీ, సర్పంచ్ వార్డు మెంబర్) బిజెపి అభ్యర్థుల పూర్తి స్థాయి పూర్తిస్థాయిలో పోటీ చేసి అధిక సంఖ్యలో గెలుపే లక్ష్యంగా గ్రామాలలో బిజెపి అభ్యర్థులను గెలిపించుకోవడం కోసం కామారెడ్డి ఎమ్మెల్యే శ్రీ కాటేపల్లి వెంకటరమణ రెడ్డి గారి ఆదేశాలనుసారం ఆదివారం భిక్కనూర్ పట్టణంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్ లో సమావేశంలో గ్రామస్థాయిలో బిజెపి పార్టీ ప్రజలకు అందిస్తున్న పథకాలను ప్రజలలో పూర్తిస్థాయిలో విస్తరింప చేయాలని అలాగే మరో మారు కామారెడ్డిలో బిజెపి విజయ శంఖారావం పూరించాలని గ్రామ అధ్యక్షులకు మరియు మండల స్థాయి నాయకులకు చర్చించుకోవడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా భిక్కనూర్ మండలం ఇంచార్జ్ శ్రీధర్ మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి తిరుమలేష్ పొన్నాల రంజిత్ రెడ్డి గారు అలాగే కార్యకర్తలు, గ్రామ అధ్యక్షులు, మండల కమిటీ నాయకులు, జిల్లా నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తోట మాణిక్యమ్మకు నివాళులర్పించిన మంత్రి తుమ్మల



ఏన్కూర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 05:

మండల పరిధిలోని నాచారం గ్రామానికి చెందిన తోట మాణిక్యమ్మ ఇటీవల మృతి చెందడం జరిగింది. ఆదివారం మాణిక్యం దిశ దిన కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ నాగేశ్వరరావు మాణిక్యమ్మ చిత్రపటానికి పూలమాలవేసి మంత్రి తుమ్మల నివాళులర్పించారు. మాణిక్యమ్మ భర్త, తోట వెంకటేశ్వరరావు గతంలో మృతి చెందడం జరిగింది దివంగత తోట వెంకటేశ్వరరావు కుటుంబంతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు మంచి సంబంధాలు ఉన్నాయి. తోట వెంకటేశ్వరరావు, మాణిక్యమ్మ దంపతులు ఇద్దరు మృతి చెందటం తనను ఎంతో కలిచివేసిందని మంత్రి తుమ్మల అన్నారు. అనంతరం మాణిక్యమ్మ కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, గుత్తా వెంకటేశ్వరరావు, మేడ ధర్మారావు, శోభన్ నాయక్, తదితరులు ఉన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్


## ఉప్పల్ మినీ శిల్పారామం లో సాంస్కృతిక కార్యక్రమాలు

-సారీస్ ఆఫ్ ఇండియా ఎగ్జిబిషన్

-అలరించిన భరతనాట్యం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ అక్టోబర్ 5 ( తెలంగాణ పత్రిక )

ఉప్పల్ మినీ శిల్పారామం లో సారీస్ అఫ్ ఇండియా ఎక్సహిబిషన్ సందర్బంగా ఆదివారం సముద్రాల మాధవి రామానుజం శిష్య బృందం భరతనాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. పుష్పాంజలి అలరింపు మూషిక వాహన శివస్తుతి అన్నమాచార్య కీర్తన, మురుగన్, నవరసహీల, జతిస్వరం, భైరవి శతకం, ఆధ్యాత్మ రామాయణ కీర్తన, అర్ధనారీశ్వర స్తోత్రం అంశాలను అడవిత, అక్షయ, చిన్మయి, అనన్య, జ్యోతి నిహిత, నిత్యా, సుముఖి, హాన్వి, వర్షిణి, యశస్వినీ, తన్మయి, సంజన, ఆఘ్న్యా,హంసిని,స్వాతి రితిక, యాత్విక, సాత్విక, మొదలైనవారు ప్రదర్శించి మెప్పించారు.

## మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న

-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ ,చైర్మన్ పసుపులేటి వీరబాబు



కొత్తగూడెం ఆర్సి అక్టోబర్ 5 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం నియోజకవర్గం లో, పేద ప్రజలకు 24 గం,అందుబాటులో ఉండే,హాస్పిటల్ ఈ సందర్భంగా గ్రంధాలయ చైర్మన్ వీరబాబు, మాట్లాడుతూ పేద ప్రజలకు మరియు జిల్లా ప్రజలకు హాస్పటల్ ఎంతగానో ఉపయోగపడుతుందని. తక్కువ ఖర్చుతో వైద్యులు మంచి వైద్యం అందిస్తారని మాట్లాడుతూ అలాగే మంచిగా హాస్పిటల్ నడవాలని కోరుకుంటున్నామని తెలియజేశారు.

## కామారెడ్డి జిల్లాలో భారీ వర్షం

కామారెడ్డి, అక్టోబర్ 5,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలో ఆదివారం ఉదయం నుండి భారీ వర్షం కురుస్తోంది. ఒక్కసారిగా వాతావరణం చల్లగా మారిపోయింది. ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది కామారెడ్డి, మాచారెడ్డి, భిక్కనూరు, తాడ్వాయి మండలాల్లోని పలు గ్రామాల్లో భారీగా వర్షం పడుతోంది. కామారెడ్డి పట్టణంలో రోడ్లన్నీ జలమయం అయ్యాయి. డ్రెయినేజీల నుంచి వచ్చిన నీరంతా ప్రధాన రహదారులపై చేరింది. రైల్వే కమాన్, స్టేషన్ రోడ్, సిరిసిల్ల రోడ్డు, నిజాంసాగర్ చౌరస్తా, అశోక్ నగర్ కాలనీ కలెక్టరేట్ వెళ్లే రహదారులు నీటితో నిండిపోయాయి. జిల్లాలో చేతికొచ్చిన వరి పంటను కోయడానికి రైతులు సిద్ధమయ్యారు. కొన్నిచోట్ల కొనుగోలు కేంద్రాలు కూడా ప్రారంభిస్తున్నారు. ఈ క్రమంలో వర్షం పడటంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంటను కోయడానికి రైతులు ఆలోచించాల్సిన పరిస్థితి నెలకొంది. పంట కోస్తే ధాన్యం తడిసిపోయే అవకాశాలు ఉన్నాయి. కోయకుండా వదిలేస్తే వర్షానికి పంట నేలవాలడంతో పాటు గింజలు రాలిపోయే అవకాశం ఉంది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

## ఘనంగా కాకా జయంతి ఉత్సవాలు

మంచిర్యాల, తెలంగాణ పత్రిక,అక్టోబర్ 5:




శ్రీరాంపూర్ ఏరియా, నస్పూర్ పట్టణంలో కాకా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం కాక అబిమాని, వివేక్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు, సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా బిసీ సేల్ సెక్రటరీ బరపటి మారుతి ఆధ్వర్యంలో కాకా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీరాంపూర్ ఏరియా ఓసీపీ ప్రాంగణంలో వివిధ యూనియన్ నాయకులు, కార్మికులు జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. శ్రీరాంపూర్ లోని సాయి అందుల దృష్టి పాఠశాలలో కేక్ కట్ చేసి విద్యార్థులకు పండ్లు పంపిణి చేశారు. అనంతరం సీసీసీ కార్నర్ వద్ద అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కాకా సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమలలో మంచిర్యాల జిల్లా యుత్ కాంగ్రెస్ సెక్రటరీ తోకల సురేష్ యాదవ్, ఇండ్ల కిరణ్, కుక్క తిరుపతి, లక్ష్మణ్, ప్రవీణ్, మహేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీటిసి బరిలో ఇండిపెండెంట్ గా పోటీచేయనున్న కోడెల జ్యోతి

మంగపేట,అక్టోబర్ 05(తెలంగాణ పత్రిక)





ములుగు జిల్లా మంగపేట మండలం జనరల్ మహిళ జడ్పీటీసీ స్థానం లో రాజకీయ పార్టీల నాయకులు నేను అంటే నేను అనే పోటా పోటీగా ఉన్నారు మంగపేట మండలంలో నర్సాపూర్ బోర్ గ్రామం నుండి జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కోడెల నరేష్ సతీమణినీ కోడెల జ్యోతి ఇండిపెండెంట్ గా బరిలో దింపడానికి సిదాం అవుతున్న యూత్ నాయకులు ప్రజా సేవకుడు ప్రజలకు అందుబాటులో ఉంట్టాడు ప్రజల సమస్యలాగురించి మాట్లాడుతాడు ప్రజలే నాకు ముఖ్యం ప్రజలకు ఏ చిన్న ఆపద వచ్చిన సమస్య వచ్చిన సహకారం గా ముందుంటున్నారు ఇలాంటి వ్యక్తినీ నిలపెట్టుకొని అందరం కలసి గెలిపించుకుందాం అని ఆలోచనలో చూస్తున్నారు మంగపేట మండల యువత జడ్పీటీసీకి పోటీ చేసే అవకాశాలు కనిపిస్తున్నవి ప్రజల నుండి వినికిడి వినిపిస్తుంది ప్రజాసంఘాల నాయకులు మంగపేట ప్రజలు మాట్లాడుకోవడం తెలుపుతున్నారు నరేష్ మండలం లో ఏ సమస్య వచ్చిన మన సమస్యలు తీరుస్తాడు ప్రజలకోసమే ప్రజల సమస్యలకోసమే పని చేస్తాడు ఇలాంటి వాళ్ళను మనం జడ్పీటీసీ గా నిలపెట్టుకొని గెలిపించుకుంటే మంచిది అని ప్రజలనుండి వినికిడి వినిపిస్తుంది అని ప్రజలలో అలజడ కనిపిస్తుంది

## ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా జిన్నారంలో ఘన ర్యాలీ

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 5 తెలంగాణ పత్రిక



రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) స్థాపనకు 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆదివారం జిన్నారం మున్సిపల్ కేంద్రంలో ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో స్వయంసేవకులు పాల్గొని దేశభక్తి నినాదాలతో ఊరేగారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న శతాబ్ది ఉత్సవాల భాగంగా జిన్నారంలో కూడా ఆర్ఎస్ఎస్ స్వయంసేవకులు తెల్ల చొక్కాలు, ఖాకీ ప్యాంట్లు ధరించి మున్సిపల్ కార్యాలయం వద్ద నుంచి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం పట్టణంలోని ప్రధాన వీధులు, బస్టాండ్, మార్కెట్ ప్రాంతాల గుండా ఊరేగి తిరిగి కేంద్ర స్థలానికి చేరుకున్నారు. ర్యాలీలో పాల్గొన్న స్వయంసేవకులు దేశ సేవ, సమాజ సుస్థిరత, సాంస్కృతిక విలువల పరిరక్షణకు సంబంధించిన నినాదాలు చేశారు. పౌరులు పెద్ద ఎత్తున వీధుల పక్కన నిలబడి ర్యాలీని వీక్షించారు.జిన్నారం పరిధిలోని వివిధ శిఖా కేంద్రాల నుండి స్వయంసేవకులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతం కావడానికి స్థానిక నేతలు, ప్రముఖులు, పౌరసేవకులు సహకరించారు.

## భారీ వర్షాలు కురుస్తున్నందున అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

-కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి, అక్టోబర్ 5,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నందున జిల్లాలోని ప్రజలు అప్రమత్తంగా ఉండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సూచించారు. జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నందున ఈమధ్య జిల్లాలో అధిక వర్షాల వలన కలిగిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికారులు క్షేత్రస్థాయిలో చురుగ్గా వ్యవహరించి ముంపునకు గురయ్యే ప్రాంతాలు, అధికంగా ఓవర్ ఫ్లో అయ్యే ప్రాజెక్టులు, చెరువులు, ప్రమాదకరంగా ప్రవహించే వాగులు, వంకలు, తడిచిపోయిన పాత ఇండ్లు, భవనాలు, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలు తదితర అన్ని ప్రాంతాలను గుర్తించి ముందస్తుగా ప్రజలను అప్రమత్తం చేసి జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూడాలని, అదేవిధంగా గ్రామాలు, మండలాలు మరియు మున్సిపాలిటీల వారిగా ఎప్పటికప్పుడు పరిస్థితులను జిల్లా స్థాయిలో తెలియజేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని, చేపలు పట్టుటకు, పశువులు, గొర్రెలను నీటి వనరుల వద్దకు వెళ్ళరాదని ప్రభుత్వ అధికారుల సూచనలను పాటిస్తూ ఎలాంటి అత్యవసర పరిస్థితి ఎదురైనా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 08468- 220069కు సమాచారం అందించి జిల్లా అధికార యంత్రాంగానికి సహకరించాలని సూచించారు.

## పాత పాల్వంచలో ఘనంగా అమ్మవారి నిమజ్జన ఊరేగింపు లో పాల్గొన్న

-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 5 (తెలంగాణ పత్రిక)





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, శ్రీదేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పాత పాల్వంచ గడియ కట్టలో మైసమ్మ తల్లి దేవాలయం,ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అమ్మవారిని,నిమజ్జనం, కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఆదివారం పాత పాల్వంచలోని వీధులలో,అమ్మవారిని, ఊరేగించారు.ఆలయ పూజారి,పురాణం పవన్ శాస్త్రి, ఆధ్వర్యంలో పూజలు నిర్వహించిన అనంతరం ఊరేగింపుగా నిమర్జనానికి భద్రాచలం తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమాల్లో,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఉత్సవాలు ఘనంగా నిర్వహించిన కమిటీ సభ్యులు అభినందనీయులు- కొత్వాల, పాత పాల్వంచ,గడియ కట్టలోని,మైసమ్మ తల్లి ప్రాంగణంలో,శ్రీదేవి శరన్నవరాత్రి, పూజలు ఘనంగా నిర్వహించారని దీనికి కమిటీ సభ్యులు అభినందనీయులని,కొత్వాల, అన్నారు.ఈ సందర్భంగా కొత్వాల, వారిని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులు మసనం శరత్, వంగా రమేష్,కోసూరి కిరణ్ కుమార్,రౌతు మల్లేష్, కరుకుల సతీష్,మణికంఠ,పాశం నాసరయ్య ,ముత్యాల కోటేశ్వరరావు,లక్ష్మణ్,బర్ల అన్వేష్, లింగయ్య,శంకర్ రెడ్డి,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ సేవల సవరించిన ఛార్జీల వివరాలు ప్రతి కేంద్రంలో స్పష్టంగా ప్రదర్శించాలి

-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 5 (తెలంగాణ పత్రిక)




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,కలెక్టరేట్ :- భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ ( యు ఐ డి ఎ ఐ) ఆధార్ సేవలపై సవరించిన కొత్త రుసుములు 2025 అక్టోబర్ 1వ తేదీ నుండి దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చాయని అన్నారు. ప్రజలకు ఈ మార్పులపై పూర్తి అవగాహన కల్పించే విధంగా అన్ని ఆధార్ సేవా కేంద్రాల్లో కొత్త రుసుముల వివరాలను స్పష్టంగా ప్రదర్శించాలనీ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటన తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బయోమెట్రిక్ అప్డేట్ (ఫింగర్ప్రింట్, ఐరిస్, ఫోటో) కోసం రేట్లు ఇలా ఉన్నాయి: 5–7 ఏళ్ళ పిల్లలకు ఒకసారి అప్డేట్ చేయడం ఫ్రీ, 15–17 ఏళ్ళ పిల్లల కోసం ఒకసారి ఫ్రీ. మిగతా సందర్భాల్లో రూ,125 వసూలు అవుతుంది.డెమోగ్రాఫిక్ అప్డేట్ అంటే పేరు, లింగం, జన్మతేదీ, చిరునామా, మొబైల్, ఇమెయిల్ వంటి వివరాలను మార్చడం. బయోమెట్రిక్ అప్డేట్ తో పాటు చేస్తే ఫ్రీ, వేరుగా చేస్తే రూ,75 వసూలు. డాక్యుమెంట్ అప్డేట్ అంటే ఐడి,, చిరునామా డాక్యుమెంట్స్ సమర్పించడం. మై ఆధార్ పోర్టల్ ద్వారా చేస్తే ఫ్రీ, ఎన్రోల్మెంట్ సెంటర్ ద్వారా చేస్తే రూ,75 వసూలు. హోమ్ ఎన్రోల్మెంట్ సర్వీస్ కోసం ఫీజు రూ,700. ఒకే చిరునామాకు బహుళ మంది తీసుకుంటే మొదటి వ్యక్తికి రూ,700, మిగతా వ్యక్తులకి రూ,350 చార్జ్. ఆధార్ డౌన్లోడ్ చేసి ముద్రించుకోవడానికి రూ.40 చెల్లించవలసి ఉంటుంది అని అన్నారు.జిల్లా ప్రజలు ఆధార్ సంబంధిత సేవల కోసం కేవలం అధికారిక ఆధార్ సేవా కేంద్రాలు లేదా గుర్తింపు పొందిన సెంటర్లను మాత్రమే వినియోగించాలనీ, ప్రజల్లో ఏ విధమైన అపోహాలు లేకుండా సవరించిన రుసుములపై విస్తృత ప్రచారం చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# నీట్‌లో ఉత్తమ ర్యాంకు సాధించిన విద్యార్థిని తేజస్వినికి ఘన సత్కారం

తెలంగాణ పత్రిక, మంచిర్యాల ఆర్సి, అక్టోబర్ 05:

జాతీయస్థాయి నీట్ ( ఎన్ ఈ ఈ టి ) పరీక్షలో ఉత్తీర్ణత సాధించి, ఎంబీబీఎస్ సీటు పొందిన జన్నారం మండలం మురిమడుగు గ్రామానికి చెందిన విద్యార్థిని బోర్లకుంట తేజస్వినిని నేతకాని విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఎస్సీటీ ( ఎస్ సి టి ) సంస్థ చైర్మన్ సాయిని ప్రసాద్ నేత ఘనంగా సత్కరించారు. ప్రసాద్ నేత అభినందనలు: ఈ సందర్భంగా ప్రసాద్ నేత మాట్లాడుతూ, తేజస్విని జాతీయస్థాయిలో ఉత్తమ ర్యాంకు సాధించి, హైదరాబాద్‌లోని కామినేని వైద్య కళాశాలలో అడ్మిషన్ పొందడం అభినందనీయమని కొనియాడారు. తేజస్విని తండ్రి పోషలింగు, ఆమె



కుటుంబ సభ్యుల ప్రోత్సాహం వల్లనే ఈ విజయం సాధ్యమైందని, ఇది అందరికీ గర్వకారణమని తెలిపారు. తేజస్విని విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని మురిమడుగు గ్రామ విద్యార్థులు ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. పిల్లలు ఉన్నత విజయాలు సాధించినప్పుడు తల్లిదండ్రులు ఎంతగానో సంతోషిస్తారని ఆయన పేర్కొన్నారు. సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నవారు: ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ బోర్లకుంట ప్రభుదాస్, గ్రామ పెద్దలు కమలాకర్ రావు, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షులు తుంగూరి గోపాల్, మాజీ ఎంపీటీసీ జాడి జగన్, ఉపాధ్యాయులు రత్నం, తులసిపతి, జాడి రాజలింగు, తుంగూరి వెంకటరాజం, మండల నాయకులు బోర్లకుంట రాజు, వెంకట్, జునుగురి మల్లయ్య, రాజలింగు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలిలు అన్నిరంగాలలో అభివృద్ధి చెందాలి

తెలంగాణ పత్రిక అక్టోబర్ 5 దండేపల్లి

దండేపల్లి పద్మశాలిలు అన్నిరంగాలలో అభివృద్ధిచెందాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గాదాసు బాపు అన్నారు. ఆదివారం దండేపల్లి మండల కేంద్రంలో పద్మ శాలి భవనంలో ప్రసంగించారు. నూతనంగా ఎన్నుకోబడిన మండల కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొని నూతన మండల కమిటీని ప్రమాణ శ్రీకారం చేయించారు. ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలన్నారు. అప్పుడే మన పద్మశాలిలకు తగిన గుర్తింపు లభిస్తుంది అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పిటిసిగా, ఎంపీటీసీగా,



సర్పంచులుగా, వార్డు సభ్యులుగా పోటీచేసి రాజకీయంగా రాణించే దిశగా కృషి చేయాలన్నారు. పద్మశాలి రాజకీయంగా ఎదుగుతే నే సమాజంలో తగిన గుర్తింపు ఉంటుందన్నారు. పద్మశాలి ఐక్యతగా ఉండి వారి సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేయాలన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన మండల కమిటీ సభ్యులందరినీ శాలువులతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర జిల్లా నాయకులు నాగరాజు, వీరస్వామి, కుటుంబరావు, మండల అధ్యక్ష కార్యదర్శులు వంగ శంకరయ్య, ఎనగందుల సత్యం, గౌరవ అధ్యక్షులు ఎనగందుల చిన్న దుబ్బయ్య, ఉపాధ్యక్షులు శంకరయ్య, కోశాధికారి కిషన్, కార్యదర్శులు చిలుకన్న, శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి శంకర్, సలహాదారులు, పట్టణ మహిళా సంఘం సభ్యులు, మండలంలోని వివిధ గ్రామాల పద్మశాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బోయినిపల్లిలో ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలన్నింటిలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం



**-మేడిపల్లి సత్యం నాయకత్వంలో గెలుపే లక్ష్యం**

**-మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి ఆధ్వర్యంలో దరఖాస్తులు స్వీకరణ**

సిరిసిల్ల ప్రతినిధి,అక్టోబర్ 5 , తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలంలోని 11 ఎంపీటీసీ స్థానాలు మరియు జడ్పీటీసీ స్థానంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని జిల్లా, మండల స్థాయి కాంగ్రెస్ నాయకులు ధీమా వ్యక్తం చేశారు.చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నాయకత్వంలో మండలంలోని అన్ని స్థానాలలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ముదిగంటి సురేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి మాట్లాడుతూ, "బోయిన్‌పల్లి అభివృద్ధికి మేడిపల్లి సత్యం నిబద్ధతతో పనిచేస్తున్నారు. రూ.5 కోట్లతో 23 గ్రామాలలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించబడ్డాయి. ప్రజలకు ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించే నాయకుడిగా ఆయన నిలుస్తున్నారు," అని అన్నారు.



తెలంగాణలో గతంలో బీఆర్ఎస్ పాలనలో ప్రజలు ఎన్నో కష్టాలు పడినప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వానంతరం ప్రజలకు న్యాయం జరుగుతోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు అవుతున్నాయని పేర్కొన్నారు. ఉచిత బస్సు, ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత కరెంట్, రూ.500కే గ్యాస్ సిలిండర్, సన్నబియ్యం, రైతు రుణమాఫీ, తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రైతు భరోసా లాంటి పథకాలతో ప్రభుత్వం రైతులను, పేదలను ఆదుకుంటోందన్నారు. బోయిన్‌పల్లి మండల కేంద్రంలోని చిన్నాడి రాధమ్మ ఫంక్షన్ హాల్‌లో జరిగిన సమావేశంలో ఎంపీటీసీ స్థానాలకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఇప్పటివరకు మొత్తం 60 దరఖాస్తులు వచ్చాయని, మరో రెండు రోజులపాటు దరఖాస్తులను స్వీకరించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, ముదిగంటి సురేందర్ రెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కూస రవీందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఏల్లేష్, వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, సెస్ డైరెక్టర్ కొట్టేపల్లి సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీం రెడ్డి మహేశ్వర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కౌడగాని వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు జంగం అంజయ్య, ఏనుగుల కనకయ్య, సంబ లచ్చయ్య, సువీన్ యాదవ్, నరేష్, వెంకటేష్, రాజిరెడ్డి, తిరుపతిరెడ్డి, మెరుపుల మహేష్, భరత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మాల మహానాడు ఆధ్వర్యంలో గడ్డం వెంకటస్వామి ( కాక) 96వ జయంతి కార్యక్రమం

భద్రాచలం టౌన్/ద(తెలంగాణ పత్రిక అక్టోబర్ 6 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

మాల మహానాడు ఆధ్వర్యంలో గడ్డం వెంకటస్వామి( కాక) 96వ జయంతి కార్యక్రమాన్ని స్థానిక భద్రాచలంలోని సరోజ వృద్ధాశ్రమం వికలాంగుల ఆశ్రమంలో నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాల మహానాడు జిల్లా జనరల్ సెక్రెటరీ అల్లాడి పౌల్ రాజ్, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంఛార్జి దామల సత్యం లు పాల్గొని అనంతరం వారు కేక్ కట్ చేసి కాక జయంతి శుభాకాంక్షలు తెలియజేసినారు, అనంతరం జరిగిన కార్యక్రమంలో వృద్ధులకు వికలాంగులకు పళ్ళు బ్రెడ్డు పంచినారు, అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ...కాకా యొక్క సేవలను కొనియాడారు, కాక హైదరాబాద్ నగరం లో లక్షల గుడిసెలు వేయించి



గుడిసెల వెంకటస్వామి అని పేరు తెచ్చుకున్నారని ,కొనియాడారు, కాక కాంగ్రెస్ పార్టీలో అనేక పదవులను ఉంది కాంగ్రెస్ పార్టీలో లేబర్ మినిస్టర్గా కార్మికులకు అనేక రైతులను కల్పించిన ఘనత కాకదని వారు కొనియాడారు, ఇప్పుడు వారి తనయుడు వివేక్ కూడా కార్మికులకు రాయితీలు కార్మికుల యొక్క హక్కులను కల్పించాలని ఈ సందర్భంగా వారు తెలియజేసినారు, రాబోయే కాలంలో కాక వారసులుగా వివేక్ ,వినోద్, వారి తనయుడు వంశీ, వారు కూడా మాలల యొక్క ఉన్నతికి తోడ్పడుతూ ఈ రాష్ట్రంలో మాలలకు జరుగుతున్న అన్యాయాన్ని అడ్డుకునే విధంగా రాబోయే రోజుల్లో తగిన చర్యలు తీసుకోవడానికి తగిన కార్యక్రమాలు నిర్వహించటానికి వారు ముందు ఉంటారని ఎల్లవేళల్లో జాతికి మేమున్నామంటూ మాలలకు భరోసా ఇస్తూ తెలంగాణ రాష్ట్రంలో మాలల ఉనికిని మాలల హక్కులను కాపాడటానికి మేము ముందు వరుసలో ఉంటాం అంటూ వారి యొక్క ఆలోచనలు తెలియజేస్తాడు, ఈ కార్యక్రమంలో మహానాడు నాయకులు అల్లాడి పౌల్ రాజ్, దామాల సత్యం, బుయ్యన వీరబాబు , దేగల శివ, జయరాజు, శాంతిరాజ్, పుట్టి రవి, చీకటి దసింబాద్ మరియు ఆశ్రమం నిర్వాహకులు వృద్ధులు వికలాంగులు తదితరులు పాల్గొన్నారు,

## సబ్ ఇన్స్పెక్టర్ నీ కలిసిన సంగెం మండల కాంగ్రెస్ నాయకులు

పరకాల నియోజకవర్గం అక్టోబర్ 5 తెలంగాణ పత్రిక

సంగెం పోలీసు స్టేషన్ కి నూతనంగా వచ్చిన ఎస్సై వంశీకృష్ణ ని సంగెం మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ కార్యక్రమంలో సంగం మండల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమిడి అంజన్ రావు , గుమ్మడి హరిబాబు, దండ నరేష్ , లోహిత గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగినేని అమృత రావు , రొడ్డ కృష్ణ సంగం మండల ఎస్సై ని కలవడం జరిగింది.




## పచ్చ పెన్ను పెద్ద మనిషికి పదవి విరమణ శుభాకాంక్షలు



మందమర్రి టౌన్ అక్టోబర్ 5 (తెలంగాణ పత్రిక)

మందమర్రి మదిలో చెరగని సంతకం పోషన్న అలియాస్ ఇంజినీర్ పోషం, మన పోషం, మా పోషం, చాయ్ పోషం, జాగాటి పోషం. కర్ణాటక రాష్ట్రంలో 42 సంవత్సరాలుగా అందరికి అందుబాటులో ఉండే డాక్టర్ శంకర గౌడ 5 రూపాయల వైద్యుడిగా ప్రసిద్ధి చెందినట్లు మా మందమర్రి ప్రజల హృదయాల్లో చెరగని సంతకం చేసిన పెద్దయిన గెజిటెడ్ అధికారి పోషన్న అంటే తెలియని వ్యక్తులు ఉండరు. జిల్లా కేంద్రం మొదలు మారుమూల గ్రామాల్లో ఉండే ప్రజల అవసరాలను తీర్చుతు గెజిటెడ్ సంతకం అవసరమైన వారి కోసం తనే నేరుగా వెళ్లి కాగితాల పై సంతకం చేస్తూ విద్యార్థులు బాగా చదువుకోవాలని, ఉద్యోగం సాధించిన వారు బాధ్యతతో విధులు నిర్వహిస్తూ సమాజానికి సేవ చేయాలని పిలుపునిచ్చే పోషన్న ఉద్యోగ విరమణ సందర్భంగా ఈ రోజు.

## భువన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి సిఐటియు



సంగారెడ్డి అక్టోబర్ 05 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....

సంగారెడ్డి లోని సుందరయ్య భవన్లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి సాయిలు మాట్లాడుతూ, భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. భువన నిర్మాణ కార్మికులకు లేబర్ చట్టాన్ని అమలు చేయాలని ఆయన కోరారు. లేబర్గా పనిచేసే వారికి లేబర్ చట్టాలు సరి చేయకపోవడం చట్ట విరుద్ధమని ఇలాంటి చట్టాలు మార్చాలని ఆయన తెలిపారు. ఇలాంటి ప్రభుత్వాలు కాంగ్రెస్ గాని బిజెపి కానీ బిఆర్ఎస్ కానీ ఏ పార్టీలు ఉన్నా కార్మికులకు న్యాయం చేయని ఓన్లీ ఎర్రజెండా పార్టీలు సిపిఎం సిపిఐ అనే రెండు పార్టీలే రైతులకు గాని, కార్మికులకు గాని లేబర్ చట్టాలు తెచ్చి కార్మిక శ్రేయస్కు పాటుపడతాయని ఆయన తెలిపారు. ఇంకా వ్యవసాయరంగాన్ని చూసుకుంటే వ్యవసాయదారులకు లబ్ధి చేకూర్చేలా చేస్తామని ఆయన తెలిపారు ఇలాంటి పార్టీలు ఉన్నంతవరకు ఈ సమస్యలు తీరవని నిర్మాణ కార్మికుల సమస్యలు తీరాలంటే తప్పకుండా సిఐటియు అనే యూనియన్ ని అభివృద్ధికి చేసుకోవాలని ఆయన సూచించారు. సమస్యలు ఎన్ని ఉన్నా భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## చెరువు కట్టను పరిశీలించిన జీవన్ రెడ్డి



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 5

జగిత్యాల ఉప్పరిపేట్ కండ్లపల్లి చెరువు కట్ట కుంగడంతో చెరువు కట్టను చెరువు మత్తడిని పరిశీలించారు. మాజీ మంత్రి. చెరువు పరిశీలించిన జీవన్ రెడ్డి అధికారులతో మాట్లాడి చెరువు కట్ట కింద బుంగ పడినట్టు అనుమానంగా ఉంది అని కట్ట తెగితే కింది గ్రామాలు వరద తీవ్రతకు నీట మునుగుతాయి అని అన్నారు.అధికారులు వెంటనే చెరువు కట్ట ప్రాంగణానికి చేరుకొని మాజీ మంత్రి జీవన్ రెడ్డి తో కుంగిన కట్టను మత్తడిని పరిశీలించారు.జీవన్ రెడ్డి అధికారులతో మాట్లాడుతూ వెంటనే చెరువు 4 తూములు తెరవాలని సూచించారు.తూములు తెరవకపోతే నీటి ప్రవాహాన్ని ఆపడం సాధ్యం కాదు అన్నారు. ఉన్నత అధికారులతో ఫోన్ లో మాట్లాడి సమస్యను వివరించారు. వారి వెంట.కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రైతులు ప్రాంత ప్రజలు ఉన్నారు.

## నీళ్ల కష్టాలు ఇంకా ఎన్నాళ్ళు

ఏన్కూర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 05:



ఏన్కూరు మండలం భగవాన్ నాయక్ తండా గ్రామంలో వారం రోజులుగా నీటి కరవు తీవ్రంగా వేధిస్తోంది తాగునీరు రాకపోవడంతో గ్రామస్థులు నానా అవస్థలు పడుతున్నారు. ఈ సమస్య గురించి అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి కూడా మొండి వైఖరిని ప్రదర్శిస్తున్నారని గ్రామస్తులు వాపోయారు. తమ సమస్యను తక్షణమే పరిష్కరించాలని. గ్రామ ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు.

# నేడే మంత్రి సీతక్క రాక

సిరిసిల్ల ప్రతినిధి, అక్టోబర్ 05, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సోమవారం, రాష్ట్ర మంత్రి సీతక్క పర్యటించనున్నారు. సోమవారం మధ్యాహ్నం 12:30 నిమిషాలకు మంత్రి సీతక్క జిల్లా కేంద్రంలో జరిగే కార్యక్రమంలో పాల్గొని, చేనేత కార్మికులు నేసిన చీరలను పరిశీలిస్తారు. ఈ కార్యక్రమంలో మంత్రి తో పాటు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి లు పాల్గొననున్నారు.

# వ్యక్తిపై దాడి చేసిన రౌడీ షీటర్ అరెస్ట్

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 5




జగిత్యాల పట్టణంలోని విద్యానగర్ లో 3 వ తేదీన కాసెట్టి శ్రీధర్ అనే వ్యక్తిపై జువ్వాడి దీక్షిత్ అనే రౌడీషీటర్ పై దాడి కేసు నమోదు చేసినట్లు జగిత్యాల టౌన్ సిఐ కరుణాకర్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం విద్యానగర్ రామాలయం దగ్గర గొడవకు దిగుతూ కాసెట్టి శ్రీధర్ పై దాడి చేసి అతడిని గాయపరచగా, కాసెట్టి శ్రీధర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జగిత్యాల టౌన్ ఎస్.ఐ సుప్రియ రౌడీషీటర్ జువ్వాడి దీక్షిత్ పై కేసు నమోదు చేసి అతడిని అరెస్ట్ చేసినట్లు పి కరుణాకర్ వెల్లడించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలులో విఫలం

-బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దేవేందర్

కామారెడ్డి ,అక్టోబర్ 5,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమై ప్రజలపై మోయలేని భారం మోపుతుందని కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మాజీ సర్పంచ్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దేవేందర్ ఆరోపించారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రజలకు రోజుకో ఇబ్బందులు చూడవలసి వస్తుంది. ఆడవారికి ఉచిత బస్సు సౌకర్యం చేస్తున్నామని చెప్పి దానికి బదులు మూడు రెట్లు వసూలు చేస్తూ పేద ప్రజల జేబులు ఖాళీ చేస్తుంది. ఈ విషయము ఎవరికి తెలియదు. గత ఐదు సంవత్సరాల నుండి డీజిల్ రేటు పెరగలేదుఐనా నెలకు ఒకసారి టికెట్టు ధరలు పెరుగుతున్నాయి. పండగ రోజుల్లో ఏకంగా రెండు రెట్లు పెంచుతూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఈ విషయము ఎవరికి తెలియదు. ఏమైనా అంటే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం చేస్తున్నామని చెప్పి వారికి బదులుగా మగవారి జేబులు ఖాళీ చేస్తుంది. ఇది కాద నిజం. ప్రజలు మెకోవాలని కోరుతున్నా ఉచితాల అని జనాలను మోసం చేస్తుంది అని ఆయన ఆరోపించారు

# మెడికల్ అసోసియేషన్ మండల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నిక

ఏన్కూర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 05:



ఏన్కూరు మండలం మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులుగా గుడ్ల వెంకటేశ్వరరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం ఏన్కూర్ లో సంఘం గౌరవ అధ్యక్షులు బస్మాంగి నాగేశ్వరరావు గారి అధ్యక్షతన ఏనుకూరు మెడికల్ అసోసియేషన్ మండల మహాసభ ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు గుడ్ల వెంకటేశ్వరావు మాట్లాడుతూ మండలంలోనీ మొత్తం మెడికల్ షాపులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని, ప్రజలకు నాణ్యమైన మందులు అందించే దానికోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని కోరారు. ఎక్కువ డిస్కౌంట్ వస్తుందని నాణ్యతలేని మందులను ప్రజలు కొనుగోలు చేయడం వల్ల ప్రజల ఆరోగ్యాలు దెబ్బతినే అవకాశం ఉందని నాణ్యమైన మందులను కష్టమర్లు అడిగి తీసుకోవాలని ఆయన అన్నారు. అదేవిధంగా మెడికల్ అసోసియేషన్ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రజలకు ఉపయోగపడే విధంగా మెడికల్ క్యాంపులు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కమిటీ ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింధని పేర్కొన్నారు. ఈ సమావేశానికి ఏన్కూర్, జన్నారం, నాచారం, బిఆర్ పురం, తిమ్మారావుపేట గ్రామాలకు చెందిన మెడికల్ షాప్ యజమానులు హాజరయ్యారు. గౌరవ అధ్యక్షులుగా బస్మాంగి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా పాలెపు పాపారావు, కోశాధికారిగా దొడ్డ శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులుగా జవ్వాజి శ్రీనివాసరావు, కోపిల రామారావు, షేక్ హుస్సేనుద్దీన్, షేక్ అన్వర్, లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి. మోహన్, బి. శ్రీనివాసరావు, వంశీకృష్ణ, షేక్ పెంటు సాహెబ్, షేక్ జానీ, తుమ్మలపల్లి మధు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచలో ఆదివారం పలు శుభకార్యాల్లో పాల్గొన్న

-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

కొత్తగూడెం ఆర్సి అక్టోబర్ 5 (తెలంగాణ పత్రిక)





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచలో ఆదివారం జరిగిన పలు శుభకార్యాల్లో,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు,పాల్గొని చిరంజీవులను ఆశీర్వదించారు. పాల్వంచ,నవభారత్,లోని చింతలపూడి నరేష్ కుమార్ వీణ, దంపతుల కుమార్తె,మేధాసాయి హరిఏక్ష,కుమారుడు నందన్ సాయి హర్షివ్,ల నూతన వస్త్రాలంకరణ వేడుకల్లో,కొత్వాల,పాల్గొని చిరంజీవులను ఆశీర్వదించారు. పాత పాల్వంచకు చెందిన,యాట వీరయ్యలి మనవరాలు,ఆకుల శ్రీమణి(ఆమని),మధు కుమార్(లేటు) ల కుమార్తె,తపశ్రీ, పుష్పాలంకరణ వేడుకల్లో,కొత్వాల,పాల్గొని చిరంజీవిని ఆశీర్వదించారు. కేశవాపురం గ్రామానికి చెందిన,గంధం చిన్నరామయ్య, మనమరాళు ్య,గంధం నరేష్,ల కుమార్తెల ఓణీల ఫంక్షన్ లో,కొత్వాల,పాల్గొని చిరంజీవిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, గరిక సాంబయ్య, గంధం నరసింహారావు, చింత నాగరాజు, కోలాటం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# దేవి శరన్నవ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా

-ఆలయం మండపం వద్ద ఖడ్గాలు వేసిన పురోహితులు

- అమ్మవారి పూలకాలతో ఊగిన భక్తులు

నర్సంపేట అక్టోబర్ 5 తెలంగాణ పత్రిక



నర్సంపేట పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన దేవిశరన్నవ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చివరి రోజు ఆదివారం నాడు అమ్మవారి ఊద్వసన కార్యక్రమనికి మండపం ముందు వేద పండితులు ఉప్పునూతల ప్రదీప్ చారి పురోహిత బృందం చేత అమ్మవారి ఖడ్గాలు వేసిన ఘనంగా పూజలు నర్వహించారు. ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ... గత 6 సంవత్సరాలనుండి దేవి శరన్నవ నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్దాలతో ఘనంగా పూజలు నిర్వహించుకుంటున్నామని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో తమ కాలనీ వసులందరికి శుభం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయ అధ్యక్షులు ఎర్ర జగన్ మోహన్ రెడ్డి, మదన్నపేట పెద్ద చెరువు మాజీ చెర్మన్ చిలువేరు కుమారస్వామి, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, కమిటీ అధ్యక్షులు లింగాల శంకర్, సభ్యులు.. వరుణ్, మని, అభి, మోక్షిత్,సుమంత్, పురోహితులు దిలీప్ చారీ, భానుప్రకాష్ చారీ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సీబీఐ బ్యాంక్ లో యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ కవరేజ్ ఏ.జి.యం. సత్యనారాయణ చేతులమీదుగా పది లక్షలు చెక్ అందించారు

-ప్రజలందరూ కూడా ముందు జాగ్రత్త తో ఇన్సూరెన్స్ చేయించుకోండి,

-ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ చందూలాల్

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 5 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీ ఎస్బిఐ బ్యాంక్ నందు విద్యానగర్ కాలనీ కి చెందిన దేశభోయిన శ్రీనివాస్ స్కూల్ బస్ క్లీనర్ గా పనిచేస్తున్నారు మూడు నెలల క్రిందట విద్యానగర్ కాలనీ ఎస్బిఐ బ్యాంక్ లో ఎస్బిఐ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ 500రూపాయలు చేశారు (ఒక సంవత్సరం ఇన్సూరెన్స్ 500 కట్టాలి) అనుకోకుండా ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ లో చనిపోవడం జరిగింది ఈ యొక్క ఇన్సూరెన్స్ కి శ్రీనివాస్ భార్య రాజకుమారి నామిని గా ఉంది,రాజకుమారి బ్యాంక్ మేనేజర్ నీ సంప్రదించగా ఇన్సూరెన్స్ కవరేజ్ ఏజియం సత్యనారాయణ చేతుల మీదిగా పది లక్షల చెక్ రాజకుమారి కి అందించారు ఈ కార్యక్రమములో ఏ.జి.యం సత్యనారాయణ బ్యాంక్ మేనేజర్ చందులాల్ మాట్లాడుతూ ఎస్బిఐ బ్యాంక్ నందు అత్యుత్తమ ఇన్సూరెన్స్ కవరేజులు అందిస్తుంది ప్రజలు ఆదరించండి ఏ టైమ్ లో ఏమి జరుగుతుంది తెలియదు ముందు జాగ్రత్త తో చేయించుకుంటే మీ కుటుంబానికి ఉపయోగపడతాయని బ్యాంక్ నందు ఇన్సూరెన్స్, పాలసీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమములో ఫీల్డ్ ఆఫీసర్ తిరుమలేశ్,క్యాష్ ఆఫీసర్ ఇందిరా,అసోసియేట్ కోటేశ్వరి,మరియు బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు

# కార్మికుల,పేదల జీవితంలో వెలుగులు నింపిన యోధుడు గుడిసెల వెంకటస్వామి

-అంబేద్కర్ యువజన సంఘ నాయకులు

వాంకిడి,అక్టోబర్ 5 (తెలంగాణ పత్రిక):-



వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో భారతీయ బౌద్ధ మహా సభ, అంబేద్కర్ యువజన సంఘం నాయకుల ఆధ్వర్యం లో రాష్ట్ర బొగ్గు గనులు కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తండ్రి మాజీ కేంద్ర మంత్రివర్యులు గుడిసెల వెంకట స్వామి 96 వ జయంతి ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ మాట్లాడుతూ.. కార్మికుల,పేదల జీవితంలో వెలుగులు నింపిన యోధు డని , ఆయన రెండుసార్లు ఎమ్మెల్యేగా ఏడు సార్లు ఎంపీగా, కేంద్ర మంత్రిగా సేవల ందించిన గొప్ప దళిత నాయకుడని, భారతదేశ స్వతంత్ర ఉద్యమంలో తెలంగాణ రాష్ట్రం సాధనకు ఎనలేని కృషి చేశారని, అనంతరం కేంద్ర ,రాష్ట్రాల్లో కీలక పదవుల్లో కొనసాగారని ఆయన తెలిపారు. వెంకట స్వామికి గతంలో వాంకిడి మండలం తో అవినాభావ సంబంధాలున్నాయని ఆయన గుర్తు చేశారు. మండల బౌద్ధ సమాజ్ పెద్దలు దుర్గం కీర్తిశేషులు లక్ష్మణ్, దుర్గాజీ నారాయణ దుర్గే లాంటి ఈ ప్రాంత నాయకులతో బలమైన సంబంధాలు కలిగి ఉండి ఈ ప్రాంత అభివృద్ధికి పని చేశారని భారతీయ బౌద్ధ మహాసభ , అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దుర్గం దుర్గాజి, ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే లు అన్నారు. సమాజ అధ్యక్షులు శ్యామ్ రావు లహుజీ దుర్గే, రాజేశ్వర్ ఉప్రే, సమత సైనిక దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్, రోషన్ ఉప్రే, పాండురంగ జాడే ప్రతాప్ దుర్గం దీపక్, కొయ్యల మహేష్, విఠల్, దయానంద్ మరియు సంజీవ్ ఉన్నారు.

# స్థానిక ఎన్నికల్లో భాజాపా అభ్యర్థులను గెలిపించాలి

-బిజెపి నాయకులు

కామారెడ్డి ,అక్టోబర్ 5,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భాజాపా అభ్యర్థులను నిలబెట్టి గెలిపించుకోవాలని కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల బిజెపి పార్టీ అధ్యక్షులు శెట్పల్లి విష్ణు అన్నారు. ఆదివారం బిచ్కుంద లో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి జడ్పీటీసీతో ఎంపీటీసీ, సర్పంచ్ వార్డుమెంబర్ పదవులను కైవసం చేసుకోవాలని సూచించారు. ఎన్నికల ఇంచార్జి, బాన్సువాడ అసెంబ్లీ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూపార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకే టిక్కెట్లు వస్తాయన్నారు. కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, కష్టపడి పనిచేస్తే.. బిజెపిని గెలిపిస్తారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల హామీలు అమలు చేయలేదని, ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగట్టాలన్నారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిలర్ నెంబర్ గంగారాం, జనరల్ సెక్రెటరీ పిరాజి పిరాజి, మల్లికార్జున్ దేశయి, ముప్పిడి జ్ఞానేశ్వర్, పుల్కల్, వాజిద్ నగర్,హస్గుల్, చిన్న దేవాడ, పెద్దదడిగి,శేట్లూర్ రాజాపూర్, మాన్యాపూర్, సీతారాం పల్లి, శాంతాపూర్, పత్లాపూర్, పెద్ద దేవాడ, తక్కడపల్లి, బండ రెంజల్, బిజెపి సీనియర్ నాయకులు బిజెపి ఎంపీటీసీ, జడ్పిటిసి అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండ జిల్లాకు చెందిన సీనియర్ మాస్టర్ తాటికొండ విశ్వనాథ్ మరియు వారి పిల్లలు గిన్నిస్ వరల్డ్ రికార్డ్ విజేతలుగా నిలిచారు

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 5

చెన్నైలో జరిగిన గిన్నిస్ వరల్డ్ రికార్డ్ అఫీషియల్ అధికారులు ఇచ్చిన మినిట్స్ పంచెస్ బ్లాక్స్ హనుమకొండ జిల్లా చెందిన కరాటే మాస్టర్ విశ్వనాథ్ అక్టోబర్ 5 ఉదయం 7 గంటల నుండి 12 గంటల వరకు గిన్నిస్ వరల్డ్ రికార్డ్ లైవ్ చూపించిన కరాటే మాస్టర్ విశ్వనాథ్ మరియు పిల్లలు తోపాటు వారిచ్చిన పంచెస్ ప్రదర్శించి ఓరుగల్లు మాస్టర్ తాటికొండ విశ్వనాథ్ పిల్లలు ప్రదర్శించారు మహమ్మద్ ఆసియా, మహమ్మద్ ఇర్ఫాన్, రాజనాల మనస్వి, దండ్రే శ్రావ్య శ్రీ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ చాలెంజ్ అవార్డు సాధించారు






Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# పోచారం అనుచరులకు తగిన గుణపాఠం చెప్తాం

**– ఆర్ఎస్ నాయకులు నర్సాగౌడ్**

కామారెడ్డి ,అక్టోబర్ 5,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా బాన్స్ వాడ నియోజకవర్గం నసుర్లా బాధ్ మండల కేంద్రంలోమాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఆదేశాల మేరకు నర్సాగౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన స్థానిక ఎన్నికల ముఖ్య కార్య కర్తల సమావేశానికి విచ్చేసిన ఉమ్మడి రాష్ట్ర మాజీ ఎంపీటీసీ ల ఫోరం అధ్యక్షులు యలమంచిలి శ్రీనివాస్ రావు సీనియర్ నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్ , కామారెడ్డి రైతు సమన్వయ మాజీ అధ్యక్షులు అంజిరెడ్డి మాజీ జడ్పీటీసీ నార్ల రత్నకుమార్ ఈ కార్యక్రకమాన్ని ఉద్దేశించి ఎలమంచిలి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎలక్షన్స్ జడ్పీటీసీ, ఎంపీటీసీ,ఎంపీపీ, సర్పంచ్ ఎలక్షన్స్‌లో భారీ మెజారిటీ తో గెలిపించు కోవాలి అని దానికి కావలిసినఆర్ధిక పరమైన సహకారం కానీ ఇంకా ఎలాంటి సహాయం అయినామేము అందరం అందిస్తామని హామీ ఇస్తున్నాము. అధికార పార్టీ వాళ్ళు ఏమైనా భయాందోళన లకు గురి చేసిన ఎలాంటి బెదిరింపులు చేసిన భయపడకుడదని కార్యకర్తలకు మనో ధైర్యం కల్పిస్తూ రాబోయే రోజుల్లో పోచారం శ్రీనివాస్ రెడ్డి కి తగిన బుద్ధి చెపుతామని నస్సుర్లాబాధ్ కార్యకర్తలు గట్టిగ చెప్పడం సంతోషం వ్యక్తం చేశారు,కొంతమంది అక్కడ అక్కడ జనం లో వినిపిస్తున్న మాట భాస్కర్ రెడ్డి జడ్పీటీసీ కి పోటి చేసి జిల్లా పరిషత్ చైర్మన్ గా కావాలను కుంటున్నారు అని తెలిసింది మీకు దమ్ము ధైర్యం ఉంటే నసుర్లాబాద్, బీర్కూర్ మండలం లలో ఓపెన్ ఉన్నాయి కావున ఎక్కడైనా పోటీ చేయండి అక్కడ మా కార్యకర్తలు మిమ్మల్ని ఓడించడానికి రెడీగా ఉన్నారు అని మాట్లాడారు. ఈ కార్యక్రమం లో నసుర్లబాధ్ సాయిలు నిజామాబాదు జిల్లా టీ ఆర్ ఎస్ వి కోఆర్డినేటర్ ఏజాజ్ , మొచి గణేష్ , వెంకట్ సార్ ,జాకోరా లక్ష్మన్, వర్ని సొసైటీ డైరెక్టర్ గంగప్ప,యువ నాయకులు దాస్ గారు, శివ కుమార్ గారు తదితరులు పాల్గొన్నారు.

# దివంగత మాజీ కేంద్రమంత్రి కాక జయంతి వేడుకలు

కరీంనగర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 5:




మాజీ కేంద్రమంత్రి దివంగత గడ్డం వెంకటస్వామి జయంతిని కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వెంకటస్వామి చిత్రపటానికి టిపిసిసి ప్రధాన కార్యదర్శి రహమత్ హుస్సేన్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, టీపీసీసీ ఎస్సీ సెల్ కన్వీనర్ వెన్న రాజ మల్లయ్య, డిసిసి ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరవి అరుణ్ కుమార్, డిసిసి బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,కొరివి అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. వెంకటస్వామి పేదల పక్షపాతి అని, హైదరాబాద్ నగరంలో నిరుపేదలకు గుడిసెలు వేయించి గుడిసెల వెంకటస్వామిగా పిలువబడ్డారని , కార్మిక శాఖ మంత్రిగా పనిచేసే కార్మికుల హక్కుల కోసం, పెన్షన్ సదుపాయాల కోసం పోరాడిన మహనీయుడని, ప్రతి పేదోడి గుండెలో కాక చిర స్థాయిగా నిలిచిపోతాడని, రాష్ట్ర, కేంద్ర మంత్రిగా, పిసిసి అధ్యక్షులుగా పలు పదవులు నిర్వహించి ప్రతినిత్యం పేదల కోసం పరితపించే వ్యక్తి వెంకటస్వామి అని వారి ఆశయ సాధన కోసం పని చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాడే శంకర్ , వంగల విద్యాసాగర్, నాగుల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# బీరోలు సి ఎస్ ఐ, సెంట్ మేరీస్ దేవాలయంలో ఘనంగా స్త్రీల మైత్రి పండుగ

**– సమాజంలో స్త్రీల పాత్ర ప్రధానమైనది స్త్రీలను గౌరవించి ప్రోత్సహించిన యేసు**
**– బీరోలు పాస్టర్ చైర్మన్ బెజ్జం సామ్యూల్**
**– తిరుమలాయపాలెం సెప్టెంబర్ 22**

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 6 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)





మండలంలోని బీరోలు గ్రామంలో ఆదివారం సి ఎస్ ఐ, సెంట్ మేరీస్ దేవాలయంలో స్త్రీల మైత్రి పండుగ ఘనంగా నిర్వహించారు. బీరోలు పాస్ట్రేట్ చైర్మన్ బెజ్జం సామెల్, పూమణి ఇవాంజెలిస్టు వేముల ప్రకాశరావు లత రిటైర్డ్ పాస్టర్ కామల్ల యోహాన్ భారతమ్మ ఆధ్వర్యంలో స్త్రీల మైత్రి పండుగ నిర్వహించారు. ఈ ప్రార్ధన కార్యక్రమానికి ఆఖ్యాపదేశకులుగా లతా హాజరయ్యారు ఈ సందర్భంగా ప్రసంగికురాలు హేమలత ప్రసంగిస్తూ సమాజంలో స్త్రీ పాత్ర ప్రధానమైనది స్త్రీలను ఏసుక్రీస్తు గౌరవించి ప్రోత్సహించాడని, మంచి కుటుంబాన్ని సమాజాన్ని నిర్మించాలంటే క్రీస్తు బోధలు ఎంతో ఉపయోగకరమని కుటుంబాన్ని అభివృద్ధి దిశగా నడిపించడంలో స్త్రీ పాత్ర కీలకమని, సమాజ సేవలో కూడా క్రీస్తును అనుసరించిన మదర్ తెరిసా వంటి స్త్రీలు సమాజానికే ఎంతో సేవ చేశారని మన కుటుంబంతో పాటు సమాజ సేవలో కూడా మహిళల కీలకమని మదర్ తెరిసా వంటి స్త్రీలు ఎంతోమంది క్రీస్తు బోధలను నమ్మి క్రీస్తు ప్రేమను ప్రపంచానికి చాటి చెప్పారని, యవ్వన స్త్రీలు, మహిళలు పరిశుద్ధంగా జీవించాలని పరిశుద్ధమైన కుటుంబాలను, సమాజాన్ని నిర్మించాలని క్రీస్తు బోధలు తెలియజేస్తున్నాయని, క్రైస్తవులకు పరిశుద్ధత ప్రాముఖ్య మైనదని, ప్రశుద్ధమైన జీవితం కలిగి ప్రతి స్త్రీ తమ కుటుంబాలకు దివిటీలుగా మారాలని, క్రైస్తవ్యం మతం కాదని, మంచిని నేర్పించే మార్గం మాత్రమే అని అందరూ ఆ మార్గంలో నడిచి మంచి కుటుంబ సమాజ నిర్మాణానికి పునాదులు కావాలని బోధిం చారు. ఈ పండుగకు ముఖ్య అతిథులు పాస్ట్రేట్ ట్రెజరర్ లింగమల్ల ఇసాక్, దయాసిస్ కౌన్సిల్ సభ్యులు జీవన్, పాస్టర్ సెక్రెటరీ పప్పుల డానియల్, బూరుగు వెంకటరత్నం, బూరుగు సత్యానందం గుమ్మడి జాన్ నగేష్ తాటి పూలబాయ్,స్త్రీల మైత్రి వెన్నమల్ల లుదియా,గుమ్మడి జ్వాల,గోపోజి చిరంజీవి, కామల్ల విజయరావు, పాల్గొన్నారు.

## పిండిప్రోలు గ్రామంలో కనకదుర్గమ్మ యూత్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఘనంగా దుర్గాదేవి నిమజ్జనోత్సవం

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 6 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



దసరా దేవి శరన్నవరాత్రోత్సవాల భాగంగా పిండిప్రోలు గ్రామంలో కనకదుర్గమ్మ యూత్ ఆధ్వర్యంలో అమ్మవారిని నవరాత్రులు ఘనంగా పూజించినారు. నవరాత్రుల అనంతరం కనకదుర్గ అమ్మవారి విగ్రహ నిమజ్జనం ఆదివారం పిండిప్రోలు గ్రామంలో భక్తి పూర్వకంగా వైభవంగా జరిగింది. తొమ్మిది రోజులపాటు భక్తులకు వివిధ అలంకారాల రూపంలో దర్శనమిచ్చి నా అమ్మవారిని ఈరోజు ఊరేగింపుగా తీసుకెళ్లి గ్రామంలో చెరువులోని నిమజ్జనం చేసినారు.అమ్మవారి నిమజ్జనోత్సవం సందర్భంగా పిండిప్రోలు గ్రామం అంతా జయ జయ ధ్వానాలతో మార్మోగిపోయింది సాంప్రదాయ వాయిద్యాలు భజన బృందాలు నిత్య కళాకారులు ప్రదర్శనలు ఊరేగింపుకు ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నిమజ్జన సమయంలో పూజారులు మంత్రం చరణాల మధ్య హారతులు సమర్పించగా భక్తులు తల్లిని దర్శించుకుని మంగళకరమైన జీవితం కోసం ప్రార్థించారు. ఈ ఉత్సవాన్ని విజయవంతం చేయడానికి గ్రామంలోని యువకులు పెద్దలు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో కనక దుర్గమ్మ యూత్ సభ్యులు గొలుసు మల్సూరు సోమనబోయిన రామారావు అయితేనబోయిన ప్రవీణ్ నూకల వీరబాబు పరికిపల్లి రామకృష్ణ గోకినపల్లి నవీన్ జాల రవి జాల మల్లేశ్వరరావు జాల వెంకటేశ్వర్లు భోగినపల్లి కృష్ణ జక్కుల సురేష్ జక్కుల హరీష్ పరికిపల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ కాకా వెంకటస్వామి 96వ జయంతి వేడుకలు

ఓదెల అక్టోబర్ 05 (తెలంగాణ పత్రిక)




పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్వర్గీయ గడ్డం వెంకటస్వామి కాక 96 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కాక వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ చిన్ననాటి నుంచి మొదలుకొని సమాజంలోని బడుగు బలహీన. వర్గాల అభివృద్ధి కోసం తపిస్తూ జీవితాంతం పోరాటం చేసిన మహనీయుడు వెంకటస్వామి అని అన్నారు స్వర్గీయ వెంకటస్వామి కేంద్ర మంత్రిగా రాష్ట్ర మంత్రిగా ఉమ్మడి రాష్ట్రంలో పిసిసి అధ్యక్షుడిగా కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రానికి ఆయన చేసిన సేవలు శిరస్మరణీయమన్నారు ప్రధానంగా కార్మికుల కోసం ఆయన ప్రత్యేకంగా తెచ్చిన చట్టాలు సమాజంలో తాడిత పీడిత ప్రజల కార్మికుల పెద్ద ఎత్తున ఉపయోగ పడ్డాయని గడ్డం వెంకటస్వామి కాకుండా గుడిసెల వెంకటస్వామి అంటేనే చాలా ఇష్టమని దాదాపు పెద్దపెల్లి నియోజకవర్గంలో ఎన్నో పర్యాయాలు అభివృద్ధి చేసిన గుడిసెల వెంకటస్వామి అంటేనే చాలా మందికి తెలుసని అన్నారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తొలి మలిదశలో ఆయన చేసిన పోరాట మరువలేనిదని వెంకటస్వామి ఆశయాల మార్గాలను అనుసరిస్తూ సమాజానికి మనమంతా పునరంగితం కావడమే వెంకటస్వామికి ఘనమైన నివాళులు అని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మాటూరి రవి సాతూరి రవి సీనియర్ నాయకులు పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పలకల సాగర్ రెడ్డి వంగ రవీందర్ యాదవ్. అలుగువెల్లి రవీందర్ రెడ్డి హరీష్ పని సదయ్య రాపల్లి రాజయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు

## గ్రూప్ 2 కొలువు సాధించిన వ్యక్తికి సన్మానం



మునగాల ప్రతినిధి, అక్టోబర్ 5, తెలంగాణ పత్రిక

ఇటీవల వెలువడిన గ్రూప్ 2 ఫలితాల్లో ఏఎస్ఓగా బాధ్యతలు చేపట్టిన బచ్చుల కూర సురేష్ నీ గ్రామ యువకుల ఆద్వర్యంలో ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేలమర్రి గ్రామంలో మొట్టమొదట గ్రూప్ 2 సాధించిన సురేష్ కు అభినందించారు. మన గ్రామం నుంచి యువత సురేష్ ని ఆదర్శంగా తీసుకొని మరింత మంది ఉన్నత ఉద్యోగంలో చేరాలని కోరారు. పట్టుదల కృషితో కష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చునని. కార్యక్రమంలో గ్రామ యువత, పెద్దలు పాల్గొన్నారు..

## సంస్కృతి, సాంప్రదాయాలను కొనసాగించాలి



వాంకిడి , అక్టోబర్ 5 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండల కేంద్రంలోని కె.బి. నగర్‌లో వాంకిడి సర్పంచ్ అభ్యర్థి దుర్గం ప్రశాంత్ నూతన బొడ్డెమ్మ (భుల్లాయ్)ను ప్రారంభించి,ప్రత్యేక పూజలు చేశారు. ఆయన మాట్లాడుతూ.. భుల్లాయి అనగా యువతులు, మహిళలు మట్టిని దేవతగా పూజించే గొప్ప సంస్కృతి, సంప్రదాయమని, విజయదశమి నుంచి అశ్వయుజం పౌర్ణమి వరకు వరకు ఈ పండుగ జరుగుతుందని ఆయన తెలిపారు. సాగర్,అన్నారవ్ దీపక్, హరీష్, రాహుల్, ఆనంద్ రావ్, సుభాష్ యువతులు మహిళలు ఉన్నారు.

## దొంతి కాంతమ్మకు శ్రద్ధాంజలి ఘటించిన కాంగ్రెస్ పార్టీ మహిళలు



నర్సంపేట అక్టోబర్ 5 తెలంగాణ పత్రిక

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాతృమూర్తి దొంతి కాంతమ్మ శనివారం అనారోగ్యంతో మరణించారు హన్మకొండలోని ఆయన స్వగ్రామంలో భౌతికయాన్ని ఉంచారు విషయం తెలుసుకున్న నర్సంపేట కాంగ్రెస్ పార్టీ మహిళలు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హనుమకొండ నివాసానికి చేరుకొని భౌతిక్యానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందించిన బిఆర్ఎస్ నాయకులు



మునగాల ప్రతినిధి, అక్టోబర్ 5, తెలంగాణ పత్రిక

మునగాల మండలం నరసింహుల గూడెం బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ క్రియాశీలక నాయకులు షేక్ బాలసైదా గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. గ్రామానికి చెందిన బీర్ఎస్ నాయకులు కుటుంబానికి ఆసరాగా రు. 35 వేలు కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలసైదా మృతి పార్టీకి తీరని లోటని, కుటుంబ పెద్దదిక్కు కోల్పోవాడం బాధాకరమన్నారు. గ్రామ శాఖ నాయకులు మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ సహకారంతో అందరు కలిసి ఆర్థిక సాయం చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు నాగుల్ మీరా, మాజీ సర్పంచ్ ప్రమీల మంగయ్య, లక్ష్మీనారాయణ, సుధాకర్ రెడ్డి, హనుమయ్య, కోటేష్, శ్రీనివాస్, రాంబాబు, వెంకటేశ్వర్లు, నవీన్ తదితరులు పాల్గొని సంతాపం తెలియజేశారు.

తెలంగాణ పత్రిక


## బీఎస్పీ పార్టీ జడ్పిటిసి అభ్యర్థిగా కోట మన్మధుడు

మునగాల ప్రతినిధి, అక్టోబర్ 5, తెలంగాణ పత్రిక



మునగాల మండల బీఎస్పీ పార్టీ జడ్పిటిసి అభ్యర్థిగా కోట మన్మధుడు ని జిల్లా కమిటీ ఎన్నుకోవడం జరిగినదని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కోట మన్మధుడు మాట్లాడుతూ పార్టీ టికెట్ వచ్చినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. బిఎస్పీ పార్టీని మహనీయుల ఆశయాలను ముందు కొనసాగిస్తానని అత్యధిక మెజారిటీతో మునగాల మండలంలో బిఎస్పీ పార్టీ తరపున గెలుపు దిశగా ప్రయాణం చేస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎర్ర రాంబాబు, నియోజకవర్గ అధ్యక్షులు కాంపాటి వీరస్వామి, నియోజకవర్గ ఇన్చార్జి నూక గోపాలస్వామి యాదవ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## చిన్నారులను ఆశీర్వదించిన దయానంద్



సత్తుపల్లి, అక్టోబర్ 05 (తెలంగాణ పత్రిక)

సత్తుపల్లి పట్టణం, రాణి సెలబ్రేషన్స్ ఫంక్షన్ హాల్ నందు ఆదివారం జరిగిన దాసరి సత్యనారాయణ రెడ్డి నాగేంద్రమ్మ మనుమడు పంచకట్టు, మనుమ రాలు ఓణిల వేడుక కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని చి. రిషేందర్ రెడ్డి, చి. చూర్ణిక లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వేంసూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి, సత్తుపల్లి, వేంసూరు మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం



పెద్దపల్లి, నియోజకవర్గం అక్టోబర్ 05 (తెలంగాణ పత్రిక)

త్రైత సిద్ధాంతం- ప్రబోధ సేవా సమితి- ఇందూ జ్ఞాన వేదిక లక్సెట్టిపేట్ కమిటీ, కొడిమ్యాల కమిటీల సభ్యుల ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించినటువంటి త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ ఆధ్యాత్మిక గ్రంధాలను పెద్దపల్లి మండలం కుర్మపల్లిలో ఆదివారం త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథముల పరిచయ, ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఐదు కర్మేంద్రియాలను, ఐదు జ్ఞానేంద్రియాలను యోగ మార్గంలో నశింపజేయడం అంటే మొత్తం పది ఇంద్రియాలను జయించడమే దశరా పండుగ యొక్క అర్థం అని అందరూ తెలుసుకోవాలని గురువు గ్రంథాలలో వ్రాశారని వివరించారు. కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక- లక్షెట్టిపేట్ కమిటీ, కొడిమ్యాల కమిటీ అధ్యక్షులు, సభ్యులు ఆర్.రాజు, రాకేష్, నాగిరెడ్డి, రవి, వేణు, రాజు, సత్యం, సందీప్, ప్రసాద్, సతీష్, నరేందర్, ఉమమ్మ, సునీత, నాగమణి, రవళి, రష్మిత,సాహిత్, అణుతేజ్, ఆదిత్య, రూపక్, శివాష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## 8 గిరిజన తండాలు బీసీ రిజర్వేషన్ ఎత్తివేసి గిరిజనులకి కేటాయించాలి

అక్టోబర్ 5. రఘునాథపాలెం (తెలంగాణ పత్రిక)



రఘునాథపాలెం మండలం లోని గిరిజన తండాలు 8 గ్రామ పంచాయతీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు కేటాయించారు. 8.గిరిజన తండాలు గిరిజనులకే చెందాలి. గిరిజన తండాలో సర్పంచ్ ఎంపీటీసీ ఎన్నికల్లో తీవ్ర నష్టం జరుగుతుందని గిరిజన తండా వాసులు రఘునాథపాలెం మండలం లోని గిరిజన తండాలు బద్యతండా, చెరువుకొమ్ము తండా, పుటాని తండా, సూర్య తండా, రాములు తండా, ఎన్.వి. బంజార, పరికలబోడు తండా, మంగ్య తండా గిరిజనులు బిసి రిజర్వేషన్ కావడంతో తండా వాసులు సర్పంచ్, ఎంపీటీసీలు ఎన్నికలలో పోటీ చేయడానికి వీలు లేకుండా పోయింది. ఈ కార్యక్రమంలో తండావాసులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన తండాలు సర్పంచ్ ఎంపీటీసీలు గిరిజనులకే చెందాలని తండావాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇకనైనా తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో గిరిజన తండాలు సర్పంచ్ ఎంపీటీసీలు గిరిజనులకే చెందాలని రాష్ట్ర ప్రభుత్వం ఈ జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని రఘునాథ పాలెం మండలం గిరిజన తండా గ్రామాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలుపు తధ్యం

- రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుకు కృషి చేస్తానని హామీ

సత్తుపల్లి, సెప్టెంబర్ 5 (తెలంగాణ పత్రిక)



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలవడం ఖాయమని రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు అభివృద్ధి ప్రదాత, ఆశ ఫౌండేషన్ చైర్మన్, టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఉద్ఘాటించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి కృషి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంటూ. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నూ అధికార కాంగ్రెస్‌ని గెలిపించాలని కోరారు. సంక్షేమం, అభివృద్ధి జోడెద్దుల మాదిరిగా తమ ప్రభుత్వం పని చేస్తోందని వ్యాఖ్యానించారు. హైదరా బాద్‌లో 60 వేలకు పైగా నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశామని గుర్తుచేశారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్,రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తు న్నామని స్పష్టం చేశారు. కొంత మంది పిల్లలను తీసుకొచ్చి సానుభూతితో జూబ్లీహిల్స్ నియోజక వర్గంలో ఓట్లు అడగాలని చూస్తున్నారని విమర్శిం చారు. తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి మాత్రమే ప్రజలు పట్టం కడతారని ఉద్ఘాటించారు. జూబ్లీహిల్స్ ని అభివృద్ధి చేసే బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసుకున్నారని నొక్కిచెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో అధికార కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని కోరారు. ఇక్కడ కూడా డబుల్ బెడ్ రూం ఇళ్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. తమ ప్రభుత్వంలో ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు, అభివృద్ధి ప్రదాత, డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పేర్కొన్నారు.

# దేశ భక్తి - హిందూ ఐక్యతే దేశ రక్షణకు పునాది

- శతాబ్ది ఖండ పథసంచలనంలో జిల్లా బౌద్ధిక్ ప్రముఖ్ కొంగరి సాయికృష్ణ

రాయికల్ అక్టోబర్ 5(తెలంగాణ ప్రతిక):





రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ రాయికల్ ఖండ ఆధ్వర్యంలో శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఆదివారం ఖండ కేంద్రంలో స్వయం సేవకులు ఘనంగా పథసం చలనం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా బౌద్ధిక్ ప్రముఖ్ కొంగరి సాయికృష్ణ ప్రధాన అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఈ దేశంలో పుట్టడం అదృష్టం అయితే, హిందువుగా పుట్టడం మహా అదృష్టం" అని పేర్కొన్నారు. హిందువు లందరూ పార్టీలకు అతీతంగా ఐక్యంగా ఉండి సనాతన ధర్మ పరిరక్షణకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. దేశంలో ఆర్.ఎస్.ఎస్ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజ సర్వాంగీణ వికాసం కోసం కృషి చేస్తోందని అన్నారు. సంఘం శతాబ్దిని పురస్కరించుకుని ఏడు రకాల కార్యక్రమాల ను చేపడుతుందని తెలిపారు. దసరా ఉత్సవాలతో ఈ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని, రెండవ దశలో జనజాగరణ కార్యక్రమాలు, జనవరిలో హిందూ సమ్మేళనాలు, ఫిబ్రవరిలో సద్భావన సదస్సులు, యువ సమ్మేళనాలు, మేధావుల సదస్సులు, చివరగా ప్రతి గ్రామంలో శాఖ ప్రారంభించే కార్యాచరణ కొనసాగుతుందని వివరించారు. దేశ సమాజ పరివర్తన వ్యక్తి పరివర్తన ద్వారానే సాధ్యమని, స్వదేశీ, పర్యావరణ రక్షణ, కుటుంబ వ్యవస్థ బలోపేతం, సామాజిక సామరసత, పౌర విధుల ఆచరణ అనే "పంచ పరివర్తన" భావన సమాజ మార్పుకు పునాది రాళ్లు అవుతాయని చెప్పారు. అసుర శక్తులపై దైవ శక్తి విజయం సాధించిన సందర్భమే విజయదశమి అని, అదే ధర్మ రక్షణ కోసం 1925లో డాక్టర్ హెడ్గేవార్ ఆర్.ఎస్.ఎస్ స్థాపించి దేశంలో ధర్మ ప్రతిష్ఠాపనకు నాంది పలికారని ఆయన స్మరించారు. స్వయం సేవకులు చిన్నతనం నుంచే పిల్లల్లో సాంప్రదాయ, సాంస్కృతిక విలువలను నాటే బాధ్యత వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఖండ కార్యవాహ్ వేల్పుల స్వామి యాదవ్, జిల్లా సహశారీరక్ ప్రముఖ్ నూతికట్ల సత్యం, ఖండ బాధ్యులు దొంగ జితేందర్ రెడ్డి, కుర్మ మల్లారెడ్డి, తోపారపు రవీందర్, ఎద్దండి ముత్యం రాజు, తురగా రాజారెడ్డి, బొమ్మకంటి రాంగోపాల్, గాజెంగి అశోక్, గన్నవరం గంగాధర్, పందిరి లక్ష్మీనర్సయ్య, అంబల్ల శివ, చెంగలి మహేష్, ఆకుల మహేష్, కుర్మ చిన్న మల్లారెడ్డి, వాసం జలంధర్, సద్ది మహిపాల్ రెడ్డి, కుర్ర శ్రీనివాస్, చిలుకమర్రి మదన్ మోహన్ మరియు రాయికల్ నగరంతో పాటు పరిసర గ్రామాల నుండి గణవేషధారి సుమారు 430 మంది స్వయం సేవకులుఈ పథసంచలనంలో పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలి

నర్సాపూర్ ప్రతినిధి. అక్టోబర్ 5 తెలంగాణ పత్రిక



పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు రాకేష్. అన్నారు. శనివారం కౌడిపల్లి మండలంలో పార్టీ కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయనున్న బిజెపి పార్టీ అభ్యర్థులు సిద్ధంగా ఉండాలని జెడ్పిటిసితో పాటు అత్యధికంగా ఎంపీటీసీ సీట్లు గెలుచుకొని ఎంపీపీ కైవసం చేసుకోవాలని కార్యకర్తలకు సూచించారు.పార్టీ తరపున ఎవరినీ అభ్యర్థిగా నియమించిన అందరూ సమిష్టిగా కృషి చేయాలని గ్రామాలలో మండల స్థాయిలో ఎటువంటి గ్రూపు వర్గాలు లేకుండా నాయకులు కార్యకర్తలు కష్టపడి అత్యదిక సంఖ్యలో మన పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు.ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులపై ప్రజలు తిరగబడుతున్నారని గ్రామాలలో కనపడితే నిలదీసే పరిస్థితి నెలకొందని ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా మాయ మాటలతో ప్రజలకు మభ్యపెడుతు కాలయాపన చేస్తున్న ఈ ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు తమ ఓటు ద్వారా బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఎన్నికల మండల ఇంచార్జి పాపగారి రమేష్ గౌడ్ అన్న, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రాజేందర్ అన్న, మండలం అధ్యక్షులు రాకేష్, Sc మోర్చా జిల్లా మెదక్ అధ్యక్షులు నిరుడీ మహిపాల్, బూరుగడ్డ ఉపసర్పంచ్ షేకూలు, వార్డ్ మెంబెర్ దిం గోపాల్,ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, ఓబీసీ మోర్చా మండలం అధ్యక్షులు విష్ణు, మైనారిటీ మోర్చా మండలం అధ్యక్షులు మోమిన్, కిసాన్ మోర్చా మండల.అధ్యక్షులు బాలింగం మండలం ఉపాధ్య క్షులు సుధాకర్, రాజబోయిన వెంకటేష్ ,కార్యదర్శి కృష్ణ,కోశాధికారి నరేష్, బూత్ అధ్యక్షులు బిక్షపతి గౌడ్, లింగం, నంద్యా నాయక్,వనమాల రాజు, నందు, మోహన్ నాయక్, సీనియర్ నాయకులు దేవుల పల్లి నర్సిములు,కొండల్, శ్రీనివాస్ గౌడ్, శ్రీహరి గౌడ్, సూర్య నాయక్, జింక వెంకటేష్,రాజు, శంకర్,భాగయ్య నాయకులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 6 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)





తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదివారం ఖమ్మం జిల్లాలో పలు నియోజకవర్గాల్లో పర్యటిం చారు. పాలేరు, ఖమ్మం, మధిర, సత్తుపల్లి నియోజక వర్గాల్లో జరిగిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కూసుమంచి మండలం రాజుపేట గ్రామంలో కొర్ర రమేష్ నివాసంలో నూతన గృహప్రవేశ వేడుకకు హాజరై దంపతులకు అభినందనలు తెలిపారు. అనంతరం ఖమ్మం నగరంలోని గుర్రం జగన్మోహన్ రావు ఫంక్షన్‌హాల్‌లో 60వ డివిజన్ కార్పొరేటర్ బద్దె నిరంజన్ కుమారుని పంచెకట్టు వేడుక, అలాగే ఎస్.ఆర్. కన్వెన్షన్‌లో కాంగ్రెస్ నాయకుడు భీమ నాధుల అశోక్‌రెడ్డి కుమార్తె ఓణీల అలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు మధిర మండలం ఆత్కూరు గ్రామంలో కంభంపాటి సురేష్ రిసెప్షన్‌కు హాజరైన మంత్రి నూతన దంపతులకు ఆశీర్వాదాలు అందజేశారు. ఇల్లూరులో ఇటీవల వివాహం చేసుకున్న కోట రామారావు కుమారుడు, కోడలిని ఆశీర్వదించారు. మర్లపాడు గ్రామంలో అనారోగ్యంతో మరణించిన యువకుడు లక్ష్మా రెడ్డి కుటుంబాన్ని మంత్రి పరామర్శించి సానుభూతిని తెలిపారు. వేంసూరు మండలం అడసర్లపాడు గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు అట్లూరి సత్యనారాయణరెడ్డి నిర్వహించిన చండీహెూ మంలో పాల్గొని పూజలు చేశారు. కుంచపర్తి గ్రామంలో కుక్కపల్లి రామకృష్ణ కుమారుడు, కోడలిని ఆశీర్వదించిన మంత్రి, శంభునిగూడెం గ్రామంలో అర్వపల్లి నరసింహారావు కుమారుని రిసెప్షన్‌లో పాల్గొన్నారు.

# యువజన మిత్రుల అలయ్ బలయ్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ, అక్టోబర్ 05, తెలంగాణ పత్రిక:

యువజన మిత్రుల అలయ్ బలయ్ కార్యక్రమం ఆదివారం గజ్వేల్లో ఘనంగా జరిగింది. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీతో పాటు వర్గల్, జగదేవ్ పూర్, మర్కుక్, రాయపోల్ మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన యువజన నాయకులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ యువత విద్య, వ్యాపార, రాజకీయ, సేవా రంగాల్లో రాణించి తమదైన ముద్ర వేయాలన్నారు. రాబోవు కాలం యువతదేనని, పార్టీల కతీతంగా యువతను ప్రోత్సహించి సమాజ అభివృద్ధిలో భాగస్వాములను చేయాలని పిలుపునిచ్చారు. గజ్వేల్ పట్టణంలో అలయ్ బలయ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అభినందనీయమని, ప్రతియేటా పార్టీలకతీతంగా అన్ని వర్గాల యువతను భాగస్వాములను చేస్తూ మరింత ఘనంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. అనంతరం పీహెచ్డీ పూర్తి చేసి డాక్టరేట్ను పొందిన దేశబోయిన నర్సింలు,



గంగాల నరేష్, ఎక్సైజ్ ఎస్ఐగా ఉద్యోగం పొందిన సలీంలను ఆత్మీయ యువజన మిత్రుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాల్లో కొనసాగుతున్న యువజన మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ఊరుకొండ పేటలో గార్వి షరీఫ్ పండుగ వేడుకలు



ఊరుకొండ అక్టోబర్ 05 (తెలంగాణ పత్రిక)

నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఊరుకొండ పేటలో ఆదివారం రోజు ఘనంగా గ్యార్వి షరీఫ్ వేడుకలు ముస్లిం సోదరులు జరుపుకున్నారు. జామా మజీద్ నుండి మహబూబ్సాని దర్గావరకు ర్యాలీగా వెళ్లి మహబూబ్సాని దర్గా దగ్గర ప్రార్థనలు చేశారు. తదనంతరం భోజనం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున మైనార్టీ గ్రామ పెద్దలు, మైనారిటీ సోదరులు, పిల్లలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం

వేములవాడ, అక్టోబర్, 05, తెలంగాణ పత్రిక.

ఆర్ఎస్ఎస్ వేములవాడ ఖండ పథ సంచలన్ ఆర్ఎస్ఎస్ కరినగర్ మండల ఏక్ ప్రభారి విశ్రాంత ఉపాధ్యాయులు శ్రీ జక్కుల సత్యనారాయణ మూర్తి. ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్ ఎస్ ఎస్ వేములవాడ ఖండ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణ పురవీధుల గుండా ఆర్ఎస్ఎస్ కార్యకర్తల పథసంచలన్ జరిగింది.అనంతరం స్థానిక పద్మశాలి సంఘ భవనంలో జరిగిన కార్యక్రమంలో ప్రధాన వక్తగా విచ్చేసినశ విశ్రాంత ఉపాధ్యాయులు, ఆర్ఎస్ఎస్ కరినగర మండల ఏక్ ప్రభారి శ్రీ జక్కుల సత్యనారాయణ మూర్తి గారు గారు పాల్గొని ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ" 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు, హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొంది స్తుందని పేర్కొన్నారు, హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత, కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం మరియు పర్యావరణ పరిరక్షణ,పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు.



ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు". ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ మరియు పరిసర గ్రామాల స్వయం సేవకులు మరియు వివిధ సంఘ క్షేత్రాల కార్యకర్తలు పాల్గొన్నారని ఖండ కార్యవాహ శ్రీ కొండం పుల్లారెడ్డి గారు తెలిపారు.

## పదవ తరగతి విద్యార్థుల రజతోత్సవ వేడుకలు



గొల్లపల్లి అక్టోబర్ 05 తెలంగాణ పత్రిక

గొల్లపల్లి మండల కేంద్రంలో లోని ఎస్ఎస్సి 2000 పదవ తరగతి విద్యార్థుల రజతోత్సవ వేడుకలు ఆదివారం ప్రైవేటు ఫంక్షన్ హాల్ ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా 25 సంవత్సరాల తర్వాత కలుసుకున్న మిత్రులను చూసి ఒకరికొకరు ఆనాటి మధుర జ్ఞాపకాలను చేసిన అల్లరి పనులను విద్యాబుద్ధులు నేర్పిన గురువులను స్మరించుకొని విద్యార్థులుగా మారిపోయి అలనాటి రోజులను పాఠశాలలో గడిపిన మధుర క్షణాలను మరొకసారి గుర్తుకు తెచ్చుకొని సంతోషంతో ఉప్పొంగిపోయారు ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన బయాలజీ టీచర్ శ్రీనివాస చారి ని ముఖ్యఅతిథిగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా 25 సంవత్సరాల తర్వాత కలిసినందుకు మిత్రులంతా ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకొని మిత్రులలో ఎవరైనా ఆపదలో ఉంటే ఆపదలో ఉంటే మొహమాటం లేకుండా తెలియజేయాలని సహాయం చేసేందుకు మిత్రులందరు ఎల్లవేళలా ముందుకు వస్తామని ఒకరికొకరం సహాయం చేసుకోవాలని తెలియజేశారు.

# సీఎం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి





– మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్

కామారెడ్డి ,అక్టోబర్ 5 (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.10 వేలు ఇస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి హామీని నిలబెట్టుకోవాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ డిమాండ్ చేశారు. వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం నాగిరెడ్డిపేట మండలంలో ఆదివారం మాజీ మంత్రులు హరీశ్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జాజుల సురేందర్ తో కలిసి పర్యటించారు. వరద బాధిత రైతులతో మాట్లాడి నష్టం జరిగిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం హరీష్ రావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ వరదలతో పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి తక్షణమే రూ. పదివేల ఆర్థిక సాయం ప్రకటించారన్నారు. గడిచిన నెల రోజులు ఆ నష్ట పరిహారం రైతులకు అందలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రెండు పంటలకు రైతుబంధు ఇవ్వడంలేదని, రైతులకు యూరియా దొరకడం లేదని దుయ్యబట్టారు. సన్న వడ్లకు బోనస్ ఇస్తామన హామీ సైతం నెరవేర్చడం లేదని మండిపడ్డారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జనార్దన్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంటలో ఆర్ఎస్ఎస్ ఘన ర్యాలీ



ఇల్లంతకుంట, అక్టోబర్ 5 తెలంగాణ పత్రిక

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ ఇల్లంతకుంట ఖండ ఆధ్వర్యంలో ఆదివారం ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఘన ర్యాలీ నిర్వహించారు. స్వయంసేవకులు దేశభక్తి నినాదాలతో ర్యాలీలో పాల్గొని ప్రజల్లో సామాజిక సమరసత, జాతీయ ఏకత్వం మరియు సాంస్కృతిక విలువల పరిరక్షణపై అవగాహన పెంచడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు, నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జీవితం పై విరక్తి చెంది ఉరి వేసుకొని యువకుడి మృతి



గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 5

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముచెర్ల గ్రామానికి చెందిన కొల సతీష్ తండ్రి అంతయ్య 38 సంవత్సరాల యువకుడు అనే అతడు జీవనోపాధి నిమిత్తం గల్ఫ్ దేశం వెళ్లి తిరిగి నాలుగు సంవత్సరాలు క్రితం ఇంటికి తిరిగి వచ్చినాడు అప్పటినుండి ఏలాంటి పనులు లేక తాగుడికి బానిసై ఆర్థిక సమస్యలతో మానసికంగా కృంగిపోయి జీవితంపై విరక్తి చెంది ఆదివారం రోజు ఉదయం దాదాపు 6:30 గంటలకు తన ఇంటిలో ఫ్యాన్ కు చీరతో ఉరివేసుకొని చనిపోయారని తన భార్య కోల జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై పి అనిల్ కుమార్ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.

## ఘనంగా మాజీ ఎంపీ కాక వెంకటస్వామి 96వ జయంతి



పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 5 ( తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి మాజీ ఎంపీ కాకా వెంకటస్వామి 96 వ జయంతి సందర్భంగా పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో కొలనూర్ రైల్వే గేట్ వద్ద వారి ఫోటోకు పూలమాలవేసి కొవ్వొత్తులు వెలిగించి ఘనంగా నివాళులు అర్పించారు కేంద్ర కార్మికశాఖ మంత్రిగా ఉన్న సమయంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కాక చేసిన కృషి మరువలేనిది సీడబ్ల్యూలో ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుకు తీర్మానం చేయించిన ఘనత కాకా వెంకటస్వామిదని పలువురు కొనియాడారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎస్పి రాజయ్య గౌడ్ ఓదెల మల్లికార్జున టెంపుల్ డైరెక్టర్ జంగంకొమురయ్య యాదవ్, గాజుల శివశంకర్, కందుల అశోక్ పటేల్,జంగంకొము రయ్య,వేల్పుల కుమార్ యాదవ్, తుమ్మల కొండయ్య, గుండేటి ఐలయ్య,పంది నరసయ్య తుమ్మల సంపత్, ఆవుల రాజయ్య, పంది అంజయ్య తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పాలేరు నియోజకవర్గం ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ



(తెలంగాణ పత్రిక అక్టోబర్ 6 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

మండల పరిధిలోని జింకలగూడెం గ్రామానికి చెందిన గ్రేటర్ ఇన్ఫ్రా చైర్మన్ సయ్యద్ ఇమామ్ సోదరుడు అయిన సయ్యద్ సిలార్ సాహెబ్ కుమారుడు అయిన సయ్యద్ మౌలానా జునైద్ రిసెప్షన్ కు వెళ్లి నూతన వధువరులకు శుభాకాంక్షలు తెలియజేసిన గ్రేటర్ ఇన్ఫ్రా చైర్మన్ సయ్యద్ ఇమామ్ పాలేరు నియోజకవర్గం ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ తిరుమలాయపాలెం మండల కాంగ్రెస్ నాయకులు బత్తుల రవికుమార్ సయ్యద్ ఇమామ్ సయ్యద్ సైదా షేక్ అన్వర్ సయ్యద్ చిన్న సైదా సయ్యద్ సైదా జాఫర్ అజీమ్ నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లంతకుంటలో బీజేపీ పార్టీ స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం



ఃఇల్లంతకుంట, అక్టోబర్ 5 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ బూత్ అధ్యక్షులు, ఎంపీటీసీ, జడ్పిటిసి , ఆశావాహుల సమావేశం ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ, ఇల్లంతకుంట స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల విజయమే లక్ష్యమని పేర్కొన్నారు. "ప్రజలు కాంగ్రెస్, టీఆర్ఎస్‌లపై విసిగిపోగా, బీజేపీ వైపు దృష్టి పెట్టడం ప్రారంభించారు. అని అన్నారు. ఈసమావేశంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర బీజేపీ ఓబీసీ కార్యవర్గ సభ్యులు, అడిచర్ల రాజు , సంఘ నరేష్ పాల్గొన్నారు. అడిచర్ల రాజు మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులే విజయం సాధిస్తారని, ఏ ఎన్నికలు వచ్చినా బీజేపీ అభ్యర్థులే ఆధిపత్యం చూపిస్తారని తెలిపారు. అవకాశాలు అందిన అభ్యర్థులపై కార్యకర్తలు సమిష్టంగా పనిచేయాలని, పార్టీ విజయానికి వెనుకంజ వేయకుండా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు, ఎంపీటీసీ, జడ్పిటిసి, ఆశావాహులు, బీజేపీ రాష్ట్ర, జిల్లా మరియు మండల నాయకులు పాల్గొన్నారు.

# బీసీ కాలనీ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

-అధ్యక్షులుగా ఎర్ర గిరిధర్



బోయినిపల్లి, అక్టోబర్05, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తడగొండ బీసీ కాలనీలో యువకులు ఆదివారం సమావేశం ఏర్పాటు చేసుకొని నూతనంగా బీసీ కాలనీ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. ప్రెసిడెంట్ గా ఎర్ర గిరిధర్, వైస్ ప్రెసిడెంట్ ఎస్.కె గౌషాత్ , సెక్రెటరీ బొమ్మన ప్రదీప్, క్యాషియర్ గరిగంటి వెంకటేష్, గౌరవ అధ్యక్షులుగా దూస వెంకటేష్ , ముఖ్య సలహాదారుడు దూస సంజీవ్, కార్యవర్గ సభ్యులు బత్తిని రాజు, ఎస్.కె.షాదుల్ , పిట్టల అఖిల్ , ఎర్ర చరణ్ , ఊకంటి సతీష్ లను ఎన్నుకున్నారు. ఈ నూతన కార్యవర్గ ఎన్నికకు సహకరించిన కమిటీ సభ్యులకు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# దుర్గ మాత సేవా సమితి కమిటీ సభ్యుల నూతన కార్యవర్గం ఎన్నిక



బోయినిపల్లి, అక్టోబర్ 05,తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం మాల్కపూర్ గ్రామంలో శ్రీ దుర్గ మాత సేవా సమితి కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా నూతన కార్య వర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా బొంగోని ప్రసాద్, ఉపాధ్యక్షులుగా చాంద్, కోశాధికారిగా గుంటుకు బాలక్రిష్ణ, ప్రధాన కార్యదర్శిగా జాగిరి వేణు, కార్యదర్శిగా ఏడపల్లి ధర్మేంద్రలను ఎన్నుకోవడం జరిగింది.

# అంబేద్కర్ జన్మస్థలంలో నామినేషన్ పేపర్ పత్రాలు

మునగాల - ప్రతినిధి, అక్టోబర్ 5, తెలంగాణ పత్రిక



సామాజిక కార్యకర్త, బహుజన నాయకుడురాయిరాల సుమన్ బరకత్ గూడెం గ్రామంలో ఎంపీటీసీ పోటీలో ఉంటున్నట్టు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ తన నామినేషన్ పేపర్స్ ను భారత రాజ్యాంగ ప్రతులని అంబేద్కర్ జన్మస్థలం అయిన మావో లో అంబేద్కర్ స్మరకం నందు ఉంచి ఆశీర్వదించమని వేడుకోవటం జరిగిందని తెలిపారు. రిజర్వేషన్ నీ మారిస్తే అంబేద్కర్ జన్మస్థలం నుండి తెచ్చిన నామినేషన్ పత్రాలను అంబేద్కర్ వాదులకి అందజేస్తానని తెలిపారు. దశాబ్దం కాలం నుండి సామజిక కార్యకర్తగా అనేక కార్యక్రమాలు చేస్తూ, అంబేదర్ రిజన్ని వ్యాప్తి చేస్తూ, ఆయన ఆశయాలకోసం పని చేస్తూ, బహుజన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడుతూ, కుల మత జాతి బేదం లేకుండా ప్రతి ఒక్కరి కష్టంలో అండగా ఉంటూ, గ్రామ అభివృద్ధి కోసం పని చేస్తున్న తనకి గ్రామ ప్రజలు ఈ ఎలక్షన్ లో తోడుగా ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రముఖ జర్నలిస్ట్ బాబురావు ఆధ్వర్యంలో ఘనంగా కాకా వెంకటస్వామి జన్మదిన వేడుకలు

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 6 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

కాంగ్రెస్ పార్టీ సీనియర్ దివంగత నేత మాజీ కేంద్ర మంత్రివర్యులు గడ్డం వెంకటస్వామి అలియాస్ కాకా 96వ జయంతి వేడుకలను ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ ఇండియన్ జర్నలిస్టుల యూనియన్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు మానవ హక్కుల పరిరక్షణ సంస్థ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి,డాక్టర్ మోటపోతుల బాబురావు ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు .ఆదివారం ఖమ్మం పట్టణంలోని మన ఆశ్రమం వెల్ఫేర్ సొసైటీ వృద్ధాశ్రమలో దివంగత కాక వెంకటస్వామి 96వ జయంతి వేడుకలు సందర్భంగా బాబురావు వృద్ధులకు,వివిధ రకాల మానసిక వికలాంగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన బాబురావు మాట్లాడుతూదివంగత కాంగ్రెస్ పార్టీ సి డబ్ల్యూ సి సభ్యులు,మాజీ కేంద్ర మంత్రివర్యులు ఉమ్మడి రాష్ట్రంలో పిసిసి అధ్యక్షుడిగా పనిచేసిన మహానేత జన్మదిన వేడుకల సందర్భంగా వృద్ధాశ్రమంలో ఈ విధమైనటువంటి సేవా కార్యక్రమాలు చేయటం తమకెంతో సంతోషంగా ఉందని చెప్పారు.వారు కాంగ్రెస్ పార్టీలో వివిధ హెూదాల్లో పనిచేసి బడుగు బలహీన వర్గాలకు కార్మికులకు ఎన్నో సేవలు చేసి





హక్కులు కల్పించి కార్మికుల హక్కుల పరిరక్షణకు సామాజిక సమానత్వం కోసం ఆయన రూపొందించిన చట్టాలు నేటికీ ఆదర్శంగా ఉన్నాయని చెప్పి కొనియాడారు.తాడిత పీడిత వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన మహా నాయకుడు ప్రత్యేక తెలంగాణ సాధనలో తొలి దశ నుంచి ఆయన చూపిన మార్గంలోనే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని చెప్పారు.సమాజంలో ప్రతి వర్గం అభివృద్ధికి కృషిచేసి ఎందరో జీవితాల్లో వెలుగులు నింపి పేద వర్గాలకు ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇప్పించి గుడిసెల వెంకటస్వామిగా పేరుపొందిన మహా నాయకుడు స్ఫూర్తితో యువతీ యువకులు ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు.వారి ఆశయాలను సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లి ఈ సమాజం యొక్క అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ కీలక పాత్ర పోషించి ఆ మహనీయుల యొక్క స్ఫూర్తితో ముందుకు సాగాలని బాబురావు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోతొలుత కాక జన్మదినం సందర్భంగా స్వీట్లు పంపిణీ చేసి అనంతరం వారి చిత్రపటానికి ఘనమైన నివాళులర్పించి అనంతరం సేవా కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు చింతల రవి కరాటి వేణు నీరుడు రాంబాబు ఆశ్రమ నిర్వాహకులు ఎస్కే మౌలా ఆలీ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళిని ఉల్లంగిస్తే కఠిన చర్యలు: ఎస్సై అశోక్

లోకేశ్వరం అక్టోబర్ 05 ( తెలంగాణ పత్రిక):

స్థానిక సంస్థల ఎన్నిక దృష్ట్యా అమలులో ఉన్న ఎన్నికల కోడ్‌ను ఎవరైనా ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని లోకేశ్వరం ఎస్ఐ అశోక్ హెచ్చరించారు. ఆదివారం మండలంలోని రాయపూర్ కాండ్లీ గ్రామంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేసారు. ఈ నేపథ్యంలో ఎన్నికల ప్రచారం, ర్యాలీలు తదితర కార్యక్రమాల కోసం సంబంధిత అధికారులను సంప్రదించి నిబంధనల ప్రకారం నిర్వహించుకోవాలని సూచించారు. అంతేకాకుండా ఇతర పార్టీల వారిని కించపరిచి వారి మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరించడం కూడా కోడ్ ఉల్లంఘన కిందకే వస్తుందని తెలిపారు. నేరుగానైన లేదా వివిధ ప్రసార మాధ్యమాలు లేదా సామాజి క మాధ్యమాల్లో వ్యవహరించి ఎన్నికల నియమావళి ఉల్లంఘనలకు పాల్పడితే తగు చర్యలు





తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల సందర్భంగా కోడ్ అమలులో ఉన్నందున ప్రతి ఒక్కరూ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకూడదని స్పష్టం చేశారు. రూ.50 వేలకు మించి నగదును రవాణా చేయకూడదని పేర్కొన్నారు. ఎక్కువ మొత్తంలో నగదును తీసుకెళ్తే తప్పనిసరిగా రశీదులు చూపించాలన్నారు. లేదంటే డబ్బులను సీజ్ చేసి కోర్టుకు తరలిస్తామన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఓటర్లు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బీసీలకు న్యాయం సాధించే వరకు పోరాటం కొనసాగుతుంది

-సుప్రీం, హైకోర్టుల్లో విచారణల ముంగిట

అఖిలపక్షం పూర్తి మద్దతు

-పొలాస నరేందర్

సిరిసిల్ల ప్రతినిధి, అక్టోబర్ 05, తెలంగాణ పత్రిక

బీసీల రిజర్వేషన్ల విషయంలో వ్యతిరేక శక్తులు కోర్టులను ఆశ్రయిస్తూ అడ్డుపడుతున్నప్పటికీ, తమ పోరాటం ఆగదని, ఏ దశలోనూ వెనక్కి తగ్గబోమని బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్-ఉత్తర తెలంగాణ జిల్లా అధ్యక్షుడు పొలాస నరేందర్ స్పష్టం చేశారు. ఇంటింటా కుటుంబ కులగణన సర్వేలో బీసీ జనాభా 56.33 శాతంగా ఉన్నప్పటికీ, కేవలం 42 శాతం రిజర్వేషన్లకే పరిమితమవుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం జీవో 9ను తీసుకువచ్చిందని ఆయన తెలిపారు. అయితే, ఈ జీవోపై హైకోర్టు, సుప్రీం కోర్టుల్లో వ్యతిరేక పిటిషన్లు దాఖలైన నేపథ్యంలో అక్టోబర్ 6న సుప్రీం కోర్టులో, 8న హైకోర్టులో



విచారణ జరగనుంది. "వ్యతిరేక తీర్పు వచ్చినా, ప్రభుత్వం వెనుకడుగు వేయకుండ కోర్టులతో, కేంద్రంతో పోరాడాలి. బీసీల రిజర్వేషన్లను అడ్డుకునే శక్తులకు వచ్చే ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్తారు," అని నరేందర్ హెచ్చరించారు. గవర్నర్ ఆమోదించని ఆర్డినెన్స్ బాధాకరం ఇప్పటికే బీసీలకు రిజర్వేషన్లు పెంచే రెండు బిల్లులను ఉభయ సభలలో ఏకగ్రీవంగా ఆమోదించి, గవర్నర్ ద్వారా రాష్ట్రపతికి పంపినట్లు ఆయన గుర్తు చేశారు. కానీ గవర్నర్ ఆర్డినెన్స్‌కు ముద్ర వేయకపోవడం బాధాకరమన్నారు. దీనితోనే రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ, మున్సిపల్ చట్టాల్లో సవరణలు చేసి జీవో 9ని విడుదల చేసి, ఎన్నికల షెడ్యూల్ ప్రకటించింది. కేసుల ప్రభావంతో ఎన్నికలపై అయోమయం జీవో 9పై వ్యతిరేకంగా దాఖలైన కేసులపై తీర్పు ఎలా వస్తుందో అన్న ఆందోళన బీసీ ఎన్నికల ఆశావాహులలో కనిపిస్తోంది. వ్యతిరేక తీర్పు వస్తే పాత రిజర్వేషన్లతోనే ఎన్నికలు జరుపుతారా? లేక ఎన్నికలు వాయిదా వేస్తారా? అన్న సందేహాలు నెలకొన్నాయి. అఖిలపక్షానికి వినతితో ముందుకు ఈ పరిస్థితుల్లో బీసీలకు న్యాయం జరిగేందుకు అఖిలపక్షం పూర్తిగా మద్దతు ఇస్తుందని, కోర్టులను, గవర్నర్‌ను, రాష్ట్రపతిని ఒప్పించి జీవో 9ను అమలు చేయాల్సిన అవసరం ఉందని నరేందర్ విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా కాక జయంతి వేడుకలు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 5

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో జాతీయ మాలల ఐక్య వేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో పంచశీల విజ్ఞాన కేంద్రంలో స్వర్గీయ గడ్డం వెంకటస్వామి జయంతిని పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు బడుగు బలహీన వర్గాల కోసం ఎంతో కృషి చేశారని, 75 వేల మందికి పక్కా ఇళ్లను నిర్మించారనీ, ఏకకాలంలో 100కు పైగా సంఘాలకు అధ్యక్షుడిగా పనిచేశారనీ కార్మిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు వివిధ కార్మిక రంగాలలో పనిచేసిన కార్మికులకు పెన్షన్ ప్రవేశపెట్టారాణి ,వారి ఆశయాలను ముందుకు కొనసాగించాలని, జాతీయ మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన కాక 1969లో తొలి తెలంగాణ ఉద్యమంలో ముషీరాబాద్ జైల్లో బుల్లెట్ గాయలతో జైలు జీవితం గడిపి తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన ఘనత గుడిసెల వెంకటస్వామి కాకదే సోనియాగాంధీతో మాట్లాడి తెలంగాణ కోసం పూర్తి వివరాలు సోనియా గాంధీకి వివరించిన వ్యక్తి కాక ఈరోజు రిటైర్ అయిన ఎంప్లాయిస్ ఉద్యోగస్తులకు పింఛన్ మంజూరు చేయించిన ఘనత కాకదే ఈరోజు రేషన్ బియ్యం తీసుకుంటున్నామంటే కాక చేసిన పుణ్యమే సింగరేణి కార్మికుల కోసం కృషి చేసిన ఘనత కాకాదే మాల జాతికి ఎంతో కృషి చేశారు స్వర్గీయ వెంకట స్వామి అంబేద్కర్ ఆశయాలను భుజాన వేసుకొని దళిత జాతి కోసం ఎంతో సేవ చేశారు వారి ఆశలను కొనసాగిస్తూ జాతి కోసం



పనిచేయాలని జాతీయ మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జాతీయ మాలల ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్ల శివ శ్రీనివాస్ కుమార్ నాయకులు టేకుమల్ల బాలయ్య బరిగేల అభిలాష్ తోడేటి సుదర్శన్ దోసల వికాస్ బాబు టేకుమల్ల రాజు జీడిరమేష్ మద్దెల బాల్ దోసల రామచంద్రం పత్తిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కమ్మర్ పల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సీపీ సాయి చైతన్య

ఉమ్మడి నిజామాబాద్ బ్యూరో, అక్టోబర్ 05, (తెలంగాణ పత్రిక)

ఆదివారం నాడు మధ్యాహ్నం సమయంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య,కమ్మర్పల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్థానిక ఎన్నికలు సజావుగా జరగడానికి కావలసిన అన్నిరకాల ముందస్తు ఏర్పాట్లను చేసుకోవాలని, గత ఎన్నికలలో చెడు నడత కలిగిన వారిని ముందుగానే గుర్తించి బైండోవర్ చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిదిలో గల పోలింగ్ స్టేషన్స్ మరియు పోలింగ్ లోకేషన్స్ గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ప్రతి పోలింగ్ స్టేషన్ ను తప్పనిసరిగా సందర్శించి అక్కడి పరిస్థితులను తెలుసుకొని ఉండాలని, పోలింగ్ కేంద్రాలలో ఉండవలసిన కనీస వసతుల గురించి సమాచారం అందించాలని అన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ చుట్టుపక్కల బ్యారక్ లను తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వివిధ రకాల ఫైల్స్ ను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. పోలీస్ విభాగము నిర్విరామముగా నిర్వహిస్తున్న పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజల యొక్క భద్రత మరియు శాంతి భద్రతల పరిరక్షణ కోసం తీసుకోవలసిన చర్యలపై పలు సూచనలు ఇవ్వడం జరిగింది. కమ్మర్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రికార్డ్ లను పరిశీలిస్తూ, అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల చేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని, ప్రతి కేసులో నాణ్యమైన






ఇన్వెస్టిగేషన్ చేయాలని సబ్ ఇన్స్పెక్టర్ కు సూచనలు చేశారు. ఈ పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ నేరాల జరుగుతున్నాయని, సైబర్ క్రైమ్స్ గురించి వివిధ పాఠశాలలు , కళాశాలలో మరియు సోషల్ మీడియా ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలలో విలేజ్ పోలీస్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తూ ప్రజలతో మమేకమై గ్రామాలలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేసి , అట్టి గ్రామాలలో ఉన్నటువంటి సమాచారము తమపై స్థాయి అధికారులకు ఎల్లప్పుడూ చేరవేయాలి అన్నారు. ఈ పోలీస్ స్టేషన్ జిల్లా బోర్డర్ సరిహద్దు లో ఉన్నందున అక్కడి నుండి ఇక్కడికి వచ్చి వెళ్లే వారిపై నిఘా వ్యవస్థ పటిష్ట పరిచి అక్కడి పోలీసు సిబ్బందితో సత్సంబంధాలు మెరుగుపరుచుకోవాలని ఆదేశాలు జారిచేసారు.ప్రతి రోజు ట్రాఫిక్ సమస్య అధిగమించడానికి ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ చేయాలని సూచించారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పలు సూచనలు చేశారు. సులభ మార్గంలో అధిక డబ్బులు సంపాధించాలనే అత్యాశతో యువత ఆన్లైన్ బెట్టింగ్స్ ఆన్లైన్ గేమ్స్ ఆడుతూ, సైబర్ మోసగాళ్ళ చేతిలో చిక్కి డబ్బులు కోల్పోతూ అప్పులు చేసి, చేసిన అప్పులను తీర్చలేక తనువును చాలిస్తున్నారని అన్నారు. గేమింగ్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ అధికారులు మరియు సిబ్బంది ప్రతిక్షణం తమ హెడ్ క్వార్టర్స్ లో అందుబాటులో ఉండాలని, దూర ప్రాంతాల నుండి ప్రయాణాలకు దూరంగా ఉండాలని, సిబ్బంది ప్రతి ఆరు నెలలకు ఒకసారి తమ హెల్త్ చెకప్ చేయించుకోవాలని, ముఖ్యంగా బైక్ నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. ట్రాఫిక్ రూల్స్ ను పాటిస్తూ ఇతరులకు ఆదర్శంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భీంగల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, కమ్మర్పల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అనిల్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ మరియు కానిస్టేబుల్ లు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లాలో తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పర్యటన

(తెలంగాణ పత్రిక)పాలేరు అక్టోబర్ 05

పాలేరు,ఖమ్మం, ఆదివారం తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదివారం ఖమ్మం జిల్లాలో పలు నియోజకవర్గాల్లో పర్యటించారు. పాలేరు, ఖమ్మం, మధిర, సత్తుపల్లి నియోజకవర్గాల్లో జరిగిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కూసుమంచి మండలం రాజుపేట గ్రామంలో కొర్ర రమేష్ నివాసంలో నూతన గృహప్రవేశ వేడుకకు హాజరై దంపతులకు అభినందనలు తెలిపారు. అనంతరం ఖమ్మం నగరంలోని గుర్రం జగన్మోహన్‌రావు ఫంక్షన్‌హాల్‌లో 60వ డివిజన్ కార్పొరేటర్ బద్దె నిరంజన్ కుమారుని పంచెకట్టు వేడుక, అలాగే ఎస్.ఆర్. కన్వెన్షన్‌లో కాంగ్రెస్ నాయకుడు భీమనాధుల అశోక్‌రెడ్డి కుమార్తె



ఓణీల అలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. మధిర మండలం ఆత్కూరు గ్రామంలో కంభంపాటి సురేష్ రిసెప్షన్‌కు హాజరైన మంత్రి నూతన దంపతులకు ఆశీర్వాదాలు అందజేశారు. ఇల్లూరులో ఇటీవల వివాహం చేసుకున్న కోట రామారావు కుమారుడు, కోడలిని ఆశీర్వదించారు. మర్లపాడు గ్రామంలో అనారోగ్యంతో మరణించిన యువకుడు లక్ష్మా రెడ్డి కుటుంబాన్ని మంత్రి పరామర్శించి సానుభూతిని తెలిపారు. వేంసూరు మండలం అడసర్లపాడు గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు అట్లూరి సత్యనారాయణరెడ్డి నిర్వహించిన చండీహోమంలో పాల్గొని పూజలు చేశారు. కుంచపర్తి గ్రామంలో కుక్కపల్లి రామకృష్ణ కుమారుడు, కోడలిని ఆశీర్వదించిన మంత్రి, శంభునిగూడెం గ్రామంలో అర్వపల్లి నరసింహారావు కుమారుని రిసెప్షన్‌లో పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపు లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలి

-కార్యకర్తలకు బిఆర్ఎస్ అండగా ఉంటుంది

-డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్య నాయక్.

డోర్నకల్ అక్టోబర్5 (తెలంగాణ పత్రిక)

మహబూబ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం లోని దంతాలపల్లి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం విజయవంతంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రెడ్య నాయక్ హాజరై నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్య నాయక్ మాట్లాడుతూ అధికారంలో లేకున్నా ప్రతి గ్రామ గ్రామాన బిఆర్ఎస్ జెండా ఎగరాలని మాజీ ఎమ్మెల్యే అన్నారు. ఈ సమావేశం నిర్వహించుకున్నామని,



బిఆర్ఎస్ కెసిఆర్ ప్రభుత్వంలో చేసినటువంటి సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరవేసే విధంగా నాయకులు పనిచేయాలని, ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో మెలగాలని పార్టీకి వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తే వారిని పార్టీ నుండి తొలగిస్తామన్నారు. ఎంపీటీసీ మరియు జెడ్పిటిసి స్థానాల్లో నిలువబోయే నాయకులు సమన్వయతో పని చేసుకుని ఎవరికీ పార్టీ బీఫామ్ ఇచ్చిన కలిసికట్టుగా పని చేసి బిఆర్ఎస్ పార్టీ గెలిచే విధంగా కష్టపడాలి అన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలను ప్రజల్లో వివరించి ఓటును అడగాలన్నారు. బిఆర్ఎస్ హయంలో ప్రజా సంక్షేమమే దేహంగా పనిచేశామన్నారు. ఈ కార్యక్రమంలోమాజీ జెడ్పి వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులునూకల గౌతంరెడ్డి,మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు ఓలాద్రి మల్లారెడ్డి,యూత్ అధ్యక్షులు వీరబోయిన కిషోర్, మాజీ సర్పంచ్ నాగిరెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ధర్మారపు వేణు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాచన్ పల్లి, బాబానగర్ గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

-ముత్యాల సునీల్ కుమార్

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 05, (తెలంగాణ పత్రిక)

భీంగల్ మండలం బాచన్ పల్లి, బాబానగర్ గ్రామాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఈరోజు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. బాబానగర్ గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మంద రాజేష్, గ్రామ అధ్యక్షుడు రాజేందర్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన రాజశేఖర్, రాజేష్,రాజన్న, నవీన్, అభిషేక్, సాయిరాం, సందీప్, దయసాగర్,మధు, రాహుల్,సాయి చంద్,ఎర్రన్న,ప్రితం కాంగ్రెస్



పార్టిలో చేరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు అరవింద్,రమేష్, అనిల్, నితిష్ పాల్గొన్నారు. అలాగే బాచన్ పల్లి గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో బండారి లింబాద్రి, మంతెన నరేందర్, వన్నెల చిన్నయ్య, వెల్డింగ్ ప్రదీప్, చాగంటి గంగాధర్, అట్టిమల్ల ప్రదీప్, అట్టి మల్ల కపిల్, అట్టి మల్ల రాములు, కనుక కిషన్, అట్టుమల్ల బాలయ్య, దొణకంటి గంగ ప్రసాద్, ఆటో కిషన్, ప్రమోద్, అట్టుమల్ల బాలయ్య, చిన్న బాలయ్య, కైరా రుతిక్, ఏనుగంటి గోవర్ధన్ ఉన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కన్నె సురేందర్, వేముగంటి ప్రాజెక్ట్ ఛైర్మన్ బచన్ పల్లి రాజేశ్వర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బోదిరె స్వామి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు జె జె నర్సయ్య నాగేంద్ర, వాక మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# గౌడ సంఘం నూతన కార్యవర్గ ఏకగ్రీవంగా ఎన్నిక

కొడిమ్యాల. అక్టోబర్ 05 ( తెలంగాణ పత్రిక. )

కోడిమ్యాల మండలం కేంద్రంలో గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం రోజున సభ్యుల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గుర్రం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి నేరెళ్ల లక్ష్మణ్, ఉపాధ్యక్షులుగా గర్వందుల రాజమౌళి, కోశాధికారిగా నాగుల తిరుపతి, లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# భారీ వర్షానికి- నిలిచిన రాకపోకలు




పెద్దపల్లి, నియోజకవర్గం అక్టోబర్ 05:(తెలంగాణ పత్రిక)

పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామం వద్ద రైల్వే అండర్పాస్ వరద నీటితో నిండి వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఆదివారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి అందరు పాస్ బ్రిడ్జి కింది భాగంలో వరద నీరంతా నిలిచి ఎస్సారెస్పీ ప్రధాన నీటి కాలువను తలపిస్తోంది.దీంతో పెద్దపల్లి జిల్లా కేంద్రం నుండి కొత్తపల్లి, కొలనూర్, పోత్కపల్లి, ఓదెల, కాల్వ శ్రీరాంపూర్ మండలాల గ్రామాలకు రాక పోకలు పూర్తిగా నిలిచిపోయి ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. కాల్వ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ట్రాక్టర్ రైల్వే అండర్ బ్రిడ్జిలో చిక్కుకుపోయి త్రుటిలో డ్రైవర్ చాకచక్యంగా తప్పించుకున్నారు. రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి కింద వర్షం నీరు పోయేందుకు పైపులు ఏర్పాటు చేసిన ఆ నీరంతా వెళ్లడం లేదు. ట్రాక్టర్ ట్యాంకర్ ద్వారా తొలగించి చర్యలు చేపట్టిన వరద నీరు ఇంకా చేరుతుండడంతో బ్రిడ్జి కింద నుండి రాకపోకలు సాగడం లేదు. రైల్వే అధికారులు శాశ్వత పరిష్కారం చర్యలు చేపట్టాలని మూసిన రైల్వే గేటును పునరుద్ధరిస్తే ఇలాంటి పరిస్థితుల్లో ప్రయాణాలకు ఇబ్బందులు ఉండవని వాహనదారులు కోరుతున్నారు.ు

## కొడిమ్యాల మండల కేంద్రములో

# శ్రీనివాస మిత్రుల ఆత్మీయ సమ్మేళనం



కొడిమ్యాల అక్టోబర్ 5.( తెలంగాణ పత్రిక)

కొడిమ్యాల మండల కేంద్రముతో గ్రామాల పరిధిలో ఉన్న శ్రీనివాస మిత్రులు అందరూ కలిసి ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. ఈరోజు ఉదయం పది గంటలకు వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రధాన అర్చకులు శ్రీ రమేష్ శర్మ శ్రీనివాసులందరికీ గోత్ర నామాలు చదివి స్వామి వారి తీర్థ ప్రసాదాలు ఇచ్చి ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొడిమ్యాల మండల పరిధిలోని శ్రీనివాస మిత్రులు పాల్గొన్నారు. ప్రధాన అర్చకులు నాగరాజు రమేష్ శర్మ ,పాలకుర్తి శ్రీనివాస్ శ్రీనివాస్ రెడ్డి పూట్కూరి శ్రీనివాసుల సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్ మాట్లాడారు. 26 అక్టోబర్ 2025 ఆదివారం రోజున జరగనున్న శ్రీనివాసుల ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా తలసేమియా బాధిత పిల్లలకు మెల్లగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకు రావాలని కోరుతున్నాము. ఈ ద్వితీయ వార్షికోత్సవంలో ప్రతి శ్రీనివాస మిత్రుడు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చేరనున్న శ్రీనివాసుల గ్రూప్ లో ప్రతి ఒక్క శ్రీనివాస మిత్రుడు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# గృహప్రవేశం కు హాజరైన ఎమ్మెల్యే రేవూరి



ఆత్మకూర్ అక్టోబర్ 05, (తెలంగాణ పత్రిక)

మండలంలోని పెద్దాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ శివాజీ కుమారుని గృహప్రవేశానికి ఆదివారం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే తో పాటు మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు మాజీ జెడ్పిటిసి కక్కెర్ల రాధిక రాజు మాజీ పిఎసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ మండల కిసాన్ సెల్లు అధ్యక్షులు రేవూరు జైపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబటి రాజస్వామి అలువాల రవి ముద్దం కృష్ణంరాజు కమల్ కాంగ్రెస్ కార్యకర్తలు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు చెరువులను తలపిస్తున్న రైల్వే అండర్ బ్రిడ్జి

ఓదెల అక్టోబర్ 5 (తెలంగాణ పత్రిక)

ఓదెల మండలంలో ఆదివారం కురిసిన భారీ వర్షానికి చెరువు ను తలపిస్తున్న ఓదెల రైల్వే అండర్ బ్రిడ్జి ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందికరంగా మారింది నిత్యం వందలాది వాహనాలు వివిధ గ్రామాలకు వెళ్తున్న ప్రయాణికులకు తీవ్ర ఇబ్బంది



కలిగిస్తుంది. వర్షపు నీటితో పూర్తిగా నిండిపోయిన అండర్ బ్రిడ్జి తెలియక ఎవరన్న వెళితే ప్రమాదం సంభవించే అవకాశాలు ఉన్నాయి. కొమిర. పోత్కపల్లి ఇందుర్తి గుంపుల మరియు కాల్వ శ్రీరాంపూర్ వెళ్లే ప్రయాణికులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని పలు వురు ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## కొడిమ్యాల గౌడ సంఘంనూతన అధ్యక్ష కార్యవర్గం ఎన్నిక



**కొడిమ్యాల, అక్టోబర్ 5: తెలంగాణ పత్రిక.**

కొడిమ్యాల పట్టణ గౌడ సంఘం ఎన్నికలు శాంతియుత వాతావరణంలో ఏకగ్రీవంగా నిర్వహించబడ్డాయి.కొడిమ్యాల పట్టణ గౌడ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల్లో అధ్యక్ష పదవికి తో పాటు పూర్తి కార్యవర్గం సభ్యులు ఏకగ్రీవంగా గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం రోజున ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గుర్రం లక్ష్మణ్, ఉపాధ్యక్షులుగా గర్వందుల రాజమౌళి,ప్రధాన కార్యదర్శి నేరెళ్ల లక్ష్మణ్, కోశాధికారిగా నాగుల తిరుపతి, కార్యవర్గ సభ్యులు నాగుల చిన్న పరశురాములు. సంపునూరి లక్ష్మీనారాయణ. పురుషోత్తం శ్రీను. సంపునూరి శ్రీనివాస్ చిలివేరి శ్రీనివాస్.లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా గౌడ సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై కొత్తగా ఎన్నికైన ప్రతినిధులకు శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు.ఎన్నికల ప్రక్రియను గౌడ సంఘం పెద్దలు, స్థానిక ప్రముఖులు సమక్షంలో నిర్వర్తించారు.కార్యక్రమం అనంతరం సభ్యులు అందరూ సమిష్టిగా సంఘం అభివృద్ధికి కృషి చేయాలని తీర్మానించారు.

## పలు శుభకార్యాల్లో పాల్గొన్న మంత్రివర్యులు పొంగులేటి, TGIDC చైర్మన్ మువ్వా





**(తెలంగాణ పత్రిక అక్టోబర్ 6 మెమరీ ఖమ్మం జిల్లా బ్యూరో)**

వేంసూరు: మండలం లో అడసర్లపాడు గ్రామంలో గృహప్రవేశం పాల్గొని శుభాకాంక్షలు తెలిపి, అనంతరం కుంచపర్తి, శంభునిగూడెం గ్రామాలకు చెందిన నూతన దంపతులను ఆశీర్వదించిన లితెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ,TGIDC చైర్మన్ మువ్వా విజయబాబు గారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా దయానంద్ ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి మరియు మువ్వా గారి అభిమానులు పాల్గొనడం జరిగింది.

## ఎంపీటీసీ రేసులో యువకుడు

**-గార్లపాటి మురళి**



**అక్టోబర్ 5. రఘునాధపాలెం (తెలంగాణ పత్రిక)**

రఘునాధపాలెం మండలం శివాయిగూడెం గ్రామంలో ఒక సాధారణ కార్యకర్తగా మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పాల్గొని తన గ్రామ ప్రజలకు మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను తీరుస్తున్న యువకుడు కాంగ్రెస్ కార్యకర్త గార్లపాటి మురళి. రాహుల్ గాంధీ ప్రతిష్టాత్మకంగా మొదలుపెట్టిన జోడోయాత్రలో చురుకుగా పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం గత ప్రభుత్వంతో పోరాడి తన కుటుంబానికి సైతం దూరంగా ఉండి జైలు జీవితాన్ని అనుభవించడం జరిగింది ఒక సాధారణ కార్యకర్తగా జెండా మోసిన వ్యక్తి ఈరోజు ఎంపీటీసీ అభ్యర్థిగా టికెట్ ఆశించడం జరుగుతుంది కాంగ్రెస్ జిల్లా అధిష్టానం మండల నాయకులు కార్యకర్తలు అందరి సపోర్ట్ తో టికెట్ కేటాయిస్తే గెలుపు తథ్యం అని గార్లపాటి మురళి ఆశాభావం చేశారు.

## స్థానిక ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ నాయకులకు అవకాశం కల్పించాలి

**-యువజన కాంగ్రెస్, కొండా యువసేన నాయకులు సిలివేర్ అనిల్**

**హైదరాబాద్, అక్టోబర్ 05, (తెలంగాణ పత్రిక):**

స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులకు అవకాశం కల్పించాలని యువజన కాంగ్రెస్, కొండా యువసేన నాయకులు సిలివేర్ అనిల్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా యువజన కాంగ్రెస్ నాయకులు పనిచేయాలని, అన్ని గ్రామాలు, మండల, నియోజకవర్గాల్లో మళ్ళీ కాంగ్రెస్ జెండా ఎగరా వేయాలని యువజన కాంగ్రెస్ కొండా యువసేన నాయకులు సిలివేర్ అనిల్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్



విడుదల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కోసం పదేళ్లుగా కష్టపడి పార్టీని అధికారంలోకి తేవడమే లక్ష్యంగా కాంగ్రెస్ జెండా చేతబట్టి రాత్రనక, పగలనక పనిచేసి ప్రభుత్వం రావడంలో కీలక పాత్ర పోషించిన యువజన కాంగ్రెస్ నాయకులకు త్వరలో జరగబోయే ఎంపిటిసి, జడ్పిటిసి, సర్పంచ్, వార్డ్ మెంబర్ ఎన్నికలలో అవకాశం కల్పించాలని కోరారు. అర్హత ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఓసి స్థానాలలో యువజన కాంగ్రెస్ నాయకులకు అవకాశం కల్పించాలనీ రాష్ట్ర యువజన శాఖ మంత్రి వాకటి శ్రీహరి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బీసీల కోసం ఎల్లవేళలా పోరాటం చేస్తున్న రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రు నాయక్ లను, నియోజకవర్గ, మండల అధ్యక్షులను, నాయకులను కోరారు.

## ఆర్ఎస్ఎస్ కార్యకర్తలది దేశరక్షణలో కీలకమైనది

**- కుటుంబ ప్రబోధన్ విభాగ్ సంయోజక్ లక్ష్మణ సుధాకర్**

**ఆత్మకూరు, అక్టోబర్ 05, (తెలంగాణ పత్రిక):**

ఆర్ఎస్ఎస్ కార్యకర్తలది దేశరక్షణలో కీలకమైన బాధ్యతని ప్రబోధన్ విభాగ్ సంయోజక్ లక్ష్మణ సుధాకర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోనీ పురవీధులలో ఆర్ఎస్ఎస్ ఆత్మకూరు ఖండ పథ సంచలన్ కార్యక్రమం వైభవంగా జరిగింది. స్వయం సేవకులకు గ్రామంలో మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా లక్ష్మణ సుధాకర్ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ స్థాపన జరిగి 100 ఏండ్లు పూర్తయిన సందర్భంగా శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటు న్నామని ఈ ఉత్సవాలు భాగంగా పథ సంచలన్ నిర్వహించుకోవడం సంతోషదాయకం అన్నారు. శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ప్రతి ఒక్కరూ సంఘం చెప్పిన విధంగా సామాజిక సమరసతను



పాటించాలని అలాగే పౌర విధులను బాధ్యతగా అనుసరించాలని అన్నారు. భారతీయ కుటుంబ విలువలు గొప్పవని ప్రతి ఒక్కరూ కుటుంబ విలువలను కాపాడాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి చోట మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. హిందూ సంఘటితం కోసం ప్రతి గ్రామంలో శాఖ



నడపాలని అన్నారు. శాఖలో నడపడం ద్వారానే అనుకున్న లక్ష్యాన్ని చేరుతామని అన్నారు. కార్యక్రమంలో ఆత్మకూరు ఖండ కార్యవాహ కందకట్ల విజయ్ కుమార్, జిల్లా సహకార్యవాహ ఉప్పునూతుల శంకర్, చంద్రమౌళి, అంశాలు, శ్రావణ్, రాజేష్, ప్రదీప్, రాజు, బుచ్చిరెడ్డి, సత్యనారాయణ, శివ ప్రసాద్ , కపిల్, రంజిత్,సాయి సేన్ తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లాపుల్కల్ మండల జడ్పిటిసి రేసులో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కుమ్మరి అశోక్

**-మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పూర్తి అండ దండాలు**

**సంగారెడ్డి అక్టోబర్ 05 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...**

త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా జడ్పిటిసి స్థానం బీసీ రిజర్వ్ కావడంతో పుల్కల్ మండల పరిధిలోని గోంగ్లూరు గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుమ్మరి అశోక్ బరిలో దిగనున్నారు, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తాము పని చేస్తామని ఆయన అన్నారు, అంతేకాకుండా ప్రజలకు సేవ చేయాలనే దృఢనిశ్చయంతో తామురాజకీయాల్లోకి వచ్చానన్నారు, తెలంగాణ రాష్ట్రాన్ని గత పది సంవత్సరాల కాలం పాటు పాలించిన తమ ప్రభుత్వ హాయంలో జరిగినన్ని పనులు ఏ ప్రభుత్వం చేయలేదన్నారు, గత రెండు సంవత్సరాల క్రితం అధికారంలోకి వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి అమలు చేయకపోవడం



సిగ్గుచేటు అన్నారు, అంతేకాకుండా గ్రామాలలో అభివృద్ధి పనులు ఎక్కడికక్కడే నిలిచిపోవడంతో అన్ని గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, ప్రజల బాగోగులు చూసుకోవలసిన ప్రభుత్వం ప్రజల పట్ల ఏమాత్రం పట్టించుకోకపోవడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు, కావున మళ్లీ తమ బి ఆర్ఎస్ పార్టీ వస్తేనే ప్రజలు సుఖసంతోషాలతో ఉంటారన్నారు, కావున త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థులను మండల ప్రజలు అధిక మొత్తంలో ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన అన్నారు, త ము గెలిచిన వెంటనే అన్ని గ్రామాలలో అభివృద్ధి పనులు చేపడతామన్నారు, కావున మండల ప్రజలు తమకు ఆశీర్వదించి 6 మెజార్టీతో గెలిపిస్తారని వారు ప్రజలను కోరారు.

## మాధవరెడ్డి సేవలు మరువలేనివి

**-టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినోద్ రెడ్డి**

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 05, తెలంగాణ పత్రిక:**

ప్రజల గుండెల్లో నిలిచిపోయిన పన్యాల మాధవరెడ్డి సేవలు మరువలేనివని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినోద్ రెడ్డి అన్నారు. ఇటీవల మరణించిన మాధవరెడ్డి దశ దిన కార్యక్రమాన్ని అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామాన్ని సందర్శించి ఆయన సేవలను కొనియాడారు. వీరారెడ్డిపల్లి గ్రామంలో నాలుగు సార్లు ఏకగ్రీవ సర్పంచుగా పదవి చేపట్టి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంతో పాటు ఆయన చేసిన సేవలను



కొనియాడారు. మృతుని జ్ఞాపకార్థంగా గ్రామాన్ని అభివృద్ధిపరిచేందుకు ప్రభుత్వంతో చర్చించి కొన్ని నిధులను మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట



నర్సారెడ్డి, నాయకులు మద్దుల సోమేశ్వర్ రెడ్డి, గాల్ రెడ్డి, సీతారాం రెడ్డి, నవీన్ రెడ్డి, రెడ్డిపల్లి నరసింహా రెడ్డి, బాలాగౌడ్, కొమురయ్య, ఖాజీపూర్ మాజీ సర్పంచ్ మధుతో పాటు వివిధ పార్టీల నాయకులు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా సంఘ అభివృద్ధికి ముందుకు రావాలి

**-ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త**

**-నిజామాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం దసరా ఆత్మీయ సమ్మేళనం**

**ఉమ్మడి నిజామాబాద్ బ్యూరో, అక్టోబర్ 05, (తెలంగాణ పత్రిక)**

పార్టీలకతీతంగా సంఘ అభివృద్ధి కోసం ముందుకు రావాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా పిలుపునిచ్చారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కిషన్ గంజ్ లో ఆదివారం పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దసరా సందర్భంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మాజీ మున్సిపల్ చైర్మన్ ముక్కా దేవేందర్ గుప్తా ఆర్యవైశ్య సంఘం అభివృద్ధి కోసం నిరంతరంగా కృషి చేస్తున్నారని ప్రశంసించారు. నేటి తరం ఆర్యవైశ్యులు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మహిషాసుర రాక్షసుని అమ్మవారు సంహరిం చినందుకే



దసరా పండుగను ధర్మం అధర్మంపై గెలుపు సూచికగా జరుపుకుంటాం. రాబోయే దసరా వరకు అందరిలోని దుర్గుణాలు తొలగిపోవాలని, సుఖ సంతోషాలతో గడవాలని ఆకాంక్షిస్తున్నాను అన్నారు. ఆర్యవైశ్యులు ఏ రాజకీయ పార్టీలలో ఉన్నప్పటికీ ముఖ్య లక్ష్యం ఆర్యవైశ్యుల ఐక్యత, అభివృద్ధి కావాలని స్పష్టం చేశారు. “పార్టీలకతీతంగా మనమందరం కలిసికట్టుగా పనిచేస్తే, తెలంగాణ రాష్ట్రంలోనే నిజామాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం ముందుండే సేవలు అందిస్తుంది” అని నమ్మకాన్ని వ్యక్తం చేశారు. తన –“డిక్షనరీలో రెండే రెండు పదాలకు మాత్రమే



స్థానం ఉందని – ఒకటి నియోజకవర్గ ప్రజల అభివృద్ధి, రెండోది ప్రజలకు సేవ చేయాలనే సంకల్పం” అని తెలిపారు. ప్రభుత్వ సంబంధం లేకపోయినా, తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఆర్యవైశ్య సంఘానికి అందిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ముక్కా దేవేందర్ గుప్తా, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ధన్ పాల్ శ్రీనివాస్ గుప్తా, ప్రధాన కార్యదర్శి ఇల్లెందుల ప్రభాకర్ గుప్తా, కోశాధికారి గాలి నాగరాజు గుప్తా, ప్రోగ్రాం కన్వీనర్లు వీరమల్లి రమేష్ గుప్తా, పబ్బరాజు గుప్తా తదితరులు పాల్గొన్నారు.